PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupati, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 97 | విజయవాడ, శనివారం 9 నవంబర్ 2024 | 10 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Saturday 9 November 2024 | Rs

మణిపూర్‌లో మళ్లీ మంటలు

- కుకీ మహిళపై కాల్పులు, సజీవ దహనం
- పలు ఇళ్లు దగ్ధం

5

సీ ప్లేన్ ట్రయల్ రన్ విజయవంతం

- నేడు పర్యటించనున్న సిఎం చంద్రబాబు

2

పెంచిన విద్యుత్ ఛార్జీలను వ్యతిరేకిస్తూ

19న విజయవాడలో నిరసన

- 20 నుండి అన్ని జిల్లాల్లో సభలు, సమావేశాలు
- వామపక్ష నేతల ప్రకటన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని కోరుతూ ఈనెల 19వ తేదీన విజయవాడలో నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు వామపక్ష పార్టీల నాయకులు ప్రకటించారు. శుక్రవారం విజయవాడ గాంధీనగర్లోని దాసరి భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, న్యూడెమెక్రసీ నాయకులు పి.ప్రసాదు, ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఖాదర్‌భాషా తదితరులు మాట్లాడుతూ సర్దుబాటు ఛార్జీల పేరుతో ప్రజలపై భారాలు మోపడం దుర్మార్గమని అన్నారు. వాటిని రద్దుచేసే వరకూ రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు చేపడతామని తెలిపారు. సనాతన ధర్మాన్ని పరిరక్షిస్తానంటూ ఆర్‌ఎస్‌ఎస్ ఏజెండాను భుజాన వేసుకున్న ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ వ్యాఖ్యల పైనా వారు నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఇప్పటికే సర్దుబాటు ఛార్జీల భారం రూ.6,072 కోట్లు మోపి ఇప్పుడు కొత్తగా రూ.11 వేల కోట్లు వేయాలనుకోవడం దుర్మార్గమని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఇంతటి భారం ఎన్నడూ వేయలేదని అన్నారు. పెంచిన ఛార్జీలను వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుడతామని చెప్పారు. ఛార్జీల పెంపుపై అభ్యంతరాలు తెలిపేందుకు ఈనెల 19వ తేదీ వరకూ విద్యుత్ నియంత్రణ మండలి అవకాశం కల్పించిందని, ప్రజలు ప్రజాసంఘాలు, ప్రతిపక్షపార్టీలు తమ అభిప్రాయాలను విద్యుత్ నియంత్రణ మండలికి తెలపాలని కోరారు. వచ్చిన అభ్యంతరాలపై తమ వాదనలు వినిపించేందుకు ఎపిఇఆర్‌సి అవకాశం కల్పించాలనీ కోరారు. మాజీ సిఎం నిర్వాకం వల్ల భారాలు పెంచాల్సి వచ్చిందని చెప్పడం సరైన పద్ధతి కాదని, దీనిపై మంత్రులు కథనాలు రాయడం కూడా సరికాదని పేర్కొన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచబోమని చంద్రబాబు చెప్పిన విసయాన్ని గుర్తు చేశారు. పవన్‌కల్యాణ్ సనాతన ధర్మం పేరుతో చేస్తున్న ప్రచారాన్ని మానుకోవాలని అన్నారు. జనసేనని బిజెపిలో కలపాలని అమిత్‌షా కోరిన సందర్భంలో పవన్ అంగీకరించకపోవడంతోనే జనసేనను లౌకికపార్టీగా గుర్తించారని, ఆ విషయాన్నిమర్చిపోకూడదని అన్నారు. బిజెపి ఎమ్మెల్యేలుగా ఉన్న సత్యకుమార్ తదితరులే సనాతన ధర్మం గురించి మాట్లాడటం లేదని తెలిపారు. విద్యుత్ ఛార్జీల పెంపువల్ల వినియోగదారులపై ఒక్కో యూనిట్‌కు రూ.1.80 పైసల నుండి రూ.2.40 పైసల వరకూ అదనపుభారం పడుతుందని తెలిపారు. గతంలో స్మార్ట్ మీటర్లు ఏర్పాటు వద్దన్న చంద్రబాబు ఇప్పుడు కొనసాగిస్తున్నారని విమర్శించారు. వాటిని కూడా షిర్డిసాయి కంపెనీకి కట్టబెడుతున్నారని, మద్యం, ఇసుక, పెరిగిన ధరలతో కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని అన్నారు. వీటిపై ప్రజల వాణిని వినిపించేందుకు అసెంబ్లీ సమావేశాలు మిగతా 5లో



వైట్‌హౌస్ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా సూసీ వైల్స్

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్ గురువారం తన మొదటి నియామకం చేపట్టారు. గత మూడేళ్లుగా తనకు ముఖ్యమైన సలహాదారుగా ఉన్న సూసీ వైల్స్‌ను వైట్‌హౌస్ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా నియమించారు.బహుశా వైట్ హౌస్ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా విధులు నిర్వహించిన మొదటి మహిళ అమే కావచ్చు. అధ్యక్షుని రోజువారీ కార్యక్రమ షెడ్యూలు రూపొందించడం, అమెరికన్ కాంగ్రెస్ సభ్యులతో సంబంధాలు కలిగి ఉండడం వంటి పనులను ఆమె నిర్వహిస్తారు. "సూసీ తెలివైన, వినూత్న ఆలోచనలు కలిగిన వ్యక్తి అని ట్రంప్ ప్రశంసించారు. అమెరికాను మళ్లీ గొప్పగా మార్చేందుకు సూసీ అవిశ్రాంతంగా కృషి చేస్తూనే ఉంటారు. అమెరికా చరిత్రలో మొట్టమొదటి మహిళా చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా సూసీని నియమించడం గొప్ప గౌరవం. దేశం గర్వపడేలా ఆమె పని చేస్తారనడంలో ఎటువంటి సందేహం లేదు" అని ట్రంప్ ఒక ప్రకటనలో తెలిపారు. 2016, 2020 ఎన్నికల్లో ట్రంప్ ప్రచార బాధ్యతలను ఆమె విజయవంతంగా నిర్వర్తించారు. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ మళ్లీ విజయం సాధించడంలో ముఖ్య భూమిక పోషించారు. నాలుగు దశాబ్దాలకు పైగా అనుభవం ఉన్న, ఫ్లోరిడాకు చెందిన రాజకీయ నేత సూసీ వైల్స్ ఎక్కువగాతెర వెనుక వుండేందుకే ఇష్టపడతారు.

13 జోన్లుగా అమరావతి

- సీడ్ ఏరియాకు ప్రాధాన్యత
- రెండుజోన్లలో ప్రభుత్వ భవనాలు

తొలిదశలో ఆరుజోన్లలో 12894 ఎకరాల అభివృద్ధి



ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర రాజధాని నగరం అమరావతి అభివృద్ధిలో ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం నవ నగరాలుగా ఉన్న అమరావతి నగరాన్ని 13 జోన్లుగా ప్రభుత్వం విభజించింది. దీనిలో ఆరు జోన్లను ప్రాధాన్యత జోన్లుగా గుర్తించింది. అమరావతి గవర్నమెంటు కాంప్లెక్స్ ఏరియాను రెండు జోన్లుగా విభజించారు. మొత్తం ఆరు జోన్లలో 12,894 ఎకరాలను తొలిదశలో అభివృద్ధి చేయనున్నారు. దీనిలో అమరావతి గవర్నమెంటు కాంప్లెక్స్(ఎజిసి)కి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు. . తాజాగా నిర్ణయించిన జోన్ల విధానంలో ఒకటి నుండి 12 జోన్లు ఏర్పాటు చేసి మరొక జోన్‌ను 12ఏగా పేర్కొన్నారు. నెదర్లాండ్స్ సహకారంతో కాలువలు, రిజర్వాయర్లు నిర్మించాలనుకున్న ప్రాంతమంతా ప్రాధాన్యత జోన్లో ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం అభివృద్ధి చేయానుకున్న జోన్లలో 1,2,3,6,7,10జోన్లు ఉన్నాయి. వీటిల్లో ఒకటీ రెండు జోన్లు అనంతవరం, శాఖమూరు పరిధిలో ఉండగా అక్కడ క్రీడా పాలసీని అమలు చేయనున్నారు. ఈ రెండు జోన్లలో కలిపి 4237.34 ఎకరాల పరిధిలో విస్తరించి ఉంది. అలాగే మూడు, ఆరు జోన్లు శాఖమూరు, కొండమరాజుపాలెం, రాయపూడి, లింగాయపాలెం పరిధిలో ఉన్నాయి. ఇది వాటిల్లో ప్రతిపాదిత ఎజిసి నిర్మించనున్నారు. 4241.57 ఎకరాల పరిధిలో ఈ జోన్లు విస్తరించి ఉన్నాయి. ఏడో జోన్లో లింగాయపాలెం, ఉద్దండ్రాయునిపాలెం, మందడం, తాళ్లాయపాలెం, వెంకటపాలెం ఉన్నాయి. ఈ ప్రాంతంలో పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టులు చేపట్టనున్నారు. ఇది 2060.13 ఎకరాల్లో ఉంది. పదోజోన్ పరిధిలో నీరుకొండ, ఐనవోలు, కురగల్లు ప్రాంతాలున్నాయి. ఇక్కడ రిజరాయర్లు, విద్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నారు.

పదో జోన్ మొత్తం 2355.52 ఎకరాల పరిధిలో విస్తరించి ఉంది. వీటిల్లో ఆరోజోన్ పరిధిలో పాలవాగు రిజర్వాయర్, పదోజోన్ పరిధిలో కొండవీటివాగు రిజర్వాయర్ నిర్మించనున్నారు. వీటికితోడు అమరావతి సీడ్ డెవలప్‌మెంట్ ఏరియాను ప్రత్యేక ప్రాంతంగా గుర్తించారు. త్వరలోనే వీటికి సంబంధించి టెండర్లు పిలవనున్నారు. వీటిల్లోనే శాకమూరు చెరువును కూడా పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలనే ఆలోచన చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. అలాగే నీరుకొండకు ఆనుకుని ఉన్న ప్రాంతంలో గతంలో మాస్టర్‌ప్లానులో పేర్కొన్న విధంగా పార్కులు అభివృద్ధి చేస్తామని, ఎజిసికి సమాంతంగా రెండువైపులా పార్కులు వస్తాయని అధికారులు చెబుతున్నారు. అలాగే వాటర్‌బాడీస్ కూడా ఈ జోన్లోనే ఉన్నాయని, వాటిని వీలైనంత త్వరగా అభివృద్ధి చేయాల్సి ఉందని పేర్కొన్నారు. వీటిల్లో ముఖ్యంగా రిజర్వాయర్ల నిర్మాణాన్ని ప్రాధాన్యతగా తీసుకున్నామని, అలాగే గ్రావిటీ కెనాల్స్‌నూ పూర్తి చేస్తామని అధికారులు చెబుతున్నారు.

ప్రజాపోరు ప్రారంభం

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై నిరసన గళం

- భారాలు, సమస్యలపై ఇంటింటికీ కరపత్రాల పంపిణీ

నెల్లూరు జిల్లా కోవూరులో నిర్వహిస్తున్న సిపిఎం 'ప్రజాపోరు'

ప్రజాశక్తి - యంత్రాంగం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు, ప్రజాసమస్యలపై సిపిఎం పోరుబాట పట్టింది. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, నిరుద్యోగం, మహిళలు, పిల్లలు, దళితులపై అత్యాచారాలు, జమిలి ఎన్నికలు, విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ, ట్రూ అప్ చార్జీల భారాలు, రైతులకు గిట్టుబాటు ధర లభించకపోవడం, స్థానిక సమస్యలపై ప్రజాపోరు పేరుతో శుక్రవారం నుంచి ఈ కార్యక్రమం చేపట్టింది. సిపిఎం నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు కలిశారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కరపత్రాలు పంపిణీ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల ప్రజలపై పడుతున్న భారాలపై వివరించారు. వీటికి వ్యతిరేకంగా ఆందోళనకు సిద్ధం కావాలని కోరారు. ఈ నెల 14 రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలు, కలెక్టరేట్ వద్ద జరిగితే ఆందోళనలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. విజయవాడలోని కొత్తపేటలోగల సిపిఎం కార్యాలయం నుండి ప్రారంభమై ప్రజాపోరు యాత్ర పలు వీధుల గుండా సాగింది. ఈ సందర్భంగా ప్రజలను కలిసి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరల అదుపులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. విద్యుత్ చార్జీలతో సహా ధరలు, వివిధ రకాల చార్జీలు, పన్నులను పాలకులు పెంచుతున్నారని తెలిపారు. అంతర్జాతీయంగా పెట్రోలియం ఉత్పత్తుల ధరలు 20 శాతం వరకు తగ్గినా దేశంలో పెట్రోల్, డీజిల్ రేట్లు తగ్గించకుండా కేంద్ర ప్రభుత్వం ప్రజలను దోచుకుంటోందని తెలిపారు. సిపిఎం పశ్చిమ సిటీ కార్యదర్శి బోయి సత్యబాబు తదితరులు పాల్గొన్నారు. అనంతపురం జిల్లాలోని పలు మండలాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. గుంతకల్లులో నిర్వహించిన కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రాంభూపాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటీవల మహిళలు, పిల్లలు, దళితులపై అత్యాచారాలు అధికమయ్యాయన్నారు. ట్రూ అప్ చార్జీల పేరుతో వేల కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై టిడిపి కూటమి ప్రభుత్వం వేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలోని సాగునీటి వనరులకు రూ.7 వేల కోట్ల మిగతా 5లో

విఆర్‌ఎ సంఘ నూతన అధ్యక్షునిగా గట్టు వెంకన్న

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎపి గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం(గ్రామ సేవకుల సంఘం) నూతన అధ్యక్షునిగా విజయనగరం జిల్లాకు చెందిన గట్టు వెంకన్నను రాష్ట్ర కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకుంది. విజయవాడలోని బాలోత్సవ్ భవన్‌లో శుక్రవారం జరిగిన రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ బందగీ సాహెబ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఇప్పటి వరకు అధ్యక్షునిగా పనిచేసిన టి .అంజి వ్యక్తిగత పోకడలతో పాటు పదవీ వ్యామోహంతో వ్యవహరిస్తూ సంఘ విచ్ఛిన్నానికి పాల్పడుతుండటంతో ఆయనను సంఘం నుంచి బహిష్కరిస్తూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. రాష్ట్ర అధ్యక్షునిగా ఉండి విఆర్‌ఎల సమస్యలపై ఈనెల 4న కలెక్టరేట్ల వద్ద తలపెట్టిన ఆందోళన కార్యక్రమాన్ని వ్యతిరేకిస్తూ బహిరంగంగా ప్రకటనలివ్వడంతో పాటు ప్రభుత్వానికి తొత్తుగా వ్యవహరించారని సంఘం పేర్కొంది. అంజి చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మి విఆర్‌ఎలు మోసపోవద్దని రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం విఆర్‌ఎలకు విజ్ఞప్తి చేసింది.

ఆర్తులకు సేవలందించడం కన్నా గొప్ప అనుభూతి ఏముంటుంది?

- పదవీ విరమణ సందర్భంగా సిజెఐ డివై చంద్రచూడ్
- ఘనంగా వీడ్కోలు

పదవీ విరమణ సందర్భంగా సిజెఐ డివై చంద్రచూడ్‌కు మెమొంటో అందజేస్తున్న కపిల్ సిబాల్, సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ సభ్యులు

న్యూఢిల్లీ : అవసరం వున్న వారికి సేవలందించడం కన్నా గొప్ప అనుభూతి మరొకటి లేదని ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ వ్యాఖ్యానించారు. ఈ నెల 10న పదవీ విరమణ చేయనున్న ఆయనకు శుక్రవారం చివరి పనిదినం కావడంతో అత్యున్నత న్యాయస్థానం ఘనంగా వీడ్కోలు పలికింది. తన వృత్తి జీవితం పట్ల తనకు పూర్తి సంతృప్తి వుందని ఆయన చెప్పారు. అంతేకాదు ఈ రకంగా దేశానికి సేవలందించే అవకాశం దక్కినందుకు ఎంతో సంతృప్తిగా వున్నానన్నారు.

చంద్రచూడ్, ఆయన తర్వాత ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టనున్న జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ జెబి పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన బెంచ్ ఘనంగా వీడ్కోలు పలికింది. అటార్నీ జనరల్, సొలిసిటర్ జనరల్, సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ (ఎస్‌సిబిఎ) అధ్యక్షుడు కపిల్ సిబల్‌లతో సహా బార్ లీడర్లు అందరూ చంద్రచూడ్‌ను ప్రశంసిస్తూ ప్రసంగించారు. ఆయనతో తమకు గల అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

నన్ను నేను మెరుగుపరుచుకున్నాను

"మిమ్మల్ని నడిపించేది ఏది అని నన్ను మీరు అడుగుతుంటారు. ఈ న్యాయస్థానమే నన్ను నడిపిస్తోంది. ఎందుకంటే ఇక్కడ నుండి ఏదో ఒక విషయం నేర్చుకోకుండా ఒక్క రోజు కూడా జరగలేదు. అలాగే సమాజానికి సేవ చేసే అవకాశం కూడా ఇక్కడే దక్కింది." అని చంద్రచూడ్ వ్యాఖ్యానించారు. మనమెన్నడూ కలవని, మనకు తెలియని ప్రజలను ప్రభావితం చేయగలిగే అవకాశం, సామర్థ్యం ఈ న్యాయస్థానం వల్లనే దక్కిందని ఆయన చాలా భావోద్వేగంతో వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా యువకుడైన లా విద్యార్థిగా కోర్టులో చివరి బెంచ్‌లో కూర్చోవడం నుండి ఈ అత్యున్నత న్యాయస్థానం కారిడార్ వరకు సుదీర్ఘంగా సాగిన ప్రస్థానాన్ని ఆయన మిగతా 5లో

వ్యక్తి స్వేచ్ఛను హరిస్తే తీవ్ర పరిణామాలు

- హెబియస్ కార్పస్ పిటిషన్లపై పోలీసులను హెచ్చరించిన హైకోర్టు
- సైబర్ క్రైమ్ విభాగానికి నేరుగా ఫోన్
- తిరుపతి లోకేష్‌ను 11న హాజరు పర్చాలని ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి

వ్యక్తుల అక్రమ నిర్బంధం జరుగుతోందంటూ హెబియస్ కార్పస్ పిటిషన్లు ఇటీవల కాలంలో ఎక్కువగా దాఖలౌతున్నాయని హైకోర్టు అభిప్రాయ పడింది. ఈ తరహా పిటిషన్లు ఎక్కువ విచారణకు వస్తున్నాయని వ్యాఖ్యానించింది. పోలీసులు చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే, వ్యక్తి స్వేచ్ఛకు భంగం ఏర్పడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించింది. వైఎస్ఆర్ కుటుంబం అనే గ్రూప్‌ను నిర్వహిస్తున్న తిరుపతి లోకేష్‌ను ఈ నెల 11న తమ ఎదుట హాజరుపర్చాలని విజయవాడ సైబర్ క్రైమ్ పోలీసులను ఆదేశించింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఆర్ రఘునందనరావు, జస్టిస్ కె మహేశ్వరరావుతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది.

నిందితులను నిర్బంధంలోకి తీసుకునే అంశంపై పోలీసులకు అవగాహన కల్పించాలంది. చట్ట నిబంధనల గురించి అవగాహన కల్పించేలా చేయాలని అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్‌కు సూచించింది. సోషల్ మీడియాలో కొందరు కావాలని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, నేరాలకు కూడా పాల్పడుతున్నారని, ఈ నేపథ్యంలో వాటిని అదుపు చేసేందుకు పోలీసులు చర్యలు తీసుకుంటున్నారని ఎజి బదులిచ్చారు. సామాజిక మాధ్యమాల ద్వారా వ్యవస్థీకృత నేరాల కట్టడికి భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) చట్టంలోని సెక్షన్ 111 (ఆర్గనైజ్డ్ క్రైం) వర్తిస్తుందని చెప్పారు. దీని ప్రకారం నోటీసు ఇచ్చి వివరణ పొందాల్సిన అవసరం లేదన్నారు. ఐదు కేసుల్లోని మూడింటిలో నిందితుల్ని పోలీసులు వదిలేశారని వివరించారు. విశాఖపట్నానికి చెందిన తిరుపతి లోకేష్ తరపున న్యాయవాది వాదిస్తూ, వైఎస్సార్ కుటుంబం పేరిట ఉన్న గ్రూపులోని 411 మందికి పోలీసులు నోటీసులు ఇచ్చారన్నారు. అందులో 120 మంది విజయవాడ సైబర్ క్రైమ్ పిఎస్‌లో హాజరయ్యారని, విశాఖ నుంచి తిరుపతి లోకేష్‌ను విజయవాడ తీసుకొచ్చారని, అతని సోదరుడిని కూడా పోలీసులు పిలిపించి తెల్లకాగితాలపై సంతకాలు చేయాలని ఒత్తిడి చేశారన్నారు. లోకేష్ ఆచూకీ తెలియడం లేదన్నారు. లోకేష్‌ను పోలీసులు విడిచిపెట్టారని, ఈ నెల 10న తిరిగి విచారణకు రావాలని పోలీసులు కోరారని ఎజి చెప్పారు. ఆ తర్వాత మిగతా 5లో

నౌపడ ఉప్పు భూములకు 'మూలపేట' ముప్పు

- కేంద్రానికి ఇప్పటికే లేఖలు రాసిన రాష్ట్రం
- సర్వే పూర్తి

ప్రజాశక్తి -శ్రీకాకుళం ప్రతినిధి, నౌపడ

నౌపడ ఉప్పు భూములను మూలపేట పోర్టు నుండి ముప్పు పొంచి ఉంది. సంతబొమ్మాళి మండలంలో నిర్మిస్తున్న ఈ పోర్టుకు ఉప్పు భూములను కట్టబెట్టే ప్రయత్నాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినా ఈ చర్యలు మాత్రం కొనసాగుతుండటం గమనార్హం. గత వైసిపి ప్రభుత్వంలో ఈ ఉప్పు భూములను మూలపేట పోర్టు అవసరాల కోసం కట్టబెట్టాలని పలు లేఖలు రాశారు. రెండు, మూడేళ్లు గడువు ఉన్న లీజుదారులను ఒప్పించి వారికి ఎంతోకొంత పరిహారం ఇచ్చి ఉప్పు తయారీని మానుకునేలా చేయాలన్న ప్రయత్నాలు సాగాయి. ఈ దశలో ఎన్నికలు రావడంతో బ్రేక్ పడినప్పటికీ టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మళ్లీ ప్రయత్నాలు ఊపందుకున్నాయి. సెప్టెంబర్ 20వ తేదీన గుట్టుచప్పుడు కాకుండా డ్రోన్ సహాయంతో సర్వేను పూర్తిచేశారు. ఉప్పు భూములతో పాటు పరిసరప్రాంతాల్లోని ప్రభుత్వ భూములు కాకరాపల్లిలోని ఈస్ట్ కోస్ట్ థర్మల్ ఎనర్జీ థర్మల్ పవర్ ప్లాంట్ భూములను కూడా పోర్టు, అనుబంధ పారిశ్రామిక అవసరాల కోసం తీసుకోవాలని భావిస్తున్నట్లు సమాచారం. సర్వేలోఈ మొత్తం భూమిని 9 వేల ఎకరాలుగా గుర్తించినట్లు తెలిసింది. మూలపేట పోర్టు విస్తరణతో పాటు బిజినెస్ ఎగ్జిక్యూటివ్ వచ్చేందుకు చిన్నపాటి ఎయిర్‌పోర్టు, మిగిలిన భూములను ఇండస్ట్రీయల్ క్లస్టర్ కోసం ఉపయోగించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. ప్రైవేటు సంస్థలకు ఉప్పుభూముల కేటాయింపులను అడ్డుకుంటూ గతంలో ఉన్న ఆదేశాలను కేంద్ర ప్రభుత్వం సవరించడంతో పాటు, కార్పొరేట్ సంస్థలకు కూడా భూమలను అప్పచెప్పడానికి వీలుగా నూతన మార్గదర్శకాలను కేంద్రం జారీ చేసిన విషయం తెలిసిందే. దీంతో పర్యావరణ పరంగా అత్యంత కీలకమైన ఉప్పు భూములను మూలపేట పోర్టుకు కేటాయించడం ఖాయమన్న అభిప్రాయం స్థానికంగా వినిపిస్తోంది.

పర్యావరణంపై తీవ్ర ప్రభావం

మూలపేట పోర్టు నిర్మాణంతో పర్యావరణంపై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోర్టు నిర్మాణం కోసం 2022, మే ఆరో తేదీన ప్రభుత్వం నిర్వహించిన పర్యవరణ మదింపు సర్వే సందర్భంగా స్థానిక విద్యావంతులైన యువకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ తాము సేకరించిన అంశాలను సభలో ప్రస్తావించారు. 2012 నాటి సలీం ఆలీ సెంటర్ ఫర్ ఆర్నితాలజీ అండ్ నేచురల్ హిస్టరీ (సకాన్) నివేదిక, బిఎస్ ఎన్వి టెక్ ప్రైవేట్ లిమిటెడ్ రూపొందించిన పర్యావరణ నివేదికలో శ్రీకాకుళం జిల్లాలోని సంతబొమ్మాళి, కోటబొమ్మాళి, టెక్కలి మండలాల్లోని 30కి పైగా గ్రామాల్లో చిత్తడి నేలలు ఉన్నాయి. ఉప్పు ఉత్పత్తి, సాంప్రదాయ చేపల వేట,. వన్య ప్రాణులకు అవాసంగా ఉన్న ఈ భూములు పర్యావరణ పరంగా కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆ నివేదికలో పేర్కొన్నారు. ఒవెన్యూ రికార్డుల ప్రకారం క్రీక్ (ఏరు) విస్తీర్ణం సుమారు 2,800 ఎకరాలు, ఉండగా చిత్తడి నేలలు 7,414 ఎకరాలు ఉన్నాయి. వరదల ప్రభావాన్ని తగ్గించడం, పూడిక నియంత్రణ వంటి అంశాలతో పాటు పరిసర గ్రామాల వాటర్ టేబుల్ రీఛార్జికి దోహదపడనుంది. కార్బన్ సింక్‌గా పని చేయడం, గాలి నాణ్యతను నిర్వహించడం, నేల పోషకా నిర్వహణను రీసైక్లింగ్ చేయడం వంటి పనులు సజావుగా జరగడానికి ఈ భూములు ఎంతో కీలకమని నివేదికలో పేర్కొన్నారు.

145 రకాల పక్షులు.. 35 రకాల చేపలు

సకాన్ సాంకేతిక రిపోర్టు నంబర్ 105 ప్రకారం నౌపడ చిత్తడి నేలలు కనీసం మిగతా 8లో

నౌపడ ప్రాంతంలో డ్రోన్ సర్వే చేస్తున్న రెవెన్యూ అధికారులు (ఫైల్)

అమరావతిలో ఇఎస్‌ఐ ఆస్పత్రికి కృషి

- కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

త్వరలో అమరావతిలో ఏడు వందల పడకల ఇఎస్‌ఐ ఆస్పత్రి, మెడికల్ కాలేజీ ఏర్పాటుకు కృషి చేస్తున్నానని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. గుంటూరు కలెక్టరేట్‌లో రైల్వే, జాతీయ రహదారులు, ఆర్అండ్‌బి, కార్పొరేషన్ అధికారులతో ఆయన సమీక్ష చేశారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో చేపట్టిన రైల్వే, రహదారులకు సంబంధించిన ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

గుంటూరులో శానిటేషన్ పరిస్థితిని మెరుగుపరచాలని, ఇపిఎఫ్‌లో పుట్టిన తేదీ మార్పు, రుణాల మంజూరు విషయంలో సమస్యలు రాకుండా, ఆర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులకు మంత్రి సూచించారు. సమీక్షలో ఆయా విభాగాల అధికారులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలను దిగజార్చిన వైసిపి

- మంత్రి కొలుసు పార్థసారధి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో శాంతిభద్రతలను దిగజార్చింది గత వైసిపి ప్రభుత్వమే అని సమాచారశాఖ మంత్రి కొలుసు పార్థసారధి విమర్శించారు. టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఆయన గ్రీవెన్స్ నిర్వహించారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్‌రావు, ఆ పార్టీ బిసి ఫెడరేషన్ విభాగం ప్రధాన కార్యదర్శి గురుమూర్తితో కలిసి ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. అనంతరం మంత్రి పార్థసారధి విలేకరులతో మాట్లాడారు. ప్రజాస్వామ్యం గురించి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతుంటే ప్రజలు ఆశ్చర్యపోతున్నారని విమర్శించారు. వైసిపి హయాంలో ప్రతిపక్ష నాయకులను హింసించడానికి సిఐడిని ఉపయోగించుకున్నారే తప్ప ప్రజలకు మేలు చేయలేదన్నారు. ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ ప్రజల అభివృద్ధికి టిడిపి కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడు తున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు
పంపవచ్చు.

రవీంద్రరెడ్డిని వెనకేసుకొస్తున్న జగన్

- టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వర్రా రవీంద్రరెడ్డిని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమాయకుడు అంటూ వెనకేసుకురావడం హాస్యాస్పదమని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య విమర్శించారు. జగన్ తల్లి, చెల్లిపై నీతబాహ్యమైన వ్యాఖ్యలు చేసిన రవీంద్రను జగన్ వెనకేసుకురావడం సిగ్గుచేటని అన్నారు. టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అసభ్యకర పోస్టులు పెట్టినవారిని కాపాడటం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి జగన్ వార్ రూమ్ పెట్టడం దుర్మార్గమన్నారు. జగన్ పాలనకు అలవాడు పడ్డ పోలీసులు పద్ధతి మార్చుకోవాలన్నారు. ప్రజలు 11 సీట్లకు పరిమితం చేస్తే.. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, స్వేచ్ఛ, పౌరసత్వం ఇవన్నీ గుర్తుకొచ్చాయా? అని ప్రశ్నించారు. పట్టభద్ర ఎన్నికల్లో విజయం తమదేనని టిడిపి నాయకులు ఎఎస్ రామకృష్ణ పేర్కొన్నారు.

కదంతొక్కిన గిరిజనులు

- షెడ్యూల్డ్ ఏరియాలో ఉద్యోగ నియామక చట్టం చేయాల్సిందే
- లేనిపక్షంలో 'చలో అసెంబ్లీ', మన్యం బంద్
- పాడేరులో ర్యాలీ, ఐటిడిఎ ఎదుట బైఠాయింపు

పాడేరులో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న గిరిజనులు

ప్రజాశక్తి- పాడేరు (అల్లూరి జిల్లా)

సమస్యలపై గిరిజనులు కదంతొక్కారు. తక్షణం షెడ్యూల్డ్ ఏరియా ఉద్యోగ నియామక చట్టాన్ని ప్రభుత్వం చేయాలని, ఆదివాసీలకు ఏజెన్సీలో నూరు శాతం ఉద్యోగ రిజర్వేషన్‌ను కల్పించే జిఒ 3ని పునరుద్ధరించాలని, గిరిజన స్పెషల్ డిఎస్‌సితో ఏజెన్సీలో టీచర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ గిరిజన సంఘం, గిరిజన సమాఖ్య ఆధ్వర్యాన శుక్రవారం చలో పాడేరు ఐటిడిఎ కార్యక్రమం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో గిరిజనులు తరలివచ్చారు. పలు ప్రజా సంఘాలు మద్దతు ప్రకటించాయి. గిరిజనులు తొలుత ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ నుంచి ఐటిడిఎ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐటిడిఎ ఎదుట బైఠాయించారు. వారినుద్దేశించి ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడా రాధాకృష్ణ మాట్లాడుతూ షెడ్యూల్డ్ ఏరియా ఉద్యోగ నియామక చట్టం తేవాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకుంటే చలో అసెంబ్లీ కార్యక్రమం చేపడతామని, మన్యం బంద్ నిర్వహిస్తామని హెచ్చరించారు. మెగా డిఎస్‌సి నోటిఫికేషన్ ద్వారా 16,347 టీచర్ పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు ప్రారంభించిందన్నారు. షెడ్యూల్డ్ ఏరియాలో నూరు శాతం ఉద్యోగ, ఉపాధ్యాయ రిజర్వేషన్‌ను పునరుద్ధరించకుండానే జనరల్ డిఎస్‌సి నోటిఫికేషన్ జారీ చేయడంతో ఆదివాసీలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మెగా డిఎస్‌సి ద్వారా ఏజెన్సీలో గిరిజన సంక్షేమ, ప్రభుత్వ, జిల్లా పరిషత్ పాఠశాలల్లో టీచర్ పోస్టుల ఖాళీలు భర్తీకి రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేస్తే ఆదివాసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. జిఒ 3ని పునరుద్ధరించి నూరు శాతం రిజర్వేషన్‌ను ఏజెన్సీలోని ఆదివాసీలకు అమలు చేసినప్పుడే వారికి న్యాయం జరుగుతుందని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం జనరల్ డిఎస్‌సిలో గురుకులం పోస్టులను విలీనం చేయడం సరికాదన్నారు. 20 సంవత్సరాల నుంచి విధులు నిర్వహిస్తున్న వారిని రెగ్యులర్ చేయకుండా జనరల్ డిఎస్‌సి ద్వారా స్కూల్ అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులైన ఆదివాసీలను గెంటివేస్తే వారి జీవితాలు ఏం కావాలని ప్రశ్నించారు. ఉద్యోగ రిజర్వేషన్ విషయమై గత రాష్ట్ర ప్రభుత్వం 5వ షెడ్యూల్డ్ క్లాజ్ (2) ప్రకారం చట్టబద్ధత కల్పిస్తామని చెప్పి ట్రైబల్ అడ్వైజర్ కౌన్సిల్ (టిఎసి)లో చేసిన తీర్మానాన్ని నేటి ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. గిరిజన భాష రాని ఉపాధ్యాయులను ఏజెన్సీలో నియమించడం వల్ల ఆర్టికల్ 29, 32 ఉల్లంఘించినట్లు అవుతుందన్నారు. అధికారంలోకి వచ్చాక ఆదివాసీలకు నూరు శాతం ఉద్యోగ, ఉపాధ్యాయ రిజర్వేషన్ కల్పిస్తామని నాడు అరకు ఎన్నికల సభలో నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన విషయాన్ని నాయకులు గుర్తు చేశారు. ఈ నెల 11 నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో గిరిజనులకు న్యాయం చేసే నిర్ణయాలను చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.ధర్మన్న పడాల్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, పాంగి జీవన్‌కృష్ణ, కార్తీక్, ఆదివాసీ మహిళా సంఘం నాయకులు హైమావతి, జన విజ్ఞాన వేదిక నాయకులు జంపరంగి ఆనంద్, గిరిజన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కుదేలవుతున్న ఆయకట్టు

మూడేళ్లలో 3 లక్షల హెక్టార్లు తగ్గుదల

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

పంట పొలాలకు నీరు అందించాల్సిన వివిధ రకాల నీటి వనరులపై నిర్లక్ష్యం రైతులపాలిట శాపంగా మారుతోంది. ప్రణాళిక శాఖ రూపొందించిన ఒక నివేదికను పరిశీలిస్తే 2021-22 సంవత్సరం కన్నా 2022-23లో నీటి వనరులు గణనీయంగా తగ్గిపోయినట్లు తేలింది. సరైన పథకాలు లేకపోవడం వల్ల ఎక్కువగా బోర్లు, బావులపైనే ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంటోంది. 2018 నుంచి 2023 వరకు పరిస్థితిని ఈ నివేదికలో పొందుపరిచారు. 2020-21లో కాలువలు, చెరువులు వంటి వనరుల ద్వారా

39.85 లక్షల హెక్టార్ల ఆయకట్టుకు నీరు అందగా, అది 2022-23 నాటికి 36.55 లక్షల హెక్టార్లకు పడిపోయింది. అంటే కేవలం మూడేళ్లలోనే సుమారుగా మూడు లక్షల హెక్టార్ల ఆయకట్టుకు నీరు తగ్గిపోయినట్లు తేలింది. ప్రధానంగా చెరువుల ద్వారా అందాల్సిన నీరు గణనీయంగా తగ్గుతోంది. 2021-22లో 3.45 లక్షల హెక్టార్లకు నీరు అందగా, తరువాత సంవత్సరానికి సాగునీటి కల్పన 2.98 లక్షల హెక్టార్లకు పడిపోయింది. సాధారణంగా వర్షాకాలంలో కురిసే వర్షాలకు వాగులు, వంకల ద్వారా చెరువులను నింపాల్సి ఉంటుంది. ఆ తరువాత ఆ చెరువుల నుంచి చిన్నచిన్న కాల్వల ద్వారా పంట పొలాలకు నీరు అందిస్తారు. అయితే చెరువులు కుంటలు ఆక్రమణల కారణంగా వాటి నిల్వ సామర్థ్యం తగ్గిపోవడం వల్లనే పూర్తి స్థాయి ఆయకట్టుకు నీరు అందించలేని పరిస్థితి నెలకొంటోందని అధికారులు చెబుతున్నారు. చెరువుల్లో పూడికల కారణంగానే కాలువలకు కూడా నీరు రావడం లేదు. అందుకే 2022-21లో కాలువల ద్వారా 18.57 లక్షల హెక్టార్లకు సాగునీరు అందించగా, 2022-23లో కేవలం 16.34 లక్షల హెక్టార్లకు మాత్రమే నీటిని అందించగలిగారు.

గత ఐదేళ్ల కాలంలో నీటి వనరుల ఆయకట్టు వివరాలు (హెక్టార్లలో)

వనరు	2020-21	2021-22	2022-23
చెరువులు	3,36,448	3,45,531	2,98,083
కాలువలు	18,56,932	17,54,319	16,34,699
బోర్లు	16,52,552	16,15,190	16,02,803
ఇతరాలు	1,39,265	1,28,850	1,20,107
మొత్తం	39,85,197	38,43,890	36,55,692

వర్రా రవీంద్రారెడ్డి కోసం ముమ్మర గాలింపు

- ఆంధ్ర, తెలంగాణ సరిహద్దులో నిఘా

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

వైసిపి సోషల్ మీడియా కార్యకర్త వర్రా రవీందర్‌రెడ్డి కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు. కడప జిల్లాకు చెందిన ఏడు బృందాలు వేర్వేరుగా గాలింపు చర్యలు చేపట్టాయి. ఆంధ్ర, తెలంగాణ సరిహద్దులో ఉన్నట్లు సమాచారం రావడంతో పోలీసులు అక్కడ నిఘా ఉంచారు. బుధవారం తెల్లవారుజామున చిన్నచౌక్ పోలీసులు ఆయనకు 41(ఎ) నోటీసులు ఇచ్చి విడిచిపెట్టడం, ఆ తర్వాత ఆయన అజ్ఞాతంలోకి వెళ్లిపోవడం తెలిసిందే. నిందితునిపై విజయవాడ, హైదరాబాద్, రాజంపేట, ప్రొద్దుటూరు తదితర పట్టణ పోలీసుస్టేషన్లలో కేసులు నమోదైన నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో రాష్ట్ర పోలీస్ శాఖ అప్రమత్తమైంది. కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ జిల్లాకు చేరుకుని నిందితుడు తప్పించుకోవడానికి దారితీసిన పరిణామాలతో కూడిన నివేదికను ప్రభుత్వానికి అందజేశారు. దీంతో ప్రభుత్వం ఎస్‌పి హర్షవర్ధన్‌రాజును బదిలీ చేయగా చిన్నచౌక్ సిఐ తేజోమూర్తిని సస్పెన్షన్ చేసింది. నాలుగు బృందాలుగా విడిపోయి పోలీసులు విచారణ చేపట్టారు. నిందితుడి స్నేహితులు, కుటుంబసభ్యులను విచారించారు. విచారణలో లభించిన సమాచారం ఆధారంగా ఆంధ్ర, తెలంగాణ సరిహద్దులో పోలీసులు నిఘా ఉంచినట్లు సమాచారం.

కుల గణనతోనే అందరికీ న్యాయం

- వైఎస్ షర్మిల

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం బిసిలను ఓట్లు వేసే యంత్రాలుగా ఉపయోగించుకుంటోందని పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల విమర్శించారు. మోడీకి తోడుదొంగలుగా ఉన్న సిఎం చంద్రబాబు, మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి బిసిల పట్ల కపట ప్రేమ చూపుతున్నారని పేర్కొన్నారు. ఎపిసిసి ఒబిసి చైర్మన్‌గా నియమితులైన శొంఠి నాగరాజు ప్రమాణ స్వీకార కార్యక్రమం కృష్ణా జిల్లా మచిలీపట్నంలోని జి కన్వెన్షన్‌లో శుక్రవారం జరిగింది. డిసిసి అధ్యక్షులు గొల్లు కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో షర్మిల మాట్లాడుతూ కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ కుల గణన జరిపి బిసిలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కుల గణనతోనే అన్ని తరగతులకు న్యాయం జరుగుతుందని తెలిపారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న వైఎస్.షర్మిల

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పదేళ్లుగా అంబానీ, అదానీ లాంటి కార్పొరేట్లకు మేలు చేకూర్చుతోందని, బిసిలకు మాత్రం ఏమీ చేయడంలేదని విమర్శించారు. చంద్రబాబు, జగన్‌మోహన్‌రెడ్డి ఇద్దరూ రాష్ట్రంలో కులగణన జరుపుతామని హామీ ఇచ్చి విస్మరించారని గుర్తు చేశారు.

అసెంబ్లీకి వెళ్లని జగన్ రాజీనామా చేయాలి

ఎమ్మెల్యేలుగా ఎన్నికై అసెంబ్లీకి వెళ్లడానికి ధైర్యంలేని వైఎస్ జగన్, వైసిపి ఎమ్మెల్యేలు తమ పదవులకు రాజీనామా చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించడానికి ప్రజలు వారిని ఎమ్మెల్యేలుగా ఎన్నుకున్నారన్న విషయాన్ని మరచిపోకూడదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి జెడి శీలం, ఎఐసిసి ఇన్‌ఛార్జ్ పాలకవర్మ పాల్గొన్నారు.

వాగులో గాలిస్తున్న ఎపిఎస్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది

వాగులో విషాదం

- ఇసుక లోడ్ చేస్తుండగా నీట మునిగిన నలుగురు
- ఇద్దరు మృతి, ఇద్దరు గల్లంతు

ప్రజాశక్తి- అడ్డతీగల

అల్లూరి సీతారామరాజు జిల్లా అడ్డతీగల మండలం తిమ్మాపురం పంచాయతీ సమీపంలోని బొంగరాలపాడు ఇసుక ర్యాంపు వద్ద ఉన్న వాగులో శుక్రవారం విషాదం చోటుచేసుకుంది. కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం తూర్పు లక్ష్మీపురం గ్రామానికి చెందిన నలుగురు ట్రాక్టర్‌లో ఇసుక లోడ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు ఏలేరు వాగులో మునిగిపోయారు. వారిలో ఇద్దరు మృతి చెందారు. ఇద్దరు గల్లంతయ్యారు. అడ్డతీగల ఎస్‌ఐ వినోద్ కుమార్ కథనం ప్రకారం.. తూర్పు లక్ష్మీపురం గ్రామంలో సొంత ఇల్లు కట్టుకునేందుకు వీరమల్లు భూషణం, ఆయన కుమారుడు జైబాబు (26), అల్లుడు చిన్న గుంతయ్య (30), తూర్పు లక్ష్మీపురం గ్రామానికే చెందిన చింత శ్రీను ట్రాక్టర్‌ను తీసుకుని వాగు వద్దకు వచ్చారు. ఇసుక తవ్వి తీసే క్రమంలో తొలుత భూషణం మునిగిపోయారు. ఆయనను రక్షించే క్రమంలో మిగిలిన ముగ్గురూ వాగులో గల్లంతయ్యారు. రంపచోడవరం డిఎస్‌పి సాయి ప్రశాంతి, అడ్డతీగల సిఐ నరసింహారావు, ఎస్ఐ బి.వినోద్, తహశీల్దార్ శ్రీనివాస్, విఆర్ఒ వెంకయ్యమ్మ సంఘటనా స్థలానికి చేరుకుని రక్షణ బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు. సాయంత్రానికి జైబాబు, చిన్న గుంతయ్యల మృతదేహాలు లభ్యమయ్యాయి.

మిగిలిన ఇద్దరి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఘటనా స్థలాన్ని రంపచోడవరం, ప్రత్తిపాడు ఎమ్మెల్యేలు ఎం.శిరీషా దేవి, సత్యప్రభ సందర్శించి మృతుల, గల్లంతైన వారి కుటుంబీకులను పరామర్శించారు. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు మృతి చెందడం,, ఒకరు గల్లంతు కావడంతో వారి బంధువుల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

ఆర్‌టిజి ద్వారా అర్హులకే పథకాలు

- సమీక్షలో సిఎం చంద్రబాబు
- వాట్సాప్ ద్వారా వంద పౌరసేవలు : మంత్రి లోకేష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అర్హులకే పథకాలు అందేలా రియల్‌టైమ్ గవర్నెన్స్ (ఆర్‌టిజిఎ) ఉపయోగపడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. తద్వారా అవినీతికి ఆస్కారం లేకుండా ఉంటుందని చెప్పారు. ఆ దిశగా డాటా ఇంటిగ్రేషన్ పనులు వేగవంతంగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. సచివాలయంలో శుక్రవారం ఆర్‌టిజిపై సమీక్ష నిర్వహించిన ఆయన డాటా ఇంటిగ్రేషన్ పనుల ప్రగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వానికి ఆర్‌టిజి అనేది ఒక ప్రధాన డాటా వనరుగా ఉండాలని, రియల్‌టైమ్ డాటా అందించే ఏకైక వనరుగా పనిచేయాలని సిఎం చంద్రబాబు చెప్పారు. అన్ని వేళలా సహాయకారిగా పనిచేయాలని సూచించారు. అన్ని విభాగాల్లోని డాటాను ఒక వేదికపైకి తీసుకొచ్చి ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను విశ్లేషించాలని తెలిపారు. ప్రజలకు వాట్సాప్ గవర్నెన్స్‌ను అందుబాటులోకి తెచ్చి వారికి కావాల్సిన సేవలన్నీ సులభంగా అందేలా చేయనుందని, ఆ దిశగా పనిచేయాలని ఆదేశించారు. పౌరులు ఇప్పటికీ కూడా తమకు కావాల్సిన జనన, మరణ, నివాసం, ఆదాయ, విద్యార్హత వంటి ప్రాథమిక ధ్రువీకరణ పత్రాల కోసం అధికారులు, కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తోందని అన్నారు. ఈ విధానాన్ని మార్చాలని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో 40 లక్షల మంది పౌరులకు సంబంధించిన డాటా లేదని అధికారులు చెప్పగా, సత్వరం సేకరించాలని ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని గృహాలను జిపిఎస్ ద్వారా అనుసంధానం చేయాలని సూచించారు.

పౌరులకు వాట్సాప్ ద్వారా ఈ నెలాఖారుకు వంద సేవలు అందుబాటులోకి తేవడానికి కృషి చేస్తున్నామని ఐటి, ఆర్‌టిజి శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. 90 రోజుల్లో విద్యార్థులు క్యూఆర్ కోడ్ ద్వారా విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు పొందేలా చర్యలు చేపడుతున్నామని వివరించారు. ఇందుకు సంబంధించిన పనులు వేగవంతంగా చేస్తున్నామని చెప్పారు. మార్చి నాటికి పూర్తిస్థాయిలో ప్రజలకు వాట్సాప్ గవర్నెన్స్ అందుబాటులోకి తేవాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు.

డిజిటల్ సంతకం ఉన్న ధ్రువీకరణ పత్రాలు భౌతికంగా సమర్పించాల్సిన అవసరం లేదనే నిబంధనలు అధికారులకు అవగాహన లేదని చెప్పారు. విద్యార్థులు, ఇంటర్వ్యూలకు వచ్చే అభ్యర్థులను ఫిజికల్ సర్టిఫికెట్లు పొందుపరచాలని చెప్తున్నారని తెలిపారు. ప్రజలు, అధికారుల్లో అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. డాటా ఇంటిగ్రేషన్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. రాష్ట్రంలో పుట్టిన ప్రతి బిడ్డకూ ఆధార్ తప్పనిసరి చేసేలా చూడాలని, దీనికి అనుగుణంగా ఉన్న సదుపాయాలపై కసరత్తు చేయాలని సూచించారు. రాష్ట్రంలో ఏ ఒక్కరూ ఆధార్ లేకుండా ఉండకూడదని చెప్పారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్, ఆర్‌టిజి శాఖ కార్యదర్శి ఎస్ సురేష్‌కుమార్, సిఇఒ దినేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు ఎలాంటి త్యాగాలకైనా సిద్ధం

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

రాష్ట్రాభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన వైజాగ్ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం ఎలాంటి త్యాగాలకైనా కార్మికులు, ఉద్యోగులు సిద్ధంగా ఉన్నారని ఐఎన్‌టియుసి నాయకులు నీరుకొండ రామచంద్రరావు అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన తలపెట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారానికి 1366వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో స్టీల్‌ప్లాంట్‌లోని ఐఎన్‌టియుసి కార్యకర్తలు, ఉక్కు కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్‌పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నాయన్నారు. కార్మికుల ఆర్థిక ప్రయోజనాలను తీవ్రంగా దెబ్బతీస్తున్న స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం తన తీరును మార్చుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. త్యాగాలతో ఏర్పడిన కర్మాగారాన్ని పోరాటాలతో పరిరక్షించుకుంటామని అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ నిర్ణయాన్ని తక్షణమే కేంద్రంలోని మోడీ సర్కారు ఉపసంహరించుకుని, ఉత్పత్తికి అవసరమైన ముడి సరుకును సరఫరా చేయాలని, కార్మికులకు సకాలంలో జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

ట్రయల్ రన్ లో భాగంగా కృష్ణానది జలాల ఉపరితలంపై టేకాఫ్ అవుతున్న 'సీ ప్లేన్'

సీ ప్లేన్ ట్రయల్ రన్ విజయవంతం

- నేడు పర్యటించనున్న సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విజయవాడ-శ్రీశైలం 'సీ ప్లేన్' ట్రయల్ రన్ విజయవంతమైంది. ముందుగా విజయవాడలోని ప్రకాశం బ్యారేజ్ నుంచి నీటిపైనే ప్రయాణిస్తూ 'సీ ప్లేన్' శ్రీశైలం బోటింగ్ జట్టీకి చేరుకుంది. అక్కడి జలాశయం నీటిలో సురక్షితంగా ల్యాండ్ అయింది. అనంతరం శ్రీశైలం టూరిజం బోటింగ్ జట్టీ వద్దకు సీ ప్లేన్ చేరుకుంది. ఎస్‌డిఆర్ఎఫ్, పోలీస్, పర్యాటక, ఎయిర్‌ఫోర్స్ అధికారుల సమక్షంలో ట్రయల్ రన్ జరిగింది. శనివారం స్లీ ప్లేన్ ప్రయోగానికి శ్రీకారం చుట్టనున్నారు. డీ హవిల్లాండ్ ఎయిర్‌క్రాఫ్ట్ సంస్థ రూపొందించిన 14 సీట్ల సీ ప్లేన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజయవాడలోని పున్నమి ఘాట్‌లో శనివారం ప్రారంభించనున్నారు. ఈ ప్లేన్‌లోనే విజయవాడ నుంచి శ్రీశైలం వెళ్లి అక్కడి ఆలయాన్ని సందర్శిస్తారు.

విఆర్ఎల జీతాలు పెంచాలి

- 18న సిసిఎల్ఎవద్దకు సామూహిక రాయభారం
- సిహెచ్ నరసింగరావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నప్పటికీ విఆర్ఎల జీతాలు పెంచక పోవడంతో విఆర్ఎలు జీవనం సాగించడం కష్టమవుతోందని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు పేర్కొన్నారు. ప్రతిపక్ష నేత హోదాలో చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు జీతాలు తక్షణమే పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. విజయవాడ బందరు రోడ్డులోని బాలోత్సవభవన్‌లో శుక్రవారం ఎపి గ్రామ రెవెన్యూసహాయకుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ బందగీ సాహెబ్ అధ్యక్షతన రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా విఆర్ఎలచేత నైట్ డ్యూటీలు ,ఇసుక ర్యాంప్ డ్యూటీలు, రైస్ మిల్లుల వద్ద డ్యూటీలు తక్షణమే రద్దు చేయాలని నరసింగరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణలో అమలవుతున్న విధంగానే పేస్కేల్ జీతాలు చెల్లించాలని, ప్రమోషన్లతో పాటు పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 18న సిసిఎల్ఎకు సామూహిక రాయభార కార్యాలయంలో విఆర్ఎలందరూ పాల్గొని జయప్రదంచే యాలని ఆయన పిలుపునిచ్చారు.

సంఘం రాష్ట్రం ప్రధాన కార్యదర్శి కె, ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వైసిపి పాలనలో విఆర్ఎలకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దుతామని , జీతాలను రూ.15వేలకు పెంచుతామని ఇచ్చిన హామీని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నామన్నారు. ఈ నెల 11నుంచి జరుగనున్న అసెంబ్లీ సమావేశాల్లో విఆర్ఎల జీతాల పెంపునకు సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందగీ సాహెబ్ మాట్లాడుతూ గత వైసిపి పాలనలో విఆర్ఎలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని ఆయన ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర నాయకులు త్రినాధరావు, గట్టు వెంకన్న, కొండబాబు, ఈశ్వరరావు, బాజీబాబు, షేక్ మొగలాబీ, రహిమాన్‌రాజు, కృష్ణ, చంద్రశేఖర్, కృష్ణారావు, సత్యనారాయణ, బ్రహ్మాజీ, రమణ, శ్రీనివాస్, జీ.శ్రీనివాస్, నీలకంఠం, సుబ్బారావు, బిలక్ష్మణరావు పాల్గొన్నారు.

ఉద్యోగోన్నతుల తర్వాతే డిఎస్‌సి

- ఎపిటిఎఫ్ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉపాధ్యాయులకు వెంటనే ఉద్యోగోన్నతులు కల్పించి డిఎస్‌సి ప్రక్రియ చేపట్టాలని ఎపిటిఎఫ్ అమరావతి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. దీనివల్ల ఉపాధ్యాయులు, నిరుద్యోగులకు సమపాళ్లలో న్యాయం జరుగుతుందని ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సివి ప్రసాద్, రాధాకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి పాఠశాలలో రెండు శాతం మేర ప్రత్యేక అవసరాలు గల పిల్లలు ఉన్నారని తెలిపారు. స్పెషల్ ఎడ్యుకేషన్ స్కూల్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టి అంధ, బధిర పాఠశాలల్లో ఉన్న ఖాళీలన్నిటినీ భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

ఎంటిఎస్ కింద పనిచేస్తున్న 1998, 2008 డిఎస్‌సి ఉపాధ్యాయులకు, గిరిజన సంక్షేమ శాఖలోని కాంట్రాక్టు ఉపాధ్యాయులుగా మిగిలిన 1,284 మందికి ఉద్యోగ రక్షణ కల్పించేలా డిఎస్‌సి నిర్వహించాలని కోరారు. ఖాళీగా ఉన్న ప్రధానోపాధ్యాయ, అన్ని రకాల స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు ఉద్యోగోన్నతులు కల్పించి తద్వారా ఏర్పడే ఎస్‌జిటి ఖాళీలు, 117 ఉత్తర్వు ద్వారా రద్దయిన పీడీ పోస్టులను పునరుద్ధరించాలని కోరారు. కళాశాలలో ఉన్న జెఎల్ పోస్టులకు ఉద్యోగోన్నతులిచ్చి తద్వారా ఖాళీ అయ్యే పిఇటి పోస్టులను డిఎస్‌సిలో చూపించాలని డిమాండ్ చేశారు.

20 మంది డిఎస్‌పిలకు బదిలీలు, పోస్టింగ్‌లు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా 20 మంది డిఎస్‌పిలను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు డిజిపి ద్వారకా తిరుమలరావు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. డిఎస్‌పి వెయిటింగ్‌లో ఉన్న జి సీతారామారావును శ్రీకాకుళానికి, విజయవాడ సిఎస్‌బి-2 వివి అప్పారావును కాశీబుగ్గ డిఎస్‌పిగా, కోస్టల్ సెక్యూరిటీ నార్త్ డిఎస్‌పి ఎన్ కాళిదాస్‌ను ఎసిపి హార్బర్‌కు, విజయనగరం 5వ బెటాలియన్ డిఎస్‌పి ఐ చిట్టిబాబును విశాఖపట్నం ఎసిపి, సిఎస్‌బికి ప్రభుత్వం బదిలీ చేసింది. రామచంద్రాపురం ఎస్‌డిపిఒ బి రామకృష్ణను రాజమండ్రి ఎస్‌బి డిఎస్‌పిగా, డిఎస్‌పి వెయిటింగ్‌లో ఉన్న ఎన్ సురేష్‌కుమార్‌రెడ్డిని కృష్ణా మహిళా పిఎస్ డిఎస్‌పిగా, కాశీబుగ్గ సిఐడి డిఎస్‌పి ఎబిజి తిలక్‌ను, నందిగామ ఎస్‌డిపిఒగా, నందిగామలో పనిచేస్తున్న బి రవికిరణ్‌ను పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్టు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

విజయవాడ మహిళా పిఎస్ డిఎస్‌పి పి మల్లికార్జునరావును గుంటూరు దక్షిణం ఎస్‌డిపిఒగా, డిఎస్‌పి వెయిటింగ్‌లో ఉన్నవారు వరుసగా పి శ్రీనివాసరెడ్డిని నంద్యాల ఎస్‌డిపిఒగా, కెసిహెచ్ రామారావును నెల్లూరు మహిళా పిఎస్ డిఎస్‌పిగా, ఎమ్‌డి మొయిన్‌ను చీరాల ఎస్‌డిపిఒగా, కె రసూల్ సాహెబ్‌ను సిఐడి డిఎస్‌పిగా, డిఎస్‌పి ఆర్ వాసుదేవన్‌ను కడప డిఎస్‌పిగా పోస్టింగులిచ్చింది. విజయనగరం పిటిసిలో పనిచేస్తున్న సిహెచ్‌వి రామారావును సిఐడి డిఎస్‌పిగా, చిత్తూరు డిపిటిసిలో పనిచేస్తున్న షానూ షేక్‌ను తిరుపతి పిటిసి డిఎస్‌పిగా, ఒంగోలు పిటిసి డిఎస్‌పిగా పనిచేస్తున్న ప్రకాశం పిటిసి డిఎస్‌పి గానూ ప్రభుత్వం బదిలీ చేసింది.

స్వాధీన నోటీసు
(స్థిరాస్తి కోసం)

పేర్కొనడంఏమనగా,

దిగువ సంతకం చేసిన వారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఇన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ చట్టం, 2002 కింద **సమ్మాన్ క్యాపిటల్ లిమిటెడ్ (CIN:L65922DL2005PLC136029) (గతంలో ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ అని పిలిచేవారు)** యొక్క అధికృత అధికారి మరియు సెక్యూరిటీస్ ఇంట్రెస్ట్ (ఇన్ఫోర్స్‌మెంట్) నిబంధన, 2002 యొక్క నిబంధన 3 లోని సెక్షన్ 13 (12) కింద హక్కులను వినియోగించుకుంటూ, లోన్ అకౌంట్ నం **HHLVJW00313068** లో తేదీ **22.07.2024** నాటికి నోటీసులో పేర్కొన్న **రూ. 10,41,837.45 (పది లక్షల నలభై ఒక వేల ఎనిమిది వందల ముప్పై ఏడు రూపాయల నలభై అయిదు పైసలు మాత్రమే)** అసలు మొత్తాన్ని దానిపై అయ్యే వడ్డీతో సహా, ఈ నోటీసు అందిన తేదీ నుంచి 60 రోజులలోపున తిరిగి చెల్లించవలసిందిగా ఋణం తీసుకున్న వారైన **కోటా నరేష్ కుమార్ మరియు కోటా శిరీషా** లను కోరుతూ తేదీ **25.07.2024**నాడు డిమాండ్ నోటీసు జారీ చేయడం జరిగింది.

రుణగ్రహీత (లు) మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకం చేసిన వ్యక్తి సబ్ కింద అతనికి అందించబడిన అధికారాలను ఉపయోగించడం ద్వారా దిగువ వివరించిన ఆస్తిని **ఆస్తిని స్వాధీనం** చేసుకున్నట్లు రుణగ్రహీత (లు) మరియు సాధారణ ప్రజలకు దీని ద్వారా నోటీసు ఇవ్వబడింది. చట్టంలోని సెక్షన్ 13(4) **05.11.2024** నాటి భద్రతా ఆసక్తి (అమలు) రూల్స్, 2002లోని 8వ నిబంధనతో చదవబడింది.

ప్రత్యేకించి ఋణం తీసుకున్న వారికి మరియు సాధారణ ప్రజానీకానికి ఈ ఆస్తి విషయంలో వ్యవహారాలు కొనసాగించవద్దని హెచ్చరించడమైనది మరియు దీని విషయంలో ఏవైనా లావాదేవీలు జరిపితే తేదీ **22.07.2024** నాటికి **సమ్మాన్ క్యాపిటల్ లిమిటెడ్ (గతంలో ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ అని పిలిచేవారు)**కి **రూ. 10,41,837.45 (పది లక్షల నలభై ఒక వేల ఎనిమిది వందల ముప్పై ఏడు రూపాయల నలభై అయిదు పైసలు మాత్రమే)** మొత్తాన్ని మరియు దీనిపై అయ్యే వడ్డీతో సహా చెల్లించవలసి ఉంటుంది.

సెక్యూర్డ్ ఆస్తులని రిడీమ్ చేసుకునేందుకు లభించే సమయానికి చట్టంలోని సెక్షన్ 13 కోని ఉప-సెక్షన్ (8) నిబంధనలపై దృష్టి పెట్టవలసిందిగా రుణ గ్రహీతను ఆహ్వానించడం జరుగుతోంది.

స్థిరాస్తి వివరాలు

ఫ్లాట్ నెం. ఎస్ఎఫ్-2, సెకండ ఫ్లోర్, 'ఫార్చ్యూన్ అవెన్యూ' 800 స్క్వేర్ ఫీట్లతో కూడిన ప్లింత్ ఏరియా. మరియు 50 చదరపు అడుగులు, సాధారణ ప్రాంతం, 100 చదరపు అడుగులు, అన్ని ఇతర సౌకర్యాల హక్కులతో కూడిన కార్ పార్కింగ్, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా , ఆర్.ఎస్. నం. 74/9 ఎ & 74/9 బి, ప్లాట్ నెం: 3, డోర్ నెం. 6-192 విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా గుణదల ఎస్ఆర్ఓ, కృష్ణ జిల్లా 521108, ఆంధ్ర ప్రదేశ్ 30 చదరపు గజాల భూమిలో విభజించబడని వాటాతో కలిసి.

తూర్పు : సాధారణ కారిడార్, లిఫ్ట్ — పశ్చిమం : మెట్ల, సాధారణ కారిడార్
ఉత్తరం : కామన్ కారిడార్ — దక్షిణం : ఆకాశానికి తెరవండి

దాసరి నేమ్మార్ రావు మరియు ఇతర సభ్యులు అమలు చేసిన రిజిస్టర్డ్ సేల్ డీడ నం: 990/2013 ప్రకారం తనఖా పెట్టబడిన ఆస్తి షెడ్యూల్ యొక్కపైన పేర్కొన్న వివరణ. కోట నరేష్‌కుమార్

అధికృత అధికారి
సమ్మాన్ క్యాపిటల్ లిమిటెడ్
(గతంలో ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ అని పిలిచేవారు)

తేదీ : 05.11.2024
స్థలం : విజయవాడ

స్వాధీన నోటీసు
(స్థిరాస్తి కోసం)

పేర్కొనడంఏమనగా,

దిగువ సంతకం చేసిన వారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఇన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ చట్టం, 2002 కింద **సమ్మాన్ క్యాపిటల్ లిమిటెడ్ (CIN:L65922DL2005PLC136029) (గతంలో ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ అని పిలిచేవారు)** యొక్క అధికృత అధికారి మరియు సెక్యూరిటీస్ ఇంట్రెస్ట్ (ఇన్ఫోర్స్‌మెంట్) నిబంధన, 2002 యొక్క నిబంధన 3 లోని సెక్షన్ 13 (12) కింద హక్కులను వినియోగించుకుంటూ, లోన్ అకౌంట్ నం **HHEVJW00313333** లో తేదీ **22.07.2024** నాటికి నోటీసులో పేర్కొన్న **రూ. 8,88,946.72 (ఎనిమిది లక్షల ఎనభై ఎనిమిది వేల తొమ్మిది వందల నలభై ఆరు రూపాయల డెబ్బై రెండు పైసలు మాత్రమే)** అసలు మొత్తాన్ని దానిపై అయ్యే వడ్డీతో సహా, ఈ నోటీసు అందిన తేదీ నుంచి 60 రోజులలోపున తిరిగి చెల్లించవలసిందిగా ఋణం తీసుకున్న వారైన **కోటా నరేష్ కుమార్ మరియు కోటా శిరీషా** లను కోరుతూ తేదీ **25.07.2024**నాడు డిమాండ్ నోటీసు జారీ చేయడం జరిగింది.

రుణగ్రహీత (లు) మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకం చేసిన వ్యక్తి సబ్ కింద అతనికి అందించబడిన అధికారాలను ఉపయోగించడం ద్వారా దిగువ వివరించిన ఆస్తిని **ఆస్తిని స్వాధీనం** చేసుకున్నట్లు రుణగ్రహీత (లు) మరియు సాధారణ ప్రజలకు దీని ద్వారా నోటీసు ఇవ్వబడింది. చట్టంలోని సెక్షన్ 13(4) **05.11.2024** నాటి భద్రతా ఆసక్తి (అమలు) రూల్స్, 2002లోని 8వ నిబంధనతో చదవబడింది.

ప్రత్యేకించి ఋణం తీసుకున్న వారికి మరియు సాధారణ ప్రజానీకానికి ఈ ఆస్తి విషయంలో వ్యవహారాలు కొనసాగించవద్దని హెచ్చరించడమైనది మరియు దీని విషయంలో ఏవైనా లావాదేవీలు జరిపితే తేదీ **22.07.2024** నాటికి **సమ్మాన్ క్యాపిటల్ లిమిటెడ్ (గతంలో ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ అని పిలిచేవారు)**కి **రూ. 8,88,946.72 (ఎనిమిది లక్షల ఎనభై ఎనిమిది వేల తొమ్మిది వందల నలభై ఆరు రూపాయల డెబ్బై రెండు పైసలు మాత్రమే)** మొత్తాన్ని మరియు దీనిపై అయ్యే వడ్డీతో సహా చెల్లించవలసి ఉంటుంది.

సెక్యూర్డ్ ఆస్తులని రిడీమ్ చేసుకునేందుకు లభించే సమయానికి చట్టంలోని సెక్షన్ 13 కోని ఉప-సెక్షన్ (8) నిబంధనలపై దృష్టి పెట్టవలసిందిగా రుణ గ్రహీతను ఆహ్వానించడం జరుగుతోంది.

స్థిరాస్తి వివరాలు

ఫ్లాట్ నెం. ఎస్ఎఫ్-2, సెకండ ఫ్లోర్, 'ఫార్చ్యూన్ అవెన్యూ' 800 స్క్వేర్ ఫీట్లతో కూడిన ప్లింత్ ఏరియా. మరియు 50 చదరపు అడుగులు, సాధారణ ప్రాంతం, 100 చదరపు అడుగులు, అన్ని ఇతర సౌకర్యాల హక్కులతో కూడిన కార్ పార్కింగ్, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా , ఆర్.ఎస్. నం. 74/9 ఎ & 74/9 బి, ప్లాట్ నెం: 3, డోర్ నెం. 6-192 విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా గుణదల ఎస్ఆర్ఓ, కృష్ణ జిల్లా 521108, ఆంధ్ర ప్రదేశ్ 30 చదరపు గజాల భూమిలో విభజించబడని వాటాతో కలిసి.

తూర్పు : సాధారణ కారిడార్, లిఫ్ట్ — పశ్చిమం : మెట్ల, సాధారణ కారిడార్
ఉత్తరం : కామన్ కారిడార్ — దక్షిణం : ఆకాశానికి తెరవండి

దాసరి నేమ్మార్ రావు మరియు ఇతర సభ్యులు అమలు చేసిన రిజిస్టర్డ్ సేల్ డీడ నం: 990/2013 ప్రకారం తనఖా పెట్టబడిన ఆస్తి షెడ్యూల్ యొక్కపైన పేర్కొన్న వివరణ. కోట నరేష్‌కుమార్

అధికృత అధికారి
సమ్మాన్ క్యాపిటల్ లిమిటెడ్
(గతంలో ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ అని పిలిచేవారు)

తేదీ : 05.11.2024
స్థలం : విజయవాడ

మిస్సింగ్ మొబైల్ ట్రాకింగ్ సిస్టం ఏర్పాటు

- విజయనగరం ఎస్పి
- ఫిర్యాదుల స్వీకరణకు మొబైల్ నంబరు 8977915606
- 300 మొబైల్స్ ట్రేస్ చేసి, బాధితులకు అందజేత

ప్రజాశక్తి-విజయనగరంకోట

విజయనగరం జిల్లాలో వివిధ ప్రాంతాల్లో పోగొట్టుకున్న మొబైల్స్‌ను ట్రేస్ చేసి, వాటిని తిరిగి బాధితులకు అందజేసేందుకు జిల్లాలో ప్రత్యేకంగా మిస్సింగు మొబైల్ ట్రాకింగ్ సిస్టంను ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పివకుల్ జిందాల్ తెలిపారు. ఇటీవల కాలంలో పలువురు బాధితులు పోగొట్టుకున్న 300 మొబైల్స్‌ను ట్రాక్‌చేసి పట్టుకున్న పోలీసులు వాటిని శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్పి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ మొబైల్స్‌ను పోగొట్టుకున్న బాధితులు ఇకపై సైబరు సెల్ కార్యాలయానికి రావాల్సిన అవసరం లేదని, తమకు దగ్గరలోని పోలీసు స్టేషన్‌ను సంప్రదించి, మొబైల్ పోయినట్లు లేదా మిస్ అయినట్లుగా ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. అదే విధంగా 8977945606 అనే మొబైల్ నంబరుకు మొబైల్ పోగొట్టుకున్న మెసేజ్ పంపినట్లయితే ఒక గూగుల్ ఫారంను వారికి పంపుతామన్నారు. మొబైల్ పోగొట్టుకున్న వ్యక్తులు పూర్తి చేసినట్లయితే, వాటిని ట్రేస్ చేసి, బాధితులకు తిరిగి అందజేస్తామని తెలిపారు. 'మిస్సింగు మొబైల్ ట్రాకింగ్ సిస్టం' ద్వారా పోయిన మొబైల్ ట్రాక్ చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. జిల్లాలో సుమారు 5.5 కోట్ల విలువైన 3000 మొబైల్ ఫోన్లను ట్రాక్ చేసి, బాధితులకు ఇప్పటి వరకు అందజేశామన్నారు. కొంతమంది నేరస్థులు గంజాయి అక్రమ రవాణ, హత్యలు, ఇతర నేరాలను చేసేందుకు వినియోగించిన తరువాత, ఆయా నేరాల నుండి తప్పించుకొనే క్రమంలో నేరస్థులు మొబైల్స్ పారేస్తారని, అటువంటి మొబైల్స్ ఎవరైనా వాడినట్లయితే పోలీసులు, కోర్టుల నుండి తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని తెలిపారు. కావున, ఎవరికైనా మొబైల్ దొరికితే వాటిని స్థానిక పోలీసు స్టేషనుకు అప్పగించాలని ఎస్పి కోరారు. సమావేశంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, విజయనగరం డిఎస్పి ఎం.శ్రీనివాసరావు, సైబరు సెల్ సిఐ ఎల్. అప్పల నాయుడు, ఎస్‌బి సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.ఎస్.ఆర్.కె.చౌదరి, సైబరు సెల్ ఎస్ఐలు ప్రశాంత కుమార్, నజీమా బేగం పాల్గొన్నారు.

చికెన్ ధరలు ఢమాల్

- కార్తీక మాసం ఎఫెక్ట్‌తో నేల చూపులు
- రిటైల్ ధర రూ.180, లైవ్ రూ.140
- నష్టాల బాటలో పౌల్ట్రీ రైతులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

చికెన్ ధరలు నేలను తాకాయి. రిటైల్ ధర రూ.180 కాగా లైవ్ చికెన్ రూ.140 మించడంలేదు. రైతు ధర రూ.108కి చేరింది కార్తీక మాసం ప్రభావంతో ధరలు నేల చూపులు చూస్తున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. ఓ వైపు పెరుగుతున్న మేత ధరలు, విద్యుత్ ఛార్జీలకు తోడుగా కోళ్ల ధరలు నిలకడలేమి వంటి పరిణామాలు ఈ పరిశ్రమపై ఆధార పడిన వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మార్చుతున్నాయి. ఏడాదిలో మూడు నెలలు పౌల్ట్రీ పరిశ్రమ ఆశాజనకంగా ఉంటుంది. మిగతా తొమ్మిది నెలల పాటు అటు ఇటుగా పరిస్థితి ఉంటుంది. కోళ్ల పెంపకానికి అయ్యే ఖర్చు, వచ్చే ఆదాయానికి సరిపోతుండటంతో శ్రమ వథా అవుతుందని పౌల్ట్రీరైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉమ్మడి జిల్లాలో వ్యవసాయం తరువాత పెద్ద పరిశ్రమగా పౌల్ట్రీ ఉంది. సుమారు 300 పౌల్ట్రీ ఫారాలు ఉండగా, దాదాపు 1.40 కోట్ల కోళ్ల పెంపకం అవుతోంది. కిలో కోడి పెంపకానికి, మార్కెట్ చేరుకోవడానికి రవాణా ఖర్చు రూ.120 కాగా రైతు ధర రూ.108 నుంచి రూ.130లకు మాత్రమే పరిమితమవుతోంది. కేజీ బాయిలర్ కోడి శనివారం రైతు ధర రూ.108 కాగా రిటైల్ ధర రూ.140కి చేరింది. కేజీ చికెన్ ధర రూ.180 కాగా స్కిన్ లెస్ రిటైల్ మార్కెట్లోరూ.200 చొప్పన విక్రయాలు జరుగుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో 300 పౌల్ట్రీ ఉండగా, 1.40 కోట్ల కోళ్ల పెంపకం అవుతోంది. రాష్ట్రంలో ఐదు కోట్ల కోళ్ల పెంపకం సరాసరిగా ఉత్పత్తి జరుగుతుందని అంచనాగా తెలుస్తుంది. దీనిలో 30శాతం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఉత్పత్తి జరుగుతుంది. ప్రత్యక్షంగా 20 వేలమంది, పరోక్షంగా మరో 20 వేల మంది మొత్తం 40 వేల మంది ఉపాధి పొందుతున్నారు. ఈ పరిశ్రమకు లారీ పరిశ్రమ అనుబంధంగా ఉపాధి లభిస్తుంది. రైతుల వద్ద కోళ్లను కొనుగోలు చేసి లారీ యాజమాన్యాలు ఒడిశా, బీహార్, బెంగాల్ రాష్ట్రాలకు ఎగుమతి చేస్తుంటాయి. అత్యధికంగా ఎగుమతి జరిగే బీహార్, బెంగాల్, ఒడిశా ప్రాంతాల్లో అక్కడ ప్రభుత్వాలు ప్రోత్సాహం ఫలితంగా పౌల్ట్రీ ఉత్పత్తి ఘననీయంగా పెరిగింది. ఈ ప్రభావం జిల్లాలోని పౌల్ట్రీ పరిశ్రమపై గోరుచుట్టుపై రోకలి పోటు లా మారింది. గత రెండేళ్లుగా కోళ్ల ఫారాలలో బ్యాచ్‌లు వేసేందుకు రైతులు వెనకడుగు వేస్తున్నారు. ఏటా పెట్టుబడి ఖర్చులు పెరిగిపోవటం రాబడి క్రమ క్రమంగా తగ్గిపోవటమే కారణమని రైతులు చెబుతున్నారు.

కోడి పిల్ల ధర రూ.35 కాగా లేబర్ చార్జీ రూ.6,మెడిసిన్ ఖర్చు రూ.10, కరెంట్ బిల్లు రూ.1, వరిపొట్టుకు రూ.5,ఇతర ఖర్చులు రూ.3, ట్రేడర్ తరుగుదల కింద రూ.40, మొత్తంగా రెండు కిలోల కోడి పెంపకానికి రూ.240 ఖర్చు అవుతోంది.కిలో లైవ్ కోడి రూ.130 చొప్పున విక్రయిస్తే కొంత మేర ఆశాజనకంటా ఉన్నట్లేనని రైతులు చెబుతున్నారు. కోళ్లఫాంలో 10వేల కోళ్లను పెంచితే కోడికి(2కిలోలు) రూ.240 చొప్పున రెండు నెలలకు సుమారు రూ.24 లక్షల ఖర్చు అవుతోంది. కోళ్ల పెంపకానికి మొక్క జొన్న, సో యా దాణాను అధికంగా వాడుతుంటారు. మొక్కజొన్న దాణా టన్నుకు ఏడాదిలో రూ.18వేల నుంచి రూ.25వేలు, సోయా రూ.50వేల నుంచి రూ.80 వేలకు పెరిగింది. దీంతో దాణా ఖర్చు రెట్టింపైంది. అదే స్థాయిలో కోడి ధర పెరగకపోవడంతో నష్టాలు వస్తు న్నాయని రైతులు వాపోతున్నారు.

భౌతిక స్వాధీనత నోటీసు

ICICI Home Finance **నమోదిత కార్యాలయం:** ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఈస్ట్), ముంబాయి-400051.
కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ హెచ్ఎఫ్‌సి టవర్స్, జెబి నగర్, అంధేరి కుర్లా రోడ్డు, అంధేరి ఈస్ట్, ముంబాయి-400059
శాఖ కార్యాలయం: సుప్రియ టవర్స్, 1వ అంతస్తు, డో.నం.5-37-155, 4/15 బ్రాడీపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002.
శాఖా కార్యాలయం : 2వ అంతస్తు, 40-1-129/1, ఆర్‌సిసి భవనం, మహాత్మ గాంధీ రోడ్డు, చంద్రమౌళీపురం, విజయవాడ-520010.

ఏదైతే
దిగువ సంతకందారు ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క ఆధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేదీ నుండి 60 రోజులలోపట దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ దిగువ వివరించిన ఆస్తి దిగువ సంతకందారుడు స్వాధీనపరుచుకొన్నాడు. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్నీ హెచ్చరిండమేమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌కు మొత్తాన్ని చెలించి చేయవలెను.
రుణగ్రహీత జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది.

క్ర. సం	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు/ లోను ఖాతా సంఖ్య	ఆస్తి వివరణ/ స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)	శాఖ పేరు
1.	అంకం రామచంద్రారావు (రుణగ్రహీత), LHGTR00001465100	తూర్పు వెంకయ్య వీధి కంచర్ల వీధి లైబ్రరీ రీడింగ్ రూము ఎదురు చినరావ్పూరు టి.ఎస్.నం.503 ఆర్.ఎస్.నం.696 తెనాలి ఆంధ్రప్రదేశ్-522301. హద్దులు : ఉత్తరం : మున్సిపల్ బజారు, దక్షిణం : గల్లీ బజారు, తూర్పు : మున్సిపల్ బజారు, పడమర : కె.వసంతరావు ఆస్తి/ స్వాధీనతా తేది : 06-నవంబరు-24	10-11-2022 Rs. 50,27,547/-	గుంటూరు -బి
2.	సమ ఉషశ్రీ (రుణగ్రహీత), సమ రామ చంద్రరావు (సహ రుణగ్రహీత), తరుణ్ సాయి సమ (సహ రుణగ్రహీత), విశ్వ తేజ సమ (సహ రుణగ్రహీత), LHVJW00001324226	5-7-23/3 ఆర్.ఎస్.నం.166/4 మున్సిపల్ వార్డు నం.5/2 పైజరు పేట చిట్టినగర్ విద్యాధరపురం విజయవాడ 520001 ఎన్ఎ విజయవాడ-520002 (రిఫ్.ఎల్ఎఎన్ నం.: LHVJW00001324226) హద్దులు : ఉత్తరం : మల్లయ్య ఆస్తి, దక్షిణం : పైజరు పేట రోడ్డు, తూర్పు : ఉమ్మడి మార్గం, పడమర : మల్లయ్య ఆస్తి/ స్వాధీనతా తేది : 06-నవంబరు-2024	09-05-2023 Rs. 30,57,557/-	విజయవాడ -బి

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా రూల్స్ 8 మరియు 9 ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 క్రింద నిబంధనల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరినాక తనఖా ఆస్తులు అమ్మబడును.

తేది: 09 నవంబరు, 2024, ప్రదేశం: తెనాలి, విజయవాడ — **అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**

Chola Enter a better life
చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ కార్యాలయం : "చోలా క్రెస్ట్", సి54 మరియు 55, సూపర్ బి-4, తిరు.వి.క. ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600 032.
శాఖా కార్యాలయం : 9-11-5-ఎ, 1వ అంతస్తు, మహమ్మద్ మొహిద్దీన్ ముంతాజ్ మ్యాన్షన్, అరండల్‌పేట, నరసరావుపేట, గుంటూరు (జిల్లా)-522 601.

రూల్ 8(1) క్రింద స్వాధీనతా నోటీసు

ఏదైతే, దిగువసంతకందారు అయిన **మెసర్స్.చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 ఇందు తదుపరి 'చట్టం'గా పిలువబడును క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9 తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, డిమాండ్ నోటీసు జారీచేసి, రుణగ్రహీతలు, ఎవరి పేర్లయితే కాలం (సి)లో సూచించిన తేదిన దిగువ కాలం (బి) లో పేర్కొన్న పేర్లగల రుణగ్రహీతలకు సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా కాలం (డి)లో గుర్తించిన బకాయి మొత్తాలును దానిపై వడ్డీతోసహా తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. రుణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా ప్రధానంగా రుణగ్రహీతలు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు దాని క్రింద రూపొందించిన రూల్స్ యొక్క రూల్ 9తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమంచిన అధికారాలను వినియోగించుకొని కాలం (ఎఫ్)లో పేర్కొన్న సదరు తేదీలపై ఇందు దిగువ కాలం (ఇ)లో వివరించిన కంపెనీతో తాకట్టుపెట్టబడిన ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు. ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, దిగువ కాలం (ఇ)లో పేర్కొన్న ఆస్తులతో లావాదేవీలు జరుపరాదని మరియు అట్టి లావాదేవీలును కాలం (డి)లో పేర్కొన్న మొత్తాలును వడ్డీ మరియు ఇతర చార్జీలతోపాటు **మెసర్స్ చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** కు చెల్లించుటకులోబడి లావాదేవీలు జరుపుకొనుట ఉంటుంది. రుణగ్రహీతలు జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది. మొత్తం బకాయితో పాటు అన్నీ ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో అమ్మకం నోటీసుకు ముందు చెల్లించవలెను.

క్ర సం. [A]	రుణగ్రహీత పేరు మరియు చిరునామా మరియు రుణ ఖాతా నం. [B]	డిమాండ్ నోటీసు తేది [C]	బకాయి మొత్తం [D]	ఆస్తి వివరాలు [E]	స్వాధీనతా తేది [F]
1	1. కోటేశ్వరరావు కొండెబోయిన, 2. సాయి కొండబోయిన ఇరువురి నివాసం : 1-19-157, బరంపేట, నరసరావుపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522 601. 3. శ్రీ గురు సాయి ఆయుర్వేద్ క్లీనిక్, సి-4/58సి, పాత పోలీసు స్టేషన్ రోడ్డు, నరసరావుపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522 601. (లోన్ ఎకౌంట్ నం. : ML01RAO0000026608)	12-08-2024	12-08-2024 నాటికి రూ. 20,12,957/- మరియు దానిపై వడ్డీ.	గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, నరసరావుపేట ఉపజిల్లా, నరసరావుపేట మున్సిపల్ ఏరియా, సత్తెనపల్లి రోడ్డు తూర్పు వైపు, కోళ్లఫారం (పౌల్ట్రీ ఫారం) ప్రక్కన, బరంపేట, నరసరావుపేట మున్సిపల్ పాత వార్డు నం.1, కొత్త వార్డు నం.2, పాత ఎస్వై.నం.125/సి, టి.ఎస్.నం.1, పాత మూల్యాంకనం నం.13615, ప్రస్తుత మూల్యాంకనం నం.1024017070, పాత డో.నం.1-19-156/1, ప్రస్తుత డో.నం.1-09-206 వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఆ భాగం మరియు పార్సిల్. అంశం నం.1 : సైట్ విస్తీర్ణం 44.22 చ.గ.లు. హద్దులు : ఉత్తరం : రామిశెట్టి సత్యవతి నుండి కొండెబోయిన కోటేశ్వరరావు ద్వారా కొనుగోలు చేసిన ఆస్తి, తూర్పు : మున్సిపల్ బజారు, దక్షిణం : షేక్ సుభాని ఆస్తి, పడమర: రోడ్డు. అంశం నం.2 : సైట్ పరిధి 22.11 చ.గ.లు. హద్దులు : ఉత్తరం : రామిశెట్టి సత్యవతి నుండి కొండెబోయిన అంకారావు ద్వారా కొనుగోలు చేసిన ఆస్తి, తూర్పు : మున్సిపల్ బజారు, దక్షిణం : కొండెబోయిన కోటేశ్వరరావు ఆస్తి, పడమర : సత్తెనపల్లి మార్జిన్ రోడ్డు.	07.11.2024

తేది : 09.11.2024
ప్రదేశం : నరసరావుపేట
సం/- అధీకృత అధికారి
చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ

లాయల్ టెక్స్‌టైల్ మిషన్ల తరలింపుకు 'చెక్'

- అడ్డుకున్న సిఐటియు కార్మికులు

ప్రజాశక్తి - నాయుడుపేట (తిరుపతి జిల్లా)

తిరుపతి జిల్లా నాయుడుపేట మేనకూరు సెజ్ లోని లాయల్ టెక్స్టైల్స్ యాజమాన్యం కంపెనీలోని మిషన్లు, వస్తువులను కంపెనీ యాజమాన్యం ఎవరికీ తెలియకుండా వాహనంలో తరలిస్తుండగా సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు అడ్డుకున్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి శివకవి.ముకుంద మాట్లాడుతూ లాయల్ టెక్స్టైల్స్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు ఇవ్వాల్సిన చట్టపరమైన రాయితీలు ఇవ్వకుండా మూడు నెలల నుండి చర్చల పేరుతో వాయిదాలు వేస్తున్నారని, శుక్రవారం ఉన్నపళంగా లాయల్ కంపెనీ లో ఉన్న యంత్రాలను మిషన్లు తరలిస్తున్నారని తెలుసుకొని వెంటనే ఆగ్రహంతో కార్మికులు లాయల్ టెక్స్టైల్ గేట్లు వద్దకు వెళ్లి గేట్లను మూసివేసి లోపల ఉన్న వారిని బయటకు రానివ్వకుండా బయట ఉన్న వారిని లోపలికి పోనివ్వకుండా అడ్డుకున్నారు. దాంతో ఏమి చేయలేక ఆ కంపెనీ జిఎం సిబ్బంది వెనక్కు తిరిగి వెళ్లారు. తమకు రావాల్సిన చట్టపరమైన రాయితీలు ఇచ్చిన తర్వాతే లోపల ఉన్న వస్తువులు ఎత్తుకుపోవాలని, లాయల్ యాజమాన్య మొండి వైఖరి నశించాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రత్నమ్మ, దీప, శివ, సుమతి, మణి, లావణ్య, వాణి, కష్ణవేణి, బుజ్జమ్మ పాల్గొన్నారు.

తిరుపతిపై కెఎ పాల్ పిటిషన్ కొట్టివేత

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దేశంలోని పవిత్ర ఆలయాలు ఉన్న కేధారినాథ్, పూరీ, రామేశ్వరం, ఇతర పుణ్యక్షేత్రాలను ప్రత్యేక రాష్ట్రాలుగా చేయమంటారా? అని సర్వోన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. అలా చూస్తే... నాలుగు పవిత్ర ఆలయాలు ఉన్న మహారాష్ట్రను నాలుగు రాష్ట్రాలుగా చేయాల్సి వస్తుందని అభిప్రాయపడింది. తిరుమల తిరుపతిని కేంద్ర పాలిత ప్రాంతం, టిటిడికి స్వయం ప్రతిపత్తి హోదా కల్పించాలని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు కెఎ పాల్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను శుక్రవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బిఆర్ గవాయి, జస్టిస్ కెవి విశ్వనాథన్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా కెఎ పాల్ స్వయంగా తన పిటిషన్‌పై వాదనలు వినిపించారు. 746 మంది కాథలిక్స్ కోసం వాటికన్ సిటీ ఏర్పాటు చేసినప్పుడు, 30 లక్షల మంది భక్తులు ఉన్న తిరుపతి సిటీని ఎందుకు కేంద్ర పాలిత ప్రాంతంగా ఏర్పాటు చేయలేమని ప్రశ్నించారు. ఇది ప్రాథమిక, మానవ హక్కుల ఉల్లంఘన అన్నారు. ఈ వాదనలపై స్పందించిన ధర్మాసనం.. పిటిషన్‌ను డిస్మిస్ చేస్తున్నట్లు స్పష్టం చేసింది.

ACRE MAKING ASSETS WORK
ఎసెట్స్ కేర్ అండ్ కన్‌స్ట్రక్షన్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్
కార్పొరేట్ కార్యాలయం: యూనిట్ నం. 502, సి వింగ్, వన్ బికెసి, ప్లాట్ నం. సి-66, జి-బ్లాక్ బాంద్రా కుర్లా కాంప్లెక్స్, ముంబయి - **400051.**
టెలిఫోన్: **022-68643101.**
రిజిస్టర్డు కార్యాలయం: 14వ అంతస్తు, ఇఆర్ఓఎస్ కార్పొరేట్ టవర్, నెహ్రూ ప్లేస్, న్యూఢిల్లీ-**110019.**
ఈ-మెయిల్ : acre.arc@acreindia.in I వెబ్‌సైట్ : www.acreindia.in I **CIN :** U65993DL2002PLC115769

అనుబంధం **IV-A**
స్థిరాస్తి విక్రయం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు 9(1)కి ప్రతిబంధంతో కలిపి చదవవలసిన ఆర్థిక అస్తుల సెక్యూరిటైజేషన్ మరియు పునర్నిర్మాణం మరియు సెక్యూరిటి ఇంటరెస్ట్ చట్టం, 2002 అమలు కింద స్థిరాస్తుల విక్రయం కొరకు ఈ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా ప్రజానీకానికి సాధారణంగామరియు రుణగ్రహీత(ల)కు మరియు గ్యారంటార్(ల)కు ప్రత్యేకంగా తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కి తనఖాపెట్టిన/చార్జ్‌చేసిన, ఎసెట్స్ కేర్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఎంటర్‌ప్రైజ్ లిమిటెడ్ **[CIN : U65993DL2002PLC115769]** (''సెక్యూర్డ్ క్రెడిటార్''), సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి **భౌతిక స్వాధీనం** చేసుకున్న ఈ కిందవివరించినస్థిరాస్తిని, **సూపర్‌విజ్ ప్రొఫెషనల్స్ ప్రైవేట్ లిమిటెడ్, మామిడి ఎవిఎన్‌వివి గుప్తా అలియాస్ మామిడి ఆది వెంకట నాగ వీరాంజనేయ గుప్తా మరియు మామిడి లక్ష్మీ వెంకట నాగ దమయంతి** నుంచి సెక్యూర్డ్ క్రెడిటార్‌కి బకాయివున్న ఉన్న లీగల్ ఖర్చులు మరియు ఇతర చార్జీలతో పాటు **05.11.2024** నుంచి రుణ ఒప్పంద నిబంధనలతో ప్రకారం వర్తించే భవిష్యత్తు వడ్డీతో కలిపి అసలు, బకాయిలను (ప్రాప్తించిన ఆలస్య చార్జీలతో సహా) మరియు **04.11.2024** వరకు అయిన వడ్డీని రుణ ఖాతా నం. **S007OXXI-02** (గతంలో రుణ ఖాతా నం. **HLLAHYM00408593** (''పాత రుణ ఖాతా'') కింద బాకీవున్న **రూ. 13,15,53,722/-** (పదమూడు కోట్ల పదిహేను లక్షల యాభై మూడు వేల ఏడు వందల ఇరవై రెండు రూపాయలు మాత్రమే) మొత్తాన్ని రికవరి చేసేందుకు **''ఎక్కడ ఉన్నది అక్కడ'', ''ఏది ఉంటే అది''** మరియు **''అక్కడ ఉన్నదేదైనా''** ప్రాతిపదికన **28.11.2024**న **04.00** పి.ఎం నుంచి **05.00** పి.ఎం గంటల మధ్య విక్రయించబడును.

స్థిరాస్తితో సహా, అన్ని హక్కులు, టైటిల్స్, ఇంటరెస్ట్‌లు, అంతర్లీనంగా ఉన్న సెక్యూరిటిలు, తాకట్లు మరియు/లేదా గ్యారంటీలతో పాటు **HLLAHYM00408593** నం. గల పాత లోన్ అకౌంట్‌ని, ఎసైన్‌మెంట్ ఒప్పందం తేదీ **31.12.2021** ద్వారా ఇండియాబుల్స్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కం. లిమిటెడ్‌కి (''ఐఎఆర్‌సిఎల్'') ఇండియాబుల్స్ కమర్షియల్ క్రెడిట్ లిమిటెడ్ (''ఐసిసిఎల్'') కేటాయించింది, మరియు దీనికి ఐఎఆర్‌సిఎల్ కొత్త నంబరు కేటాయించింది. ఈ కొత్త లోన్ అకౌంట్ నం. **S007OXXI-02.** సదరు లోన్ అకౌంట్‌ని ఎసైన్‌మెంట్ ఒప్పందం తేదీ **29.06.2022** ద్వారా, ఎసిఆర్‌ఇ-**102**-ట్రస్ట్ యొక్క ట్రస్టీగా చర్య తీసుకుంటూ సెక్యూర్డ్ క్రెడిటార్ పేరుతో ఐఎఆర్‌సిఎల్ కేటాయించింది.

సదరు స్థిరాస్తి వేలానికిరిజర్వు ధర రూ. **8,00,00,000/-** (ఎనిమిది కోట్ల రూపాయలు మాత్రమే) మరియు ధరావతు సొమ్ము (''ఇఎండి'') రూ. **80,00,000/-** (ఎనభై లక్షల రూపాయలు మాత్రమే) అంటే రిజర్వు ధరలో 10%కి సమానం.

స్థిరాస్తి/స్థిరాస్తుల వివరాలు

ఐటమ్ నం. 1 రిజిస్టర్డు సేల్ డీడ్ నంబరు 2869/2005 కింద కవర్ చేయబడింది
ఆర్ఎస్ నంబరు 198/3 పటమట, ఎల్‌పి నంబరు 50/81లోని ప్లాట్ నంబరు 14, పటమట, విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్, పటమట సబ్ రిజిస్ట్రీ, విజయవాడ డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, కృష్ణా జిల్లా, విజయవాడ-520010, ఆంధ్రప్రదేశ్ చిరునామాలో ఉన్న ఈజ్‌మెంట్ హక్కులన్నిటితో 517 చదరపు గజాలు లేదా 432.27 చదరపుమీటర్ల విస్తీర్ణం గల నివాస సైట్ మరియు దీనికి హద్దులు ఇలా ఉన్నాయి:-
తూర్పు : 40 అడుగుల వెడల్పు గల మున్సిపల్ వారు రోడ్ — పశ్చిమం : కోనేరు రామారావు మరియు ఇతరుల ఇళ్ళ సరిహద్దు
దక్షిణం : మామిడి ఆది వెంకట నాగ వీరాంజనేయ గుప్తా గారి స్థిరాస్తి — ఉత్తరం : సజ్జా శ్రీలక్ష్మీ మరియు లంకే లక్ష్మమ్మ భవనాల సరిహద్దు

ఐటమ్ నం. 2 రిజిస్టర్డు సేల్ డీడ్ నంబరు 2754/2005 కింద కవర్ చేయబడింది
ఆర్ఎస్ నంబరు 198/3 పటమట, ప్లాట్ నంబరు 15, పటమట, విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్, పటమట సబ్ రిజిస్ట్రీ, విజయవాడ డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, కృష్ణా జిల్లా, విజయవాడ-520010, ఆంధ్రప్రదేశ్ చిరునామాలో ఉన్న ఈజ్‌మెంట్ హక్కులన్నిటితో 517 చదరపు గజాలు లేదా 432.26 చదరపుమీటర్ల విస్తీర్ణం గల నివాస సైట్ మరియు దీనికి హద్దులు ఇలా ఉన్నాయి:-
తూర్పు : 40 అడుగుల వెడల్పు గల మున్సిపల్ వారు రోడ్ — పశ్చిమం : ఎ.పి.ఎస్.ఆర్.టి.సి కాలనీ
దక్షిణం : చిట్టిబాబు మరియు ఉద్దగిరి నక్షత్రమ్మ యొక్క స్థిరాస్తులు — ఉత్తరం : ఎ. వెంకట్‌రావు స్థిరాస్తి
(ఐటమ్ నం. 1 మరియు ఐటమ్ నం. 2 అనుకొనివున్న బిట్స్. దీనిలో ప్రస్తుత టైటిల్ హోల్డర్ ఆర్‌సిసి రూఫ్‌డ్ గ్రౌండ్ మరియు 1వ మరియు 2వ మరియు 3వ నివాస భవనం నిర్మించారు.)

విక్రయం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, దయచేసి సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన లింకు www.acreindia.in చూడండి. సంప్రదించవలసిన నం. : 0124-6910910, +91 7065451024; ఈ-మెయిల్ ఐడి : auctionhelpline@sammaancapital.com. బిడ్డింగ్ కోసం, www.auctionfocus.inకి లాగాన్ అవ్వండి.

సంతకం చేసినవారు
అధీకృత అధికారి
ఎసెట్స్ కేర్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఎంటర్‌ప్రైజ్ లిమిటెడ్
ఎసిఆర్‌ఇ-102-ట్రస్టు యొక్క ట్రస్టీ

తేదీ : 07.11.2024
స్థలం: విజయవాడ

''ఏ ఫిర్యాదుకైనా మీరు శ్రీ మహమ్మద్ షరీఫ్ మాలిక్, గ్రీవెన్స్ రెడ్రెసల్ ఆఫీసర్, ఫోన్ నం. **011-66115609**, ఈ-మెయిల్ **complaint@acreindia.in**లో సంప్రదించవచ్చు. సంస్థ లోపల గ్రీవెన్స్ రెడ్రెసల్ మెకానిజంపై సవివరమైన పాలసీకి **https://www.acreindia.in/compliance** లో యాక్సెస్ పొందవచ్చు.''

Chola Enter a better life
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీసు : చోలా క్రెస్ట్, సి-54 & 55, సూపర్ బి-4, తిరు వి కా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600 032.
బ్రాంచ్ ఆఫీస్ : డోర్ నెం.59-14-2ఏ, 1వ అంతస్తు, శాంతి ప్లాజా, గాయత్రి నగర్, విజయవాడ-520 008.
సంప్రదించు నెంబర్ : శ్రీ చైతన్య కుమార్ పగడాల, మొబైల్ నెం. 9849884445, శ్రీ మహమ్మద్ రహీస్-ఫోన్ నెం.8124000030/6374845616.

స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) నియమంతో చదవగల సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి సాధారణంగా మరియు ప్రత్యేకంగా రుణగ్రహీతకు/సహ-రుణగ్రహీతకు/తనఖాదారులకు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్ దిగువ పేర్కొన్న తనఖాపెట్టబడిన స్థిరాస్తులను **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి **భౌతికంగా స్వాధీనంలోకి** తీసుకున్నారు. అవి ఇకమీదట **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**గా పేర్కొనబడను. సెక్యూర్డ్ ఆస్తులను **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలాగే"** మరియు **"ఏదైతో ఎలా ఉందో అలాగే"** ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా విక్రయించబడును. ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా బహిరంగ ఇ-వేలాన్ని వెబ్‌సైట్ : **http://bankauctions.in** ద్వారా నిర్వహించబడును.

క్ర సం.	ఖాతా నెం.మరియు రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, తనఖాతారుల పేరు	సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం	ఆస్తి / ఆస్తుల యొక్క వివరణ	రిజర్వు ధర / ధరావత్తు / వేలం పెంపుదల మొత్తం
1	రుణ ఖాతా నెం.లు : **X0HEGUN00002194857** **1) శంకరరావు అవుల, 2) రేవతి లత అవుల**, ఇరువురి నివాసం: డోర్ నెం.3-29-203, 2వ అంతస్తు, కృష్ణానగర్, గుంటూరు-522006. ఇక్కడ కుడా: **1)శంకర రావు అవుల, 2) రేవతిలత అవుల**, ఇరువురి నివాసం: డోర్ నెం.3-29-206/ఏ, గ్రౌండ్ ఫ్లోర్, పి.ఆర్.జి.హౌస్, కృష్ణా నగర్, గుంటూరు-522006. **3) శర్మ సర్వీస్ స్టేషన్,** డోర్‌నెం.4-741, ఎన్‌హెచ్-5, మెయిన్ రోడ్, పెద్దకాకాని, పాత గుంటూరు, గుంటూరు-522509. **4) యం.ఎల్.వెంకట సారథి అవుల, 5) వెంకటేశ్వర్లు అవుల, 6) బాల గురువమ్మ అవుల, 7) అంజలి అవుల**, అందరి నివాసం: డోర్ నెం.15-9-87, వినోభా నగర్, పాత గుంటూరు, గుంటూరు-522 001.	18-06-2019 & 15.06.2029 నాటికి రూ. 2,45,42,619.75	**ఆస్తి-1 :** పాత గుంటూరు నగరం, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గుంటూరు సబ్-రిజిస్ట్రార్, గుంటూరు జిల్లా లోని ప్రస్తుతం యుఎల్‌సి సబ్ డివిజన్ డోర్ నెం.459/బి1 ప్రకారం డోర్ నెం.459/బి లోని 208.88 చ.గ.ల విస్తీర్ణపు స్థలం. **ఆస్తి-2 :** 5వ లేన్, వినోభా నగర్, గుంటూరునగరం,గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గుంటూరు సబ్-రిజిస్ట్రార్, గుంటూరు జిల్లా లోని ప్రస్తుతం యుఎల్‌సి సబ్-డివిజన్ డోర్ నెం.459/బి1 ప్రకారం డోర్ నెం.459/బి లోని 203.8చ.గ.ల విస్తీర్ణపు స్థలం. **ఆస్తి-3 :** నివాసిత ఆర్‌సిసి ఇంటి నెం.15-9-87, 5వ లేన్, సర్వే నెం.459/బి, సబ్ డివిజన్ సర్వే నెం.459/బి1 ప్రకారం వినోభా నగర్, పాత గుంటూరులోని 182.85 చ.గ.ల విస్తీర్ణపు స్థలం. **సరిహద్దులు : తూర్పు :** శ్రీ యనమండల కోటేశ్వరరావుకు చెందిన స్థలం, **పడమర :** శ్రీ పెద సీతారెడ్డికి చెందిన స్థలం, **ఉత్తరం :** శ్రీ అవుల వెంకటేశ్వర్లుకు చెందిన స్థలం, **దక్షిణం :** 10 వెడల్పాటి రోడ్డు.	Rs.75,00,000/- Rs.7,50,000/- Rs.1,00,000/-

ఇ-వేలం తేదీ మరియు సమయం : 28-11-2024న ఉ. 11.00 గం.ల నుండి మ.1.00 గం.ల వరకు (3 నిమిషాల చొప్పున అపరిమిత పొడగింపులతో)
ఇఎండి సమర్పణకు చివరి తేది : 27-11-2024 (సా. 5.30 గం.ల వరకు); తనిఖీచేయు తేదీ : 25-11-2024 (ఉ. 11-00 గం.ల నుంచి మ. 1-00 గం.ల వరకు)

1) ఔత్సాహిక పాల్గొనదారులు/బిడ్డరుదారులను వెబ్‌సైట్: https://bankauctions.in/ & https://cholamandalam.com/news/auction-notices ను సందర్శించాలని సలహా ఇవ్వడమైనది. ఇ-వేలానికి సంబంధించిన వివరాలు, సహాయం, విధానం మరియు ఆన్‌లైన్ ట్రైనింగ్‌కు ఔత్సాహిక బిడ్డరుదారులు వీరిని సంప్రదించవచ్చు : **శ్రీ ముహమ్మద్ రహీస్-8124000030 / 6374845616, మెసర్స్ 4 క్లోజర్ : రేఖా, ఫోన్ నెం. 8142000062, ఇ-మెయిల్ : CholaAuctionLAP@chola.murugappa.com** లో సంప్రదించాలి.
2) ఇ-వేలంలో పాల్గొనే క్రమానికి నియమ నిబంధనల తదుపరి వివరాలకు దయచేసి వెబ్‌సైట్‌ను దర్శించండి: https://bankauctions.in/ & https://cholamandalam.com/news/auction-notices
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్, 2002లోని రూల్ 9(1) ప్రకారం చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకపు ప్రకటనగా కూడా దీనిని పరిగణించబడును.

తేది : 09-11-2024, ప్రదేశం : గుంటూరు — సం/- అధీకృత అధికారి, మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

Chola Enter a better life
చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ కార్యాలయం : చోల క్రెస్ట్, సి54 & 55, సూపర్ బి-4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గ్యూండీ, చెన్నై-600 032, తమిళనాడు.

ఇ-వేలం అమ్మకం ప్రకటన (ఇ-బిడ్డింగ్ ద్వారా మాత్రమే అమ్మకం)

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) మరియు 9(1) క్రింద జారీచేయబడిన హామీచూపిన స్థిరాస్తుల అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా **సర్వజనులకు** మరియు ప్రత్యేకించి **కాలం (ఎ)** లో పేర్కొన్న రుణగ్రహీతలు & హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, **కాలం (సి)**లో వివరించిన, దిగువ వివరించిన స్థిరాస్తులు, సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టుపెట్టబడినవి / చార్జ్ చేయబడినవి, మరియు సెక్యూర్డ్ క్రెడిటర్ **చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్& ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క **అధీకృత అధికారి** చేత **కాలం (డి)**లో వివరించినట్లు **నిర్మాణాత్మక స్వాధీనంచేసుకున్నారు.** మరియు దిగువ పేర్కొన్న వివరాల ప్రకారం **"ఎక్కడ ఏది, ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే ఉంటుంది"** ప్రాతిపదికన విక్రయించబడుతుంది. ఇందుమూలంగా రుణగ్రహీత / తాకట్టుదారులు / చట్టబద్ధ వారసులు, సదరు రుణగ్రహీతలు / తాకట్టుదారులు (మరణించినవారి) వారి చట్టబద్ధ ప్రతినిధులు **(తెలిసిన లేదా తెలియని)**, ఎగ్జిక్యూటర్స్, అడ్మినిస్ట్రేటర్స్, సక్సెసర్స్ మరియు అస్సైన్స్ ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9(1) క్రింద **కాలం (ఎ)**లో గుర్తించబడినవి.
అమ్మకపు వివరణాత్మక నియమాలు & షరతులు కొరకు, **చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క వెబ్‌సైట్ అనగా., **https://www.cholamandalam.com and www.auctionfocus.in** లో ఇవ్వబడిన లింకును పరిశీలించవచ్చును.

క్ర సం.	[A] రుణ ఖాతా నంబరు / రుణగ్రహీతలు / తాకట్టుదారులు / హామీదారుల పేర్లు	[B] రికవరీచేయాల్సిన బకాయి మొత్తాలు (సెక్యూర్డ్ డెట్స్)	[C] స్థిరాస్తి / సెక్యూర్డ్ అసెట్ వివరణ	[D] స్వాధీనత విధానం	[E & F] రిజర్వు ధర (రూ.లలో) / ధరావత్తు (రూ.లలో)	[G] వేలం తేది & సమయం
1.	రుణ ఖాతా నం. : హెచ్ఎల్01విజెఐ000063013. **1. శ్రీ /శ్రీమతి పేకెటి భరత్ కృష్ణ రెడ్డి, 2. శ్రీ / శ్రీమతి సునిత పెకెటి, ఇరువురి నివాస చిరునామా:** 4-88, కాజా, కృష్ణ జిల్లా, మెయిన్ రోడ్, ఘంటశాల-521 159; **మరియు :** ఆర్.ఎస్.నం.219/7, 220/5, 220/6, 222/1, 222/4 & 245/3 / ఫ్లాట్ నం.313 (టి-బ్లాక్ నం.7, చలపల్లి గ్రామపంచాయతి, చలపల్లి మండలం, పద్మావతి హాస్పిటల్ దగ్గర, చలపల్లి-521126.	రూ. 29,28,394/- (రూపాయలు ఇరువై తొమ్మిది లక్షల ఇరువై ఎనిమిది వేల మూడు వందల తొంబై నాలుగు మాత్రమే)	కృష్ణా జిల్లా, ఎస్ ఆర్ ఓ చల్లపల్లి, చల్లపల్లి మండలం, చల్లపల్లి గ్రామం & గ్రామపంచాయతి, చల్లపల్లి ఆర్.ఎస్.నం.219/7, 220/5, 220/6, 222/1, 222/4, 245/3 లో, పాత బ్లాక్ నం.5, కొత్త బ్లాక్ నం.7 లోగల ఈజిమెంట్ & దానికి అనుబంధ ఫిక్చర్స్ అన్నింటితో స్టిల్ స్లాబ్ లెవెల్, స్టిల్ట్ ఫ్లోర్ ఆర్‌సిసి రూఫ్‌లో 100 చ.అ.ల కార్ మరియు స్కూటర్ పార్కింగ్ మరియు 1266 చ.అ.ల (ఉమ్మడి & కార్ పార్కింగ్) యొక్క ప్లింత్ ఏరియాతో **"సన్ ఫ్లవర్ స్పెండర్ సిటీ"** పేరు & స్టైల్‌లో నిర్మించబడిన అపార్టుమెంట్‌తోపాటు పూర్తి ఎక.3.72 సెంట్లు లేదా 17384.30 చ.గ.లకుగాను 55 చ.గ.లు లేదా 45.98 చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని & సూచించజాలని ఉమ్మడి భాగం మొత్తం. **సరిహద్దులు : తూర్పు:** వరద ప్రభాకర్ రావు మరియు ఇతరుల ల్యాండ్ వైపు ఈ ఆస్తి యొక్క ప్రహరీగోడ మరియు 40 అ.ల వెడల్పు రోడ్డు; **దక్షిణం :** బొందలపాటి వెంకట రాజ్యలక్ష్మి & ఇతరుల ల్యాండ్ వైపు ఈ ఆస్తి యొక్క ప్రహరీగోడ; **పడమర :** వెంకలగడ్డ రాఘవులు, కామిశెట్టి ఆంజనేయులు తండ్రి చలపతి రావు మరియు బొందలపాటి వెంకట రాజ్యలక్ష్మి & ఇతరుల యొక్క ల్యాండ్ వైపు ఈ ఆస్తి ప్రహరీగోడ; **ఉత్తరం :** ఘంట ఝాన్సీ లక్ష్మి మరియు సన్ ఫ్లవర్ కాలనీ రోడ్ ల్యాండ్, బాతుల రత్తయ్య & మేక రజని ల్యాండ్ వైపు ఈ ఆస్తి యొక్క ప్రహరీగోడ. **బి-షెడ్యూలు :** 1266 చ.అ. (ఉమ్మడి & కార్ పార్కింగ్) ప్లింత్ ఏరియాతో **"సన్ ఫ్లవర్ స్పెండర్ సిటీ"**లో ఎ-బ్లాక్, 2వ అంతస్తు, ఫ్లాట్ నం.313. **సరిహద్దులు : తూర్పు :** ఓపెన్ టు స్కై; **దక్షిణం :** లిఫ్ట్ & ఓపెన్ టు స్కై; **పడమర :** ఉమ్మడి కారిడార్; **ఉత్తరం :** ఓపెన్ టు స్కై, అన్ని ఈజిమెంట్ హక్కులతో.	నిర్మాణాత్మకం	రూ. 14,70,000/- (రూ. పద్నాలుగు లక్షల డెబ్బై వేలు మాత్రమే) / రూ. 1,47,000/- (రూ. ఒక లక్ష నలభై ఏడు వేలు మాత్రమే)	27.11.2024 మ॥ 02.00 గం.ల నుండి సా॥ 04.00 గం.ల వరకు (టెండరు పత్రం యొక్క నియమాలలో ప్రతి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో)
2.	రుణ ఖాతా నం: హెచ్ఎల్03జియుటి 000011797. **1. శ్రీ / శ్రీమతి రాంబాబు విశ్వనాథుని, 2. శ్రీ /శ్రీమతి విశ్వనాథుని వెంకటేశ్వరమ్మ, 3. శ్రీ / శ్రీమతి జగదీష్ కన్నన్, అందరి నివాసం :** డోర్ నం.1-255, సంపత్ బాబూ కాలనీ, ఆర్.కె. రెసిడెన్సీ, చెరుకపల్లి, ఆం.ప్ర.-522 309; **మరియు:** అభయ సాయి అపార్టుమెంట్, మొదటి అంతస్తు, ఫ్లాట్ నం.203, ఆర్‌సి కాలేజి దగ్గర, బేతపూడి గ్రామం, పంచాయత్ రేపల్లె మండలం, గుంటూరు, శ్యామల నగర్, 2వ లేన్, రేపల్లె, ఆం.ప్ర.-522 265.	రూ. 35,39,185/- (రూపాయలు ముప్పై ఐదు లక్షల ముప్పై తొమ్మిది వేల నూటా ఎనభై ఐదు మాత్రమే)	గుంటూరు జిల్లా, రేపల్లె సబ్-డిస్ట్రిక్ట్, రేపల్లె మండలం, బేతపూడి గ్రామ పంచాయతి ఏరియా, **ఐటెం నం.1 :** అభయ సాయి అపార్టుమెంట్ ఖాళీ సైటు పేరు ద్వారా దానిపై అపార్టుమెంట్‌తో 798.6 చ.గ.ల విస్తీర్ణంతో డోర్ నం.7-173 దగ్గరలో బేతంపూడి గ్రామం డోర్ నం.338/9, 11 నుండి 16. **సరిహద్దులు : తూర్పు:** విచారపు నాగమయిచే వదిలిన 12 అ.ల వెడల్పు రోడ్డు-160'.7"; **దక్షిణం:** జె.ఎల్.బి. రోడ్-45'.0"; **పడమర:** మునగాల పాపయ్య & ఇతరులకు చెందిన సైటు-161'.0"; **ఉత్తరం:** గోగినేని సుధాకర్ రావు కు చెందిన సైటు-42'.6"; పై సరిహద్దుల్లో సైటు యొక్క **పూర్తి విస్తీర్ణం** 798-6 చ.గ.లు లేదా 670.82 చ.మీ.లలో విడదీయలేని & సూచించజాలని 1/16వ భాగం. **ఐటెం నం.2 :** పై సదరు ఐటెం నం.1 పరిధిలో అభయ సాయి అపార్టుమెంట్ యొక్క మొదటి అంస్తు లోని ఫ్లాట్ నం.203. **సరిహద్దులు : తూర్పు :** 4 అ.ల వెడల్పు ఉమ్మడి కారిడార్; **దక్షిణం :** ఓపెన్ టు స్కై; **పడమర:** ఓపెన్ టు స్కై; **ఉత్తరం :** ఓపెన్ టు స్కై, అన్ని ఫిక్చర్స్ & ఫిటింగ్స్‌తో అభయ సాయి అపార్టుమెంట్ యొక్క మొదటి అంతస్తు వద్ద ఫ్లాట్ నం.203తోపాటు బాల్కనీ & కార్ పార్కింగ్ మరియు మొ॥వాటితోపాటు 1130 చ.అ.ల ప్లింత్ ఏరియా.	నిర్మాణాత్మకం	రూ. 15,00,000/- (రూ. పదిహేను లక్షలు మాత్రమే) / రూ. 1,50,000/- (రూ. ఒక లక్ష యాభై వేలు మాత్రమే)	

1. పరిశీలన తేది & సమయం : 25.11.2024 ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల మధ్య. — **2. కనీస బిడ్ పెంపుదల మొత్తాలు : రూ. 10,000/-**
3. బిడ్ / ధరావత్తు సమర్పించుటకు / పాల్గొనుట కొరకు అభ్యర్ధన లేఖకు చివరి తేది : 26.11.2024న సా॥ 05.00 గం.లుకు ముందు.

చెల్లించు మరియు / లేదా దానిపై రియలైజేషన్ తేదీ వరకు ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులు, వెచ్చించిన చార్జీలుతో రుణ ఒప్పందం యొక్క నియమాలలో వర్తించబడినట్లుగా తదుపరి వడ్డీతోసహా.
ఆస్తి పరిశీలనకు సంబంధించిన ఏదేని సహాయం కొరకు లేదా బిడ్ పత్రం పొందుట కొరకు మరియు ఏదేని ఇతర సందేహాల కొరకు, దయచేసి **చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధికారులు **శ్రీ పరిమి శ్రీధర్,** అతని మొబైల్ నం. **7337482233,** ఇ-మెయిల్ ఐడి : **Parimisv@chola.murugappa.com (ఆస్తి నం.1 కొరకు) శ్రీ రాజోలు సాయి కిషోర్,** అతని మొబైల్ నం. **9603972369,** ఇ-మెయిల్ ఐడి : **rajolusai@chola.murugappa.com (ఆస్తి నం.2 కొరకు) / శ్రీ మహ్మద్ అబ్దుల్ ఖవి** మొబైల్ నం. **7305990872**తో సంప్రదిస్తూ ఉండండి. **చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి** కి సమాచారం ఉన్నంతవరకు మరియు వారికి తెలిసినంత వరకు పై స్థిరాస్తులు / సెక్యూర్డ్ అసెట్స్‌పై రుణభారాలు ఏవీ లేవు.

తేది : 08.11.2024,
ప్రదేశం : కృష్ణా / గుంటూరు, ఆం.ప్ర.
సం/- అధీకృత అధికారి,
చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున

సంపాదకీయం

ప్రజాస్వామ్యంపై దాడి

జమ్ము కాశ్మీర్‌కు ప్రత్యేక హోదాను పునరుద్ధరించాలని కేంద్రాన్ని కోరుతూ అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం బుధవారం తీర్మానాన్ని ప్రతిపాదించిన సమయంలో సభలో బిజెపి ఎంఎల్‌ఎలు వ్యవహరించిన తీరుపై యావత్ దేశం ముక్కుమీద వేలు వేసుకుంది. సభలో చర్చకు ఆస్కారం లేకుండా రణరంగం సృష్టించడం ద్వారా కాశ్మీర్ ప్రజల ఎడల తన వ్యతిరేక సంకుచిత వైఖరిని బిజెపి మరోసారి బయట పెట్టుకుంది. తీర్మానం మెజార్టీ సభ్యుల మద్దతుతో ఆమోదం పొందాక కూడా వరుసగా రెండు దినాలపాటు గలాభా చేసి సభను నడవనీయకపోవడం బట్టి బిజెపికి ప్రజాస్వామ్యమన్నా, చట్ట సభలన్నా కించిత్తు గౌరవం లేదని అర్థమైంది. తాము గెలిస్తే జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక హోదా కోసం శాసనసభలో తీర్మానం చేస్తామని అసెంబ్లీ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సి) హామీ ఇచ్చింది. ఆ పార్టీ నేతృత్వంలోని కూటమి ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. చెప్పినట్లుగానే తీర్మానం ప్రవేశపెట్టింది. సభలో చర్చ చేయడం తన వైఖరిని చెప్పడం వేరు, అసలు తీర్మానమే వద్దనడం వేరు. ప్రజల చేత ఎన్నికైన ప్రభుత్వాన్ని అసలు తీర్మానం పెట్టడానికే కుదరదని బిజెపి సభ్యులు అడ్డుకోవడం చట్ట సభలను, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే.

జమ్ము కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పిస్తూ రాజ్యాంగంలో 370 ఆర్టికల్ పొందుపర్చబడింది. భారత యూనియన్‌లో కాశ్మీర్ రాజ్యం విలీనానికి సబంధించిన ఒకానొక చారిత్రక సందర్భంలో ఇది జరిగింది. పరస్పర అంగీకారంతో అక్కడి ప్రజలకు రాజ్యాంగబద్ధ గ్యారంటీ ఇవ్వబడింది. తాము 370 ఆర్టికల్‌ను తొలగిస్తామని ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి కొన్ని దశాబ్దాలపాటు రాజకీయాలకు వాడుకున్నాయి. ఇంకా వాడుకుంటూనే ఉన్నాయి. కేంద్రంలో రెండవ తడవ 2019లో బిజెపి అధికారంలోకి రాగానే ఏకపక్షంగా 370 ఆర్టికల్‌ను, అందుకనుగుణమైన 35-ఎను తొలగించింది. ఒక రాష్ట్రంగా ఉన్న జమ్ము కాశ్మీర్‌ను జమ్మూకాశ్మీర్, లడఖ్ అనే రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించింది. 370 ఆర్టికల్ ద్వారా జమ్ము కాశ్మీర్‌కు లభించిన ప్రత్యేక హోదాను పునరుద్ధరించాలని, దానిపై రాష్ట్రంలోని ప్రజా ప్రతినిధులందరితో సంప్రదించాలని కేంద్రాన్ని అసెంబ్లీ ద్వారా కోరడం బిజెపికి నేరంగా కనిపించింది. ఏ రాష్ట్రాన్నైనా విభజించాలంటే ఆ రాష్ట్ర అసెంబ్లీ అభిప్రాయం తప్పనిసరిగా తీసుకోవాలని రాజ్యాంగం చెబుతోంది. ముందస్తు పథకం ప్రకారమే ఆ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించి, గవర్నర్‌తో నివేదిక తెప్పించుకొని మరీ జమ్ము కాశ్మీర్‌ను బిజెపి విభజించింది. ఈ చర్యపై అసెంబ్లీ తీర్మానంలో ఆందోళన వ్యక్తం చేయడం బిజెపి దృష్టిలో మహాపరాధమట.

ఆది నుంచీ జమ్ము కాశ్మీర్‌ను, అక్కడి ప్రజలను ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి విద్వేష రాజకీయాలకే వాడుకుంటున్నాయి. కేంద్రంలో బిజెపి జమానాలో జమ్ము కాశ్మీర్ అసెంబ్లీకి దశాబ్దంపాటు ఎన్నికల్లేవు. 2014 నవంబర్-డిసెంబర్‌లో జరిగిన ఎన్నికల అనంతరం బిజెపి మద్దతుతో పిడిపి నేత ముఫ్తి మహ్మద్ సయీద్ సిఎం అయ్యారు. 2016లో ఆయన మరణం తర్వాత తిరిగి బిజెపి మద్దతుతో పిడిపి నేత మెహబూబా ముఫ్తి సిఎం అయ్యారు. 2018 నవంబర్‌లో మెహబూబా సర్కారుకు బిజెపి మద్దతు ఉపసంహరించింది. అప్పటి నుంచి నిరవధికంగా రాష్ట్రపతి పాలన కొనసాగింది. 2019లో, రాష్ట్ర విభజన తర్వాత 2024లో రెండు తడవలు లోక్‌సభ ఎన్నికలు నిర్వహించిన బిజెపి సర్కార్, అసెంబ్లీ ఎన్నికలను మాత్రం కావాలనే ఆపించింది. 370 ఆర్టికల్ రద్దు చేశాక నెలల పర్యంతం భద్రతా బలగాల పహారాలో విపక్ష నేతల అక్రమ నిర్బంధాలతో, పౌర హక్కుల హననం సాగింది. పత్రికా స్వేచ్ఛ మృగ్యమైంది. ఇంటర్నెట్ బంద్ అయింది. ఈ కాలంలో బిజెపి రాజేసిన మత విద్వేషాలు, ఉద్రిక్తతలకు అంతే లేదు. అందుకే ప్రజలు ఎన్నికల్లో బిజెపిని తిరస్కరించారు. ప్రత్యేక హోదా ఆకాంక్షను ఓటుతో తెలియజెప్పారు. అయినా బిజెపి బుద్ధి తెచ్చుకోకుండా తన విద్వేష రాజకీయాలనే కొనసాగిస్తోంది. జమ్ము కాశ్మీర్ అసెంబ్లీలో బిజెపి సభ్యుల జుగుప్సాకర ప్రవర్తన ప్రధాని మోడీ, అమిత్‌షా, బిజెపి కేంద్ర నాయకత్వం డైరెక్షన్‌లోనే జరిగిందన్నది వాస్తవం. సున్నితమైన జమ్ము కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణే అక్కడి ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తుంది. రాజ్యాంగంపై వారికి నమ్మకం కలిగిస్తుంది. ఈ దేశ పౌరులమన్న విశ్వాసం పెంపొందిస్తుంది. రాజకీయ పార్టీలు, అందరితో విస్తృత సంప్రదింపులతోనే జమ్ము కాశ్మీర్‌లో శాంతి సామరస్యాలు నెలకొల్పబడతాయి.

మహనీయుల మాట

ముఖం మీద అందమైన
చిరునవ్వు లేకపోతే
అందమైన దుస్తులు వేసుకున్నా
ముస్తాబు పూర్తి కానట్లే.
- గాంధీజీ

సందర్భం

ఒక మహా కథకుడికి తల వంచి నమస్కరించి...

గంటేడ గౌరునాయుడు

కా.రా మాష్టారి శత జయంతి సంవత్సరం సందర్భంగా

ఒక వ్యక్తి వందేళ్ళ పుట్టినరోజును వారి కుటుంబ సభ్యులు జరుపుకుంటే అది వారింటి కార్యక్రమం. అది వారికి, ఆ ఇంటికే పరిమితం. కానీ సమాజం ఆ వ్యక్తిని గుర్తుంచుకుని ఆయన నడిచొచ్చిన దారినీ ఆయన నిర్వర్తించిన సామాజిక బాధ్యతల్నీ, సాధించిన విజయాల్నీ, ఎక్కడోచోట పొందిన వైఫల్యాల్నీ తలుచుకుని, ఆయన సగంలో వొదిలెళ్ళిన పనుల్నీ పూర్తిచేయాలనే సంకల్పం తీసుకోవడం ఉందే అది ఆ వ్యక్తికి ఈ సమాజం ఇచ్చే గొప్ప నివాళి.

కా.రా మాష్టారుగా ప్రసిద్ధుడైన కాళీపట్నం రామారావు మాష్టారి జయంతి సంవత్సరం ఇది. వందేళ్ళ క్రితం శ్రీకాకుళం జిల్లా 'పొందూరు'లో జన్మించి 'మురపాక'లో ఎదిగిన ఈ వ్యక్తి గురించి ఇప్పుడెందుకు మాట్లాడుకుంటుందీ సమాజం? ఆయన ఏంచేసేడని? ఏమి సాధించేడని? అని ఈ తరం కుర్రాళ్ళు ప్రశ్నించొచ్చు. అది వారి తప్పు కాదని మనకి తెలుసు. వారికి ఆ స్ఫూర్తి అందజేయడంలో మా తరం వైఫల్యం ఉందని అనుకుంటాను.

• • •

తండ్రి ముందు తన ఖర్చుల కోసం చెయ్యి చాపక తన సంపాదనతోనే ఏదైనా చెయ్యాలనే పట్టుదలతో ఒక యువకుడు దాన్ని సాధించడానికి ఏయే ప్రయత్నాలు చేసేడో, ఎంత క్షోభకు గురయ్యేడో, తన మాట ఎలా నిలబెట్టుకున్నాడో తెలుసుకోవాలంటే మాష్టారి జీవితంలోకి తొంగి చూడాల్సిందే.

వేదాంత గ్రంథాలు చదివి, సత్యమంటే ఏమిటి? జీవిత పరమార్థం ఏమిటి? అని సత్యాన్వేషణలో రెండుసార్లు ఇల్లొదిలి పెట్టి ఎక్కడెక్కడో తిరిగి ఆ ప్రయత్నాలు విరమించుకున్న ఆ యువకుడి గురించి తెలుసుకోవాలంటే మాష్టారి జీవితంలోకి తొంగి చూడాల్సిందే.

చాలా ఉద్యోగాలు చేసి ఒకానొక ఉద్యోగం తన స్వశక్తితో వొచ్చింది కాదని భావించి ఆ ఉద్యోగాన్ని వొదిలి తన తోటి ఉద్యోగిని పైఅధికారి అకారణంగా ఏదో అన్నందుకు ఎదురు తిరిగి ఆ ఉద్యోగాన్నీ వొదిలేసిన ఆయన నిష్కర్షనీ, నిజాయితీనీ, ఆత్మాభిమానాన్నీ తెలుసుకోవాలంటే కారా మాష్టారి గతంలోకి తొంగి చూడాల్సిందే.

మూడోసారి ఇంట్లో తెలీకుండా ఉద్యోగం సంపాదించడానికి మద్రాసెళ్ళినప్పుడు శ్రీశ్రీ గారిని కలిసేరు, ఏ ఉద్యోగమూ రాకపోగా ఆకలితో రోడ్లమీద తిరుగుతున్న, చేతిలో చిల్లిగవ్వలేని ఒకానొక క్లిష్ట పరిస్థితిలో పేరు తెలియని 'గుంటూరు సజ్జనుడు' చేసిన సహాయంతో తిరిగి ఇంటికి చేరిన ఆ యువకుడు తరువాతి కాలంలో తాను 'రాగమయి' అనే పెద్ద కథ రాసి ఆ కథను తనను ఆదుకున్న ఆ 'గుంటూరు సజ్జనుడికి' అంకితమిస్తూ ఏమన్నారంటే 'ఒకప్పుడు నేను మద్రాసు వీధుల్లో దిక్కు తోచక అల్లాడుతూ ఉండగా తెలుగు వాడినై ఉండడం తప్ప ఇంకే ఇతర యోగ్యతలు లేని నాకు అయాచితంగా యెంతో సహాయం చేసిన ఒకానొక గుంటూరు సజ్జనునకు... ఆ తరువాత అతని పేరైనా జ్ఞాపకం ఉంచుకోలేకపోయిన నా కృతజ్ఞతా హీనతకు శాశ్వత చిహ్నంగా ఇది అంకితం" అని ఏ అరమరికలు లేకండా చెప్పుకున్న ఒక మానవుడి గురించి తెలుసుకోవాలంటే కా.రా మాష్టారి జీవిత విశేషాల్ని తడమాల్సిందే.

సత్యాన్వేషణలోని వైఫల్యం మనసులో కల్లోలానికి కారణమై, సత్యం తెలుసుకోలేని జీవితం వ్యర్థమని అశాంతికి గురయి, ఆత్మహత్యా ప్రయత్నం చేసి, యాదృచ్ఛికంగా ఆ ప్రయత్నం విఫలమయ్యాక ఆత్మహత్య ఎంత భయంకరమైనదో గ్రహింపుకొచ్చిన ఆయన కథలలో పాత్రలకి ఆత్మహత్యా పరిష్కారాలు ఇవ్వరాదని, కథ కోసం ఆత్మహత్యను చిత్రించాల్సిన అవసరముం దనుకుంటే పాఠకులకు భయమూ, అసహ్యమూ కలిగేలా రాయాలని చెప్పిన రచయిత గురించి తెలుసు కోవాలంటే కథాదీపధారి బ్రతుకు పుస్తకంలోకి చూపు సారించాల్సిందే.

ఎనభై రూపాయలు జీతం వచ్చే స్టోర్స్ డిపో లోని ఉద్యోగానికి రాజీనామా చేసి తన సాహిత్యానికి అనువుగా ఉంటాదని ముప్పై రూపాయల జీతం మాత్రమే వచ్చే ఉపాధ్యాయ ఉద్యోగం కోసం భీమునిపట్నం సెకెండరీ గ్రేడ్ టీచర్ ట్రైనింగ్‌లో చేరిన సాహితీ పిపాసి గురించి తెలుసుకోవాలంటే ఈ కథల మాష్టారి గతంలోకి వెళ్ళాలి.

మనకి కథల మాష్టారిగానే తెలిసిన కా.రా మాష్టారు పద్యాలు రాసేవారని, బొమ్మలేసేవారని, సరదాగా డోలక్ వాయించేవారని తెలిస్తే ఆశ్చర్యం కదా..ఇది నిజం..సరదాగా ఒక పద్యం చూద్దామా.

"లంజ తనువునమ్ము, లంచగొండమ్మును/ ప్రజల మానధనము ప్రాణచయము,/ ఎంచి చూడ గర్వులెవ్వ రిర్వురిలోన/ విశ్వదాభిరామ వినుర వేమ"

ఇదండీ..ఇలా..మనకు తెలీని కళలెన్నో నిక్షిప్తమై ఉన్న ఒకనాటి కవి, కళాకారుడి గురించి తెలుసుకోవాలని ఉన్నా ఒకసారి మాష్టారి తొలినాళ్ళ లోకి వెళ్ళి తచ్చాడి రావాల్సిందే.

• • •

ఎదురైన ఎన్నెన్నో ఒడిదొడుకుల్ని తట్టుకుని జీవితాన్ని ప్రణాళికాబద్ధంగా నడిపి, ముప్పై రూపాయల జీతంతో సంసార సాగరాన్ని ఈదలేక, కుటుంబ నిర్వహణ కోసం ప్రైవేట్లు చెప్పి, సామాజ మార్పు కోసం రచన ఒక మార్గంగా ఎంచి, తనదైన మార్గంలో ఉన్నత విలువలతో జీవితాన్ని నిర్వహించిన సర్వోన్నత మానవుడి గురించి ఎరుక కలగాలంటే మాష్టారిని, మాష్టారి సాహిత్యాన్ని అధ్యయనం చెయ్యాల్సిందే.

సాహిత్యకారులు చాలామంది..వారిలో నిబద్ధత, నిమగ్నత కలిగిన సాహిత్యకారులు అతి కొద్దిమందే. 'ప్లాటుఫారమో' అనే కార్డు కథ నుండి 'అన్నెమ్మనాయురాలు' కథ దాకా మాష్టారు చేసిన సాహిత్య ప్రయాణం ఎంత పకడ్బందీగా జరిగిందో ప్రత్యేక శ్రద్ధతో తప్పక గమనించాల్సిందే.

మాష్టారిలోని సత్య నిష్ఠ, మాష్టారి క్రమశిక్షణ వారి జీవితంలో అడుగడుగునా ప్రస్ఫుటమౌతాయి. ఆచి తూచి మాట్లాడే ఆయన, తను రాసిన కథల్లో కూడా అదే పాటించడం చూస్తాం. మాటల పొదుపు కథకెంత ముఖ్యమో అంతంత పెద్ద కథల్లో కూడా ఎలా నిర్వహించేరో తెలియడానికి ఆ కథల్ని సూక్ష్మ పరిశీలన చెయ్యాల్సిందే.

• • •

ఒక వ్యాసం (పెనుగొండ లక్ష్మీనారాయణ రాసినది) చదివి కథల లెక్క తేల్చాలని భుజానికి సంచీ దోపి ఊళ్ళు తిరిగిన 'కథల దిమ్మరి' గురించి తెలుసుకుంటే ఆశ్చర్యమే. ఎక్కరాని ఇంటి మెట్లెక్కి, అడగరాని వారిని అడిగి లేదనిపించుకుని అయినా 'పట్టు వదలని విక్రమార్కుడు శవాన్ని భుజానికెత్తుకున్నట్టు పుస్తకాల సంచీ భుజాన దోపుకున్న కథక విక్రమార్కుడి గురించి, కథ కోసం నిరంతరం శ్రమించి, తనకొచ్చిన అవార్డుల సొమ్ము, సామాజికుల నుండి స్వీకరించిన విరాళాలతోను 'కథానిలయం' అనే కథల గూడును శ్రీకాకుళంలో నిర్మించి 'కథ కంచికి' అనే నానుడిని మార్చి "కథ శ్రీకాకుళ కథానిలయానికి" అనే కొత్త నానుడి సృష్టికి కారణమైన కథా దీపధారి గురించి తెలియాలంటే శ్రీకాకుళం వైపు చూడాల్సిందే.

మాష్టారి కథలెంత గొప్పవో ఆయన సాహిత్యంపై వొచ్చిన వేల పేజీల సమీక్షలు, విమర్శలు ఉదాహరణగా నిలుస్తాయి. ఒక్క 'యజ్ఞం' కథ మీదనే వచ్చిన విమర్శ ప్రపంచంలో మరే భాషలోనూ కథ గురించి రాలేదని అంటారు. అందరూ కథల్రాస్తారు. గొప్పవాళ్ళు మాత్రమే గొప్ప కథలు రాస్తారు.. భూగర్భ శాస్త్రజ్ఞులు చారిత్రక ఆధారాల కోసం భూమి పొరల్ని తవ్వినట్టు మాష్టారి కథల్ని కూడా అలా పొరలు పొరలుగా తవ్వుకో వాలంటారు విమర్శకులు. ఆ గొప్ప తనం తెలుసుకోవాలంటే అలాంటి గొప్ప కథకుల్లో ఒకరైన కా.రా మాష్టారి సాహితీ సాగరంలో ఈదు లాడవలసిందే.

ప్రతి వ్యక్తీ తీర్చవలసిన రుణాలు నాలుగు. అవి తల్లి రుణం, తండ్రి రుణం, గురు రుణం, సమాజ రుణం అంటారు మాష్టారు. మన ఎదుగుదలలో సమాజం పాత్ర గొప్పది. ఆ సమాజ రుణం ఏదో రూపంలో తీర్చుకోవాలని ఆ ప్రయత్నంలో కథానిలయం నిర్మించి 'సమాజ రుణం' తీర్చుకున్న ఆ 'కథల రుషి' గురించి తెలుసుకోవాలంటే 'భక్తులు తిరుపతికి వెళ్ళినట్టు సాహిత్యాభిమానులు కథల పుణ్యక్షేత్రాన్ని కథానిలయాన్ని దర్శించాలి. అలా దర్శించడానికి శ్రీకాకుళం వెళ్ళాల్సిందే.

• • •

9.11.1924 తారీకున ప్రస్తుత శ్రీకాకుళం జిల్లాలోని పొందూరు గ్రామంలో భ్రమరాంబ, పేర్రాజుల అయిదుగురి సంతానంలో పెద్దవారయిన కాళీపట్నం రామారావు అనే పేరుగల "కా.రా" అని పొట్టి పేరుతో సాహిత్యాభిమానులు పిలుచుకునే ఆయన గొప్ప కథకుడే కాదు, గొప్ప వ్యక్తి కూడా. కా.రా మాష్టారు శ్రీ శ్రీ గురించి రాస్తూ "శ్రీ శ్రీ కంటే శ్రీ శ్రీ మార్గం గొప్పది" అన్నారు. కా.రా మాష్టారి గురించి చెప్పాలంటే "వ్యక్తిగా కా.రా మాష్టారూ, కా.రా సాహిత్యమూ రెండూ గొప్పవే. ఇటువంటి మహామానవుడు జీవించిన కాలంలోనే మనమూ జీవించి ఉన్నామని, ఉండడమే కాదు వారితో చాలా దగ్గరగా తిరిగేవాళ్ళమని, ఆయనతో కలిసి నడిచేమని అనుకుంటే అదెంతో సంతోషం గానూ, గర్వంగానూ ఉంటుంది కదా. ఆ అరుదైన గొప్ప మానవుడూ, గొప్ప కథకుడు అయిన కాళీపట్నం రామారావు మాష్టారి శత జయంతి ఈ రోజు. ఆ మహా కథకునికి నూరో పుట్టిన రోజు శుభాకాంక్షలు. ★

వ్యాఖ్య

ట్రంప్ విజయ విలాసం

అమెరికా అధ్యక్ష ఎన్నికల పోటీ భీకరంగా జరగబోతుందన్న ఎన్నికల జోస్యాలను వమ్ము చేస్తూ డోనాల్డ్ ట్రంప్ నిర్ణయాత్మక విజయం సాధించారు. ఆయనకు 538 ఎలక్టోరల్ ఓట్లలో 312 రాగా ప్రజల ఓట్లలోనూ 51 శాతం తెచ్చుకుని కమలా హారిస్‌ను చిత్తు చేశారు. ఉదారవాద మీడియా కమలా హారిస్‌కు అనుకూలంగా ఎన్ని కథనాలు ఇచ్చినా స్వతంత్ర పరిశీలకులకు మాత్రం ట్రంప్ గట్టిగా ముందుకు పోతున్నారని మొదలే స్పష్టమైంది. గత నెల రోజుల్లోనూ ఆయన వలసలు, పెరిగిపోతున్న నేరాలు, 'కులీనుల'నే వారికి వ్యతిరేకంగా జనరంజన భాషలో పిలుపులివ్వడం, వివిధ తరగతుల ఓటర్లలో మంచి స్పందన తీసుకు వచ్చాయి. జీవన వ్యయం పెరుగుదల, ధరల పెరుగుదల కారణంగా బైడెన్ ప్రభుత్వంపై పెరిగిన అసంతృప్తి కూడా ట్రంప్‌కు తోడ్పడింది.

డెమోక్రాట్ల వైఫల్యం

మరోవైపున కమలా హారిస్ ఎన్నికల ప్రసంగాలు వట్టి ఊక దంపుడుగా ఎలాంటి ప్రత్యామ్నాయ విధానాలు లేదా దార్శనికత ఇవ్వలేకపోయాయి. ట్రంప్ మరోసారి అధ్యక్షుడైతే ప్రజాస్వామ్యానికి ప్రమాదమన్న ఒక్క రాగం మాత్రమే వినిపించారామె. కార్మిక వర్గం హక్కుల పరిరక్షణ కోసం, కార్పొరేట్ల దోపిడీ, అధిక రేట్లతో లాభాలను పిండుకునే వాల్‌స్ట్రీట్ ప్రభువులకు వ్యతిరేకంగా ఇంకా శక్తివంతంగా ప్రచారం చేసి వుంటే డెమోక్రాట్లకు మరింత మద్దతు లభించి వుండేది. అయితే డెమొక్రటిక్ పార్టీ వ్యవస్థ అంతర్గత ముఠాకు వాల్‌స్ట్రీట్ ఫైనాన్షియర్లతో, టెక్ కోటీశ్వరులతో సంబంధాలున్నాయి. ఈ కారణంగానే కమలా హారిస్ ప్రచారం ప్రజాస్వామ్యం ప్రమాదంలో వుందనే పల్లవికీ, ఏవో కొన్ని తలా తోకా లేని విధాన చొరవలకు పరిమితమైంది. మహిళల సంతానోత్పత్తి హక్కులు, గర్భస్రావ హక్కు అనే అంశం మాత్రమే వివరంగా వచ్చింది కానీ అదొక్కటే విస్తారమైన మద్దతు సాధించేందుకు సరిపోలేదు.

జెండర్ కోణం

PEOPLE'S DEMOCRACY
THE WEEKLY PAPER OF THE COMMUNIST PARTY OF INDIA (MARXIST)

జెండర్ సమస్య కూడా ప్రముఖ పాత్ర వహించిందని ఈ ఫలితం స్పష్టం చేసింది. గతంలో ట్రంప్‌కు కేవలం శ్వేత జాతి పురుషులు మాత్రమే మద్దతుగా నిలిస్తే ఈ సారి నల్లజాతి లాటినో పురుషులు కూడా కమలా హారిస్‌ను బల పర్చేందుకు ముందుకు రాలేదు. ఆ సమాజంలో పురుషాధిక్యత ఎంతగా పాతుకొని పోయిందో నగ్నంగా బయట పడింది. డెమొక్రటిక్ పార్టీ వృత్తి నిపుణులు, అధిక జీతాలు పొందే కాలేజీ గ్రాడ్యుయేట్లు కార్పొరేట్లకే ప్రాతినిధ్యం వహిస్తున్నట్టు భావించబడింది. ఈ భావన కారణంగానే సంప్రదాయికంగా డెమొక్రాట్ల మద్దతు దారులను కూడా దూరం చేసింది. ముఖ్యంగా మిషిగాన్ పెన్సిల్వేనియా, విస్కాన్సిన్, ఓహియో వంటి చోట్ల ఇది జరిగింది. చాలా విడ్డూరమైన రీతిలో కార్మికవర్గం శతకోటీశ్వర అభ్యర్థులను బలపర్చింది. వారు పచ్చిగా వ్యాపార అనుకూల కార్పొరేట్ అనుకూల విధానాలే అమలు చేస్తారు. సంపన్నుల పన్నులు కూడా కుదిస్తారు. ట్రంప్ పర్యావరణ చట్టాలను పూర్తిగా తలకిందులు చేస్తారు. రాతి పొరలను తొలచి చమురు తీసే ఫ్రాకింగ్ పరిశ్రమను ప్రోత్సహిస్తారు. మిషిగన్ వంటి స్వింగ్ రాష్ట్రాలలో హారిస్ ఓడిపోవడానికి అరబ్ అమెరికన్ ఓట్లను పోగొట్టుకోవడమే కారణం కావడం ఒక విపరీతమైన విషయం. గాజా మారణకాండ పట్ల బైడెన్, హారిస్ ప్రభుత్వం బేఖాతరుగా వ్యవహరించిన తీరుతో వారు ఆగ్రహోదగ్రులైనారు. చాలా మంది యువత కూడా ఈ కారణంగానే కమలా హారిస్ అభ్యర్థిత్వం నుంచి దూరంగా వుండిపోయారు.

మితవాద పార్టీల ప్రాబల్యం

యూరప్‌లోనూ ఇంకా ఇతర దేశాలలోనూ పచ్చి మితవాద పార్టీలు ముందుకొస్తున్న నేపథ్యంలోనే ట్రంప్ విజయాన్ని చూడవలసి వుంటుంది. వలసల సమస్య, బయిటి దేశాల వారు వచ్చేస్తారనే భయం ఈ ధోరణిలో ప్రధానాంశం. రిపబ్లికన్లు సెనేట్‌లో మెజార్టీ పొందడంతో ఇప్పుడు ట్రంప్ మొత్తం మితవాద అభివృద్ధి నిరోధక విధానాలను మొత్తంగా ముందుకు నెట్టేందుకు మార్గమేర్పడుతుంది. బయటి ప్రపంచానికి సంబంధించినంత వరకూ డెమొక్రాట్లకు, రిపబ్లికన్లకు మధ్యన ఎంచుకోవలసిన తేడా ఏమీ వుండదు. ఉభయ పార్టీలూ సామ్రాజ్యవాద యుద్ధోన్మాద పార్టీలే. క్లింటన్, బుష్ ఎవరు వున్నా అమెరికా యుద్ధ వ్యాపార యంత్రానికి ఇరాక్, పశ్చిమాసియాల ప్రజలే టార్గెట్‌గా వుంటారు. ట్రంప్ లాగే బైడెన్ కూడా గుడ్డిగా ఇజ్రాయిల్‌ను సమర్థించే విధానాన్ని కొనసాగించారు. గాజాలో జాతిహనన యుద్ధానికి బైడెన్ ప్రభుత్వం నిధులు, సామగ్రి సమకూర్చింది. సైనిక జోక్యాలతోనో లేదా ఆంక్షలతోనో ఆమెరికా ఆధిపత్యాన్ని చలాయించే విషయంలోనూ డెమోక్రాట్లకు, రిపబ్లికన్లకు మధ్య తేడా ఏమీ వుండదు.

మోడీకి సంతోషమే

ట్రంప్ ప్రభుత్వం మళ్లీ రావడం పాలస్తీనియన్లకు వ్యతిరేకమైన పరిణామమే. ఎందుకంటే ఆయన ఇజ్రాయిల్‌ను ఎంతో గట్టిగా సమర్థించే వ్యక్తి. నెతన్యాహుకు బాగా మద్దతుగా నిలబడతారు. వాణిజ్య సంబంధాలకు వస్తే సుంకాలు, ఆంక్షలు పెంచుతారు గనక చైనాతో సంబంధాలు ఇంకా ఇబ్బందికరంగా మారొచ్చు. అమెరికా ప్రథమం అనే ట్రంప్ విజన్ (ముందు చూపు) రీత్యా యూరప్ లోని వారి మిత్రదేశాలూ, నాటో పరిస్థితి అనిశ్చిత దశలోకి ప్రవేశించొచ్చు. రష్యాతో, ఉక్రెయిన్‌తో యుద్ధానికి బేషరతుగా మద్దతునిచ్చే విధానానికే ట్రంప్ అంటుకుని వుంటాడా అనేది చూడవలసి వుంటుంది. మొత్తం మీద చెప్పాలంటే రాబోయే కాలంలో అంతర్జాతీయ సంబంధాలలో ఇదమిద్ధంగా చెప్పలేని ఒక అనిశ్చిత ఘట్టం ప్రవేశిస్తుంది. నరేంద్ర మోడీకి ట్రంప్ సైద్ధాంతిక సాన్నిహిత్యం గల స్నేహితుడు గనక తన గెలుపు పట్ల ఆయన సంతోషిస్తారు. అధిక సుంకాలు, హెచ్1 బి వీసాల సంఖ్య కుదింపు వంటివి చికాకు పెట్టే అంశాలైనా భారత అమెరికా వ్యూహాత్మక బంధాలు మరింత ఊపందుకుంటాయని భావించవచ్చు.

(నవంబరు 6 'పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

సమస్య

అన్యాయంపై నోరు విప్పడం నేరమా?



అపూర్వానంద్

ప్రజాస్వామ్యంలో మనం ఇతరుల బాధను అర్థం చేసుకోవాలని ఆశిస్తారు. అది పౌర సభ్యత. కానీ ఒకవేళ నీకే అన్యాయం జరుగుతుంటే, నీకు అండగా నిలిచే వారి కోసం ఎదురు చూస్తూ, నీవు మౌనంగా ఉన్నావంటే అప్పుడు నీవు నీ పౌర కర్తవ్యాన్ని త్యజిస్తున్నట్టే.

పౌర హక్కుల కోసం పని చేస్తున్న ఒక సంఘం ఏర్పాటు చేసిన ఒక సమావేశానికి నేను హాజరయ్యాను. సమావేశానికి హాజరైన వారిలో ఎక్కువగా ముస్లింలే ఉన్నారన్న విషయాన్ని మొదట మాట్లాడిన వక్త నిర్వాహకుల దృష్టికి తెచ్చారు. ఆయన చెప్పినదాని ప్రకారం, అది మొత్తం సమాజానికి ప్రాతినిధ్యం వహించే సమావేశం కాకుండా కేవలం సమాజంలోని ముస్లింలకు చెందిందిగానే ఉంటుంది. తర్వాత ఆయన, కేవలం ముస్లింల హక్కులు మాత్రమే ఉల్లంఘనకు గురికావడం లేదనీ, అనేక ప్రాంతాలకు చెందిన దళితులు, హిందువుల హక్కులు కూడా ఉల్లంఘనకు గురవుతున్నాయనీ, దానిపై కూడా దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. నేను దీని గురించే ఆలోచించాను.

మొదటిది, సమావేశానికి హాజరైన వారు ముస్లింలే ఎక్కువగా ఉంటే ఆ సమావేశం ఎందుకు అసంపూర్ణమవుతుంది? 99 శాతం మంది హిందువులు హాజరైన ఏ సమావేశం గురించి అయినా మనం ఇలానే మాట్లాడగలమా? అలాంటి సమావేశంలో, ముస్లింలు, సిక్కులు, క్రైస్తవులు ఎందుకు లేరని మనం అడగం. కానీ 99 శాతం ముస్లింలు ఉండే సమావేశంలో హిందువులు హాజరు కాలేదనే విషయం ప్రముఖంగా కన్పిస్తుంది.

కొన్ని సంవత్సరాల క్రితం ఒక ప్రసంగం చేయాలని కోరుతూ నన్ను పాట్నాకు ఆహ్వానించారు. నేను మీటింగ్ హాలుకు చేరుకునే సమయానికి, అక్కడ హాజరైన వారిలో 99 శాతం మంది ముస్లింలే అని తెలిసింది. అదే ప్రాంతంలో ఇంతకు ముందు నిర్వహించిన డజన్ల కొద్ది అలాంటి సమావేశాల్లో 99 శాతం మంది హిందువులే కాబట్టి హాజరు చాలా కొత్తగా ఉందని నేనెప్పుడూ అనుకోని విషయం గురించి ఆలోచించాను. ఒకరి మతం ఉనికిని 'సాధారణమైనదిగా' అంగీకరిస్తూ, మరొకరిది అలా కాకుండా ఉండడం అంటేనే మనలో మతపరమైన చీడ ఉందా అనే విషయాన్ని తెలియజేస్తుంది.

సమావేశంలో పౌర, మానవ హక్కులపై చర్చ నడిచింది. అసలు నేటి భారతదేశంలో అన్ని రంగాల్లో హక్కులు హరించబడుతున్నది ఏ మతంలో అని అడగాల్సిన అవసరం ఉందా? ఎవరి ఇళ్లు, ఎవరి దుకాణాలు నేలమట్టం అవుతున్నాయి? ఎవరి ప్రార్థనా స్థలాలపై దాడులు జరుగుతున్నాయి? ఎవరు అరెస్ట్ అవుతున్నారు? ఎవరికి వ్యతిరేకంగా చట్టం తరువాత చట్టాన్ని ప్రయోగిస్తున్నారు? ఎవరికి వ్యతిరేకంగా ఈ దేశంలోని ప్రధాన మీడియా సంస్థలు నిరంతరం ద్వేషపూరిత ప్రచారాన్ని వ్యాప్తి చేస్తున్నాయి? ఏ జాతి హననం కోసం బహిరంగంగా నినాదాలిస్తున్నారు? ప్రతీ రోజు వినాశన ముప్పును ఎదుర్కొంటున్న మతం ఏది? ఏ మతం నిరంతర ద్వేషపూరిత ప్రచారాలకు గురవుతున్నది? అన్ని ప్రాంతాల్లో ఒక క్రమ పద్ధతిలో దాడులకు గురవుతున్నది ముస్లిం సమాజం మాత్రమే అనేది నిజాయితీతో కూడిన సమాధానం.

నేడు భారతదేశంలో కేంద్ర ప్రభుత్వం, అనేక రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు...ముస్లిం వ్యతిరేక, క్రైస్తవ వ్యతిరేక భావజాలాన్ని విశ్వసించి, ప్రకటించే బిజెపి చేతుల్లో ఉన్నాయనడంలో సందేహం ఉందా? ఈ పార్టీకి చెందిన ఇతర నాయకులతో పాటు ప్రధానమంత్రి కూడా తన బహిరంగ సభల్లో ముస్లిం వ్యతిరేకతను రెచ్చగొట్టే విషయాన్ని గడిచిన పదేళ్ళుగా మనం చూడడం లేదా? ఇళ్ల ధ్వంసం చేసినప్పుడు, హత్యలకు, ద్వేషానికి గురైనపుడు, బాధితులు కచ్చితంగా ప్రతిస్పందిస్తారు. వారు కోర్టుకు వెళ్లి, న్యాయవాదులను నియమించుకొని, అరెస్టయిన వారి సంబంధీకుల బెయిల్ కోసం డబ్బు ఖర్చు చేస్తారు. ఇతరులు వారికి అండగా నిలబడాలి. కానీ ఇతరులు వారి బాధ్యతను నెరవేర్చేంత వరకు, బాధితులు అప్పటిదాకా ఎదురు చూడాలా?

కొత్త పౌరసత్వ చట్టానికి వ్యతిరేకంగా ముస్లింలు నిరసన తెలిపేందుకు ఏకమైనప్పుడు కూడా ఈ ప్రశ్న తలెత్తింది. పౌరసత్వ చట్టంలో సవరణ, జాతీయ పౌరసత్వ రిజిస్టర్ (ఎన్‌ఆర్‌సి) ప్రకటనలు ముస్లింలలో భయాందోళనలు సృష్టించాయి. భయపడిన వారంతా వీధుల్లోకి వచ్చారు. వారిలో చాలామంది ముస్లింలే. కొన్ని ప్రాంతాల్లో ముస్లిమేతరులు కూడా వారితో చేరారు. అయితే మనందరికీ తెలిసిన విధంగా, ఈ చట్టం ద్వారా భారత దేశంలో వారి ఉనికి, వారి స్థానం విషయంలో హిందువులు ఎలాంటి ముప్పును ఎదుర్కొనలేదు కాబట్టి ఆ నిరసనల్లో కలిసేందుకు హిందువులు ఎలాంటి ఆసక్తి చూపలేదు. షాహీన్ బాగ్ నిరసనల్లో ఎక్కువగా ముస్లిం మహిళలే భాగస్వాములయ్యారు. నేను పూణేలో అలాంటి ఒక నిరసన నుండి తిరిగి వచ్చే క్రమంలో, అలాంటి నిరసన కార్యక్రమాల్లో పాల్గొనాలని ఎప్పుడైనా ఆలోచించావా అని నేను ప్రయాణిస్తున్న కారు డ్రైవర్‌ను అడిగితే, అది 'వారి సమస్య' అని సమాధానమిచ్చాడు. నిరసనల్లో కూర్చున్న ప్రజల ఆందోళనను అతడు అర్థం చేసుకోలేక పోయాడు. సముచితం కాకపోయినా, ఇదొక సహజ ప్రతిస్పందన. కానీ ఈ సంఘటన నుండి మనం ఎలాంటి నిర్ధారణకు వచ్చాం? కారు డ్రైవర్ లాంటి వారు, వారితో కలిసేంత వరకు ముస్లింలు నిరసనలు చేపట్టాల్సిందేనా?

ఎస్సీ, ఎస్టీ (అత్యాచారాల నిరోధక) చట్టం నిర్వీర్యమైనప్పుడు దళితులు నిరసిస్తూ వీధుల్లోకి వచ్చారు. ఆ నిరసన కార్యక్రమాల్లో దళితేతరులు లేరు. కానీ వారి నిరసన చర్యలు తప్పు అని ఏ ఒక్కరూ అనలేదు. ఎందుకు దళితులు మాత్రమే నిరసిస్తున్నారని అడగలేదు. అన్యాయం జరిగిందని వారు భావించారు కాబట్టి వారే వీధుల్లోకి వచ్చారు.

బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడి జరిగినప్పుడు, వారు వీధుల్లోకి వచ్చి నిరసించారు. అది తప్పా? ముస్లింలు కూడా పెద్ద సంఖ్యలో వారితో చేరడం వేరే విషయం. పౌరసత్వ సవరణ చట్టం ఉద్యమం గురించి ఇలా చెప్పలేం. హిందువులు, ముస్లింల భయాన్ని గుర్తించడంలో వైఫల్యం చెందారు. ఈ వాస్తవం ముస్లింలకు వ్యతిరేకంగా ఉండాలా? భారతదేశంలో ముస్లింలపై జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా కోర్టుల్లో, ఇతర ప్రాంతాల్లో పోరాడుతున్న వారిలో ముస్లిమేతరులూ వున్నారనేది నిజం. ముస్లింలు ఒంటరిగా ఉంటే, వారిపై జరిగే అన్యాయానికి వ్యతిరేకంగా లేదా వారి హక్కుల కోసం వారు మాట్లాడకూడదని, దీని నుండి నిర్ధారణ చేయకూడదు. ఇతరులు కూడా వారితో కలిసి, వారి పౌర బాధ్యతను నెరవేర్చితే మంచిదే. తమ హక్కుల కోసం పోరాడుతున్న వారికి పౌరులుగా సంఘీభావాన్ని వ్యక్తం చేయడం మన కనీస కర్తవ్యం. అయితే ముస్లింల ఓట్లతో ఎన్నికల్లో గెలిచిన రాజకీయ పార్టీలు కూడా వారితో కలిసి కనిపించేందుకు అయిష్టంగా ఉంటే, సాధారణ హిందువుల నుండి మనమింకేం ఆశిస్తాం?

ప్రజాస్వామ్యంలో మనం ఇతరుల బాధను అర్థం చేసుకోవాలని ఆశిస్తారు. అది పౌర సభ్యత. కానీ ఒకవేళ నీకే అన్యాయం జరుగుతుంటే, నీకు అండగా నిలిచే వారి కోసం ఎదురు చూస్తూ, నీవు మౌనంగా ఉన్నావంటే అప్పుడు నీవు నీ పౌర కర్తవ్యాన్ని త్యజిస్తున్నట్టే.

('ది వైర్' సౌజన్యంతో)

/వ్యాస రచయిత ఢిల్లీ యూనివర్సిటీలో హిందీ ప్రొఫెసర్/

రఘురామ కస్టోడియల్ టార్చర్ కేసు విచారణ వాయిదా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో విచారణ మరోసారి వాయిదా పడింది. ఈ కేసు విచారణ ఈ నెల 25న చేపడతామని సుప్రీంకోర్టు ధర్మాసనం పేర్కొంది. తనను అరెస్టు చేయకుండా ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని సుప్రీంకోర్టును సిఐడి అదనపు ఎస్పి విజయ్ పాల్ ఆశ్రయించారు. ఈ కేసులో ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసింది. ప్రభుత్వం దాఖలు చేసిన కౌంటర్ తమకు గురువారమే అందిందని, రిజాయిండర్ దాఖలు చేసేందుకు సమయం కావాలని విజయ్ పాల్ న్యాయవాదులు కోరారు. అందుకు సమ్మతించిన జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ మహదేవన్‌తో కూడిన ధర్మాసనం రెండు వారాలు గడువు ఇస్తున్నట్లు స్పష్టం చేసింది. ఆ తరువాత వాయిదా ఇవ్వబోమని, ఆ రోజే అన్ని విషయాలపై నిర్ణయం తీసుకుంటామని జస్టిస్ విక్రమ్ నాథ్ తెలిపారు. ఈ నెల 25న తుది విచారణ చేపడతామని ధర్మాసనం స్పష్టం చేసింది.

యుజిసి నెట్ పరీక్షలో కొత్త సబ్జెక్ట్‌గా ఆయుర్వేద బయాలజీ

న్యూఢిల్లీ : ఈ ఏడాది డిసెంబరు సెషన్ నుండి ప్రారంభమయ్యే జాతీయ అర్హతా పరీక్ష (నెట్)లో ఆయుర్వేద బయాలజీని కొత్త సబ్జెక్టుగా యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) ప్రవేశపెట్టింది. డిసెంబరు పరీక్షకు దరఖాస్తు చేసేటప్పుడు కొత్త సబ్జెక్ట్‌కు రిజిస్టర్ చేసుకోవాల్సి వుంటుంది. ప్రాచీన శాస్త్రమైన ఆయుర్వేదం గురించి మరింత తెలుసుకునేందుకు వీలుగా ఆయుర్వేద బయాలజీని ప్రవేశపెట్టామని, అభ్యర్థులు ఈ సబ్జెక్ట్‌ను ఎంచుకోవచ్చునని పేర్కొంటూ యుజిసి ఎక్స్‌లో పోస్టు పెట్టింది. యుజిసి అధికార వెబ్‌సైట్‌లో కొత్తగా ప్రవేశపెట్టిన ఈ సబ్జెక్ట్ సిలబస్ వుంటుంది. నిపుణుల కమిటీ చేసిన సిఫార్సుల ప్రాతిపదికన ఈ ఏడాది జూన్ 25న జరిగిన సమావేశంలో ఆయుర్వేద బయాలజీని అదనపు సబ్జెక్ట్‌గా చేర్చాలని నిర్ణయించినట్లు కమిషన్ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ఏడాది జూన్‌లో విపత్తుల నిర్వహణను ఒక కొత్త అంశంగా చేర్చింది. ఏడాదికి రెండుసార్లు జూన్, డిసెంబరుల్లో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ) ద్వారా యుజిసి నెట్‌ను నిర్వహిస్తుంది.

ఆర్తులకు సేవలందించడం కన్నా గొప్ప అనుభూతి ఏముంటుంది?

(మొదటిపేజీ తరువాయి)

గుర్తు చేసుకున్నారు. దేశానికి సేవలందించే గొప్ప అవకాశం తనకు దక్కిందన్నారు. న్యాయస్థానంలో గడిపిన ప్రతి రోజూ న్యాయపరమైన విజ్ఞానాన్ని తెలుసుకోవడంతోపాటు వ్యక్తిగత దృక్పథాన్ని మెరుగుపరచుకోవడానికి గొప్ప అవకాశం లభించిందన్నారు. నా కన్నా ముందు గొప్ప మహానుభావులు ఈ కుర్చీలో కూర్చొన్నారన్న విషయం తెలుసునని, అలాగే ఈ స్థానాన్ని అధిష్టించడం వల్ల వచ్చిన గురుతర బాధ్యతను కూడా ఎన్నడూ విస్మరించలేదని అన్నారు. అంతిమంగా వ్యక్తి కన్నా వ్యవస్థను, న్యాయాన్ని పరిరక్షించడం కీలకమని చెప్పారు. తన సహచరుల గురించి ముఖ్యంగా బెంచ్‌లో తనతో పనిచేసే పార్దివాలా, మిశ్రాల గురించి కూడా ఆయన మాట్లాడారు. వారితో గల సోదరభావం, అలాగే భిన్న దృక్పథాలు తమ సమిష్టి పనిని మరింత సుసంపన్నం చేశాయని అన్నారు. తన ఈ ప్రయాణంలో సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. అనుకోకుండా జరిగిన పొరపాట్లు లేదా అపోహలు వున్నట్లైతే వాటికి క్షంతవ్యుడినని చంద్రచూడ్ పేర్కొన్నారు. ఎవరి మనోభావాలనైనా గాయపరిచి వుంటే వారికి క్షమాపణలని అన్నారు.

వ్యక్తి స్వేచ్ఛను హరిస్తే తీవ్ర పరిణామాలు

(మొదటిపేజీ తరువాయి)

హైకోర్టు ధర్మాసనం నేరుగా విజయవాడ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకుంది. పిఎస్‌లోని ఇన్‌స్పెక్టర్ జానకిరామయ్య మాట్లాడుతూ.. లోకేష్ సోషల్ మీడియా గ్రూప్‌ను నిర్వహిస్తూ అనుచిత పోస్టులు పెడుతున్నారనే ఫిర్యాదుపై విచారణ చేస్తున్నట్లు చెప్పారు. లోకేష్, ఆయన బావ ఈ నెల 7న పోలీస్ స్టేషన్‌కు వచ్చారని, 8న బెయిల్ బాండ్ తీసుకుని పంపేశామని చెప్పారు. లోకేష్ ఎక్కడున్నదీ తెలియదన్నారు. సోమవారం 11వ తేదీ ఉదయం పదిన్నర గంటలకు లోకేష్‌ను కోర్టులో తమ ముందు హాజరుపర్చాలని ఇన్‌స్పెక్టర్‌ను ధర్మాసనం ఆదేశించింది. ఈ నెల 4 నుంచి 8వ తేదీ వరకు పిఎస్ వద్ద ఉన్న సిసి కెమెరాల పుటేజీని భద్రం చేసి సీల్డ్ కవర్‌లో సంబంధిత మెజిస్ట్రేట్‌కు ఇవ్వాలని ఉత్తర్వులు జారీ చేసింది.

ఇటుకలపల్లి పిఎస్ సిసి పుటేజీ ఇవ్వండి

అనంతపురం జిల్లా, ముదిగుబ్బ మండలం, ఆత్మకూరు గ్రామస్తుడు జింకల రామాంజనేయులును ఇటుకలపల్లి పోలీసులు అక్రమంగా నిర్బంధించారంటూ దాఖలైన మరో హెబియస్ కార్పస్ పిటిషన్‌ను సైతం డివిజన్ బెంచ్ విచారించింది. ఈ నెల 4న పోలీసులు రామాంజనేయులును పట్టుకుపోయారని, అతని ఆచూకీ తెలియడం లేదని పిటిషనరు తరపున న్యాయవాది తెలిపారు. గవర్నమెంట్ స్పెషల్ ప్లీడర్ విష్ణుతేజ వాదిస్తూ, రామాంజనేయులును శుక్రవారం మెజిస్ట్రేట్ కోర్టులో హాజరుపర్చామన్నారు. వాదనల తర్వాత హైకోర్టు ఈ నెల 4 నుంచి 8వ తేదీ వరకు ఇటుకలపల్లి పిఎస్‌లోని సిసి కెమెరాల పుటేజీని సీల్డ్ కవర్‌లో సంబంధిత మెజిస్ట్రేట్ కోర్టుకు అందజేయాలని పోలీసులను ఆదేశించింది. విచారణను ఈ నెల 11కి వాయిదా వేసింది. మరో మూడు హెబియస్ కార్పస్ పిటిషన్లను కూడా డివిజన్ బెంచ్ విచారించింది. కౌంటర్లు వేసేందుకు గడువు కావాలని పోలీసులు కోరడంతో విచారణ ఈ నెల 11కి వాయిదా పడింది.

మణిపూర్‌లో మళ్లీ మంటలు

- కుకీ మహిళపై కాల్పులు, సజీవ దహనం
- పలు ఇళ్లు దగ్ధం

ఇంఫాల్ : బిజెపి పాలనలో మణిపూర్ జాతి ఘర్షణలతో రావణకాష్టంలా రగులుతోంది. అక్కడి పరిస్థితి నానాటికీ దిగజారుతోంది. అస్సాంను ఆనుకుని వున్న సరిహద్దు జిల్లా జిరిబామ్‌లోని హమార్ గ్రామంపై సాయుధ మూకలు దాడి చేసి ఓ 31 ఏళ్ల కుకీ మహిళపై కాల్పులు జరిపి, ఆ తర్వాత సజీవ దహనం చేసిన కిరాతక ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. కుకీలు నివసించే ఈ గ్రామంపై కొందరు సాయుధ దుండగులు గురువారం రాత్రి 9 గంటల సమయంలో దాడి చేసి బీభత్సం సృష్టించారు. గంట సేపు విచ్చలవిడిగా కాల్పులు జరిపారు. పలు ఇళ్లను తగలబెట్టారు. భయభ్రాంతులైన స్థానికులు ప్రాణాలు అరచేత పెట్టుకుని సమీపంలోని అడవుల్లోకి పరుగులు తీశారు. స్థానిక హెర్మోన్ డ్యూ ఇంగ్లీష్ జూనియర్ హైస్కూలులో టీచర్‌గా పనిచేస్తున్న జో సాంగ్కిమ్‌ను సాయుధులు తుపాకీతో కాల్చివేశారని, అనంతరం సజీవ దహనం చేశారని ఇండిజినస్ ట్రైబల్ లీడర్స్ ఫోరమ్ (ఐటిఎల్ఎఫ్) తెలిపింది. కాల్పుల్లో జో సాంగ్కిమ్ తొడకు గాయమైందని, ఆమెను సజీవంగా ఇంటిలో వేసి తగలబెట్టారని ఆమె భర్త ఎన్‌గర్థన్‌సాంగ్ ఆవేదనతో చెప్పారు. దాడి, విధ్వంసం జరిగిన మాట నిజమేనని , అయితే ఎవరూ చనిపోయినట్లు సమాచారం లేదని, అయినా దీనిపై దర్యాప్తు జరుపుతామని సీనియర్ పోలీస్ అధికారి తెలిపారు. సజీవ దహనానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో రోజంతా వైరల్ అయింది. కాలిమసైపోయిన మహిళ మృత దేహాన్ని పట్టుకుని కొందరు మహిళలు ప్రదర్శన చేస్తున్న దృశ్యాలు ఆ వీడియోలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. మహిళ మృతి చెందిందా అనేది నిర్ధారించేందుకు ఫోరెన్సిక్ నిపుణుల బృందాన్ని గ్రామానికి పంపినట్లు అధికారులు తెలిపారు.

ఆ మహిళను సజీవ దహనం చేయడానికి ముందే నాలుగు నుంచి ఎనిమిదేళ్ల వయసున్న తమ ముగ్గురు పిల్లలను, తల్లి దండ్రులు అక్కడి నుంచి తప్పించుకునాఇ్నరు. శుక్రవారం సొంత ఇంటిలో కాలిపోయి వున్న ఆమె మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఐటిఎల్ఎఫ్ తెలిపింది. ఈ దాడిలో 17 ఇళ్లు, మూడు దుకాణాలకు దుండుగులు నిప్పుపెట్టారని పేర్కొంది.. 'కాలిపోయిన అవశేషాలను' కొందరు మహిళలు మోస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

2023 మే నుంచి మణిపూర్‌లో కొనసాగుతున్న జాతుల వైరంలో ఇప్పటివరకూ 250 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. 60 వేల మందికిపైగా నిరాశ్రయులయ్యారు. ఇప్పటికీ ప్రధాని ఆ రాష్ట్రాన్ని సందర్శించనేలేదు. అల్లర్లను నివారించకుండా ఆజ్యం పోస్తున్న సిఎం బీరేన్‌సింగ్‌ను మార్చే ప్రయత్నం కూడా చేయలేదు.

మైనారిటీ హోదాను కాదనలేం!

- అలీఘడ్ ముస్లిం యూనివర్శిటీపై సుప్రీం తీర్పు !
- రెగ్యులర్ బెంచ్ నిర్ణయం తీసుకుంటుందని వెల్లడి

న్యూఢిల్లీ : అలీఘడ్ ముస్లిం యూనివర్శిటీ (ఎఎంయు)ను మైనారిటీ విద్యా సంస్థగా పరిగణించలేమంటూ 1967నాటి రాజ్యాంగ ధర్మాసనం తీసుకున్న నిర్ణయాన్ని సుప్రీం కోర్టు తాజాగా తోసిపుచ్చింది. ఈ మేరకు 4:3తో సుప్రీంకోర్టు ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం మెజారిటీ తీర్పును శుక్రవారం వెలువరించింది. చట్టం ద్వారా ఒక విద్యా సంస్థను ఏర్పాటు చేసినట్లైతే దాన్ని ఏర్పాటు చేశామని మైనారిటీ కమ్యూనిటీ చెప్పుకోలేదంటూ 1967నాటి బెంచ్ పేర్కొంది. అలీఘడ్ ముస్లిం యూనివర్శిటీకి మైనారిటీ హోదాను ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ నేతృతంలోని బెంచ్ శుక్రవారం తీర్పును వెలువరించింది. మైనారిటీ కమ్యూనిటీ ఏర్పాటు చేసిన సంస్థ నిజానికి మైనారిటీ విద్యా సంస్థేనని చంద్రచూడ్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. పాలనా వ్యవహారాలు మైనారిటీ కమ్యూనిటీ వద్ద లేవనే కారణంతో ఆ సంస్థ మైనారిటీ స్వభావాన్ని కోల్పోదని మెజారిటీ తీర్పు పేర్కొంది. ఎఎంయుకు మైనారిటీ హోదా ఇచ్చే అంశాన్ని పరిశీలించేందుకు ఈ కేసును తిరిగి రెగ్యులర్ బెంచ్‌కు పంపించింది. 1967నాటి అజీజ్ బాషా వర్సెస్ కేంద్ర ప్రభుత్వం కేసులో ఎఎంయు కేంద్ర యూనివర్శిటీ అని, దాన్ని మైనారిటీ విద్యా సంస్థగా పరిగణించలేమని ఆనాటి ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం పేర్కొంది. నిజానికి ఆ వర్శిటీని ముస్లిం మైనారిటీలు స్థాపించలేదని, లేదా కనీసం పాలనా వ్యవహారాలు చూడడం లేదని బెంచ్ పేర్కొంది. అందువల్ల రాజ్యాంగంలోని 30(1)వ అధికరణ కింద దానికి రక్షణ కల్పించాలని కోరలేరని పేర్కొంది. 'ఒక శాసనం ద్వారా చట్టపరమైన పాత్రను పొందినట్లైతే మైనారిటీ కమ్యూనిటీనే విద్యా సంస్థను స్థాపించనక్కరలేదని అజీజ్ భాషా వ్యక్తం చేసిన నిర్ధారణ తోసిపుచ్చబడిందని చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ పేర్కొన్నారు. ఆ వర్శిటీకి గల జాతీయ స్వభావం దృష్ట్యా దాన్ని మైనారిటీ విద్య సంస్థగా పరిగణించలేమని విచారణ సందర్భంగా కేంద్రం కూడా వాదించింది. ఎఎంయును ప్రత్యేకించి ఒక మతానికి చెందిన లేదా ఒక మత ఆధిపత్యం కలిగిన సంస్థగా పరిగణించరాదని పేర్కొంది. మరోవైపు మైనారిటీ విద్యార్థులకు విద్య, సాధికారత కల్పించడం కోసం ముస్లింలు దీన్ని ఏర్పాటు చేశారని యూనివర్శిటీ వాదిస్తోంది. 1875లో అలీఘడ్ ముస్లిం యూనివర్శిటీ ఏర్పడింది. ఈ విద్యా సంస్థకు మైనారిటీ హోదాను 1981లో ఎఎంయు (సవరణ) చట్టం ద్వారా పునరుద్ధరించారు. 2006 జనవరిలో అలహాబాద్ హైకోర్టు 1981నాటి చట్ట నిబంధనను కొట్టివేసింది. దాంతో ఆ అంశాన్ని 2019లో ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనానికి నివేదించారు.

రేఖపల్లి అడవుల్లో ఎన్‌కౌంటర్

- ముగ్గురు మావోయిస్టులు మృతి
- సరిహద్దు చత్తీస్‌గఢ్ బీజాపూర్ జిల్లాలో ఘటన

చర్ల : చత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా రేఖపల్లి-కోమటపల్లి అటవీ ప్రాంతంలో శుక్రవారం జరిగిన ఎదురు కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. ఉసూర్-బాసగూడ-పామెడ్-తార్రెమ్ సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టుల సంచరిస్తున్నారన్న నిఘా అధికారుల సమాచారంతో డిఆర్‌జి, ఎస్‌టిఎఫ్, కోబ్రా, సిఆర్‌పిఎఫ్ జాయింట్ పోలీస్ పార్టీ అటవీప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. ఆ క్రమంలో రేఖపల్లి-కోమత్‌పల్లి అటవీ ప్రాంతంలో శుక్రవారం ఉదయం నుంచి పోలీసులకు, మావోయిస్టులకు మధ్య చీకటి పడే వరకూ ఎన్‌కౌంటర్ జరిగింది. అనంతరం సంఘటనా స్థలాన్ని పరిశీలించగా, యూనిఫారం ధరించిన ముగ్గురు మావోయిస్టుల మృతదేహాలు లభించాయి. ఒక ఎస్‌ఎల్ఆర్ రైఫిల్, నాలుగు దేశవాళీ తుపాకులు, పెద్ద ఎత్తున ఇతర ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఎన్‌కౌంటర్‌లో మరణించిన మావోయిస్టులను గుర్తించేందుకు చర్యలు వేగవంతం చేసినట్టు బీజాపూర్ జిల్లా ఎస్పి జితేంద్ర యాదవ్ తెలిపారు.

ఢిల్లీలో మరో దారుణం

- మానసిక వికలాంగురాలిపై సామూహిక అత్యాచారం
- ముగ్గురు అరెస్టు
- నెల తరువాత పోలీసుల వెల్లడి

న్యూఢిల్లీ : దేశరాజధాని ఢిల్లీలో ఒక మానసిక వికలాంగురాలిపై ముగ్గురు కీచకులు అఘాయిత్యానికి పాల్పడ్డారు. గత నెలలో జరిగిన ఈ సామూహిక అత్యాచారం కేసు వివరాలను పోలీసులు తాజాగా వెల్లడించడం వివాదాస్పదంగా మారింది. డిసిపి (సౌత్‌ఈస్ట్) రవికుమార్ సింగ్ తెలిపిన వివరాల ప్రకారం అక్టోబర్ 11 తెల్లవారు జామున సరాయ్ కాలే ఖాన్ గ్రామంలో స్పృహలేని స్థితిలో, అర్ధనగ్నంగా పడిఉన్న మహిళను పోలీసులు గుర్తించి, వెంటనే ఎయిమ్స్‌కు తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి ఆమెపై ముగ్గురు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారని నిర్ధారించారు. అదే రోజున బిఎన్ఎస్ సెక్షన్ 70(1), 115 కింద కేసు నమోదు చేశారు. ఆమె మానసిక పరిస్థితి కారణంగా కేసు విచారణ పోలీసులకు కష్టంగా మారింది. దీంతో 'అదృశ్యమైన వ్యక్తుల జాబితా' ఆధారంగా విచారణ ప్రారంభించి, ఒడిషాలోని పూరీకి చెందిన మహిళ అని, జూన్ 9న ఆమె ఇంటి నుంచి అదృశ్యమైందని గుర్తించారు. ఎయిమ్స్ అధికారుల అనుమతితో ఒక మహిళా పోలీసు అధికారి బాధిత మహిళకు కేర్ టేకర్‌గా, ఒశాషాకే చెందిన మరో మహిళ నర్స్‌గా చేరి, బాధిత మహిళ నుంచి కొన్ని వివరాలు సేకరించారు. ఆటోడ్రైవర్, నడవలేని ఒక వ్యక్తి తనపై అత్యాచారం చేశారని బాధిత మహిళ తెలిపింది. మే 9న ఢిల్లీకి వచ్చిన బాధిత మహిళ, మానసిక పరిస్థితి బాగా లేక వీధుల్లో తిరిగేది. ఇలాంటి స్థితిలో అక్టోబర్ 10 రాత్రి ఆమెపై స్క్రాప్ పనులు చేసే ప్రమోద్‌కుమార్ అలియాస్ బాబు (32), బిచ్చగాడు, పోలియో కారణంగా వికలాంగుడైన మహ్మద్ శామ్యూల్ అలియాస్ రాజు (29) అత్యాచారానికి పాల్పడ్డారు. దీన్ని చూసిన ఆటో డ్రైవర్ ప్రభు మహతో (28) కూడా ఆమెపై అఘాయిత్యం చేశాడు. తరువాత ప్రభు ఆటోలోనే మరో ప్రాంతానికి తరలించి అక్కడ మరోసారి అత్యాచారానికి పాల్పడ్డారు. నిందితులు ముగ్గురికీ పరిచయం లేదని, బాధిత మహిళ మానసిక వికలాంగురాలని గుర్తించిన తరువాతే అత్యాచారానికి పాల్పడ్డారని పోలీసులు తెలిపారు. నిందితుల్ని గుర్తించడంలో ఆటో కీలకంగా మారిందని, దాన్ని కూడా స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.

తీవ్రంగా ఖండించిన ఎన్‌పిఆర్‌డి

మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న మహిళపై దారుణంగా అత్యాచారం చేయడాన్ని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పిఆర్‌డి) తీవ్రంగా ఖండించింది. ఈ కేసు వివరాలను నెల రోజుల తరువాత పోలీసులు వెల్లడించడం దురదృష్టకరమని తెలిపింది.

ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రకటనలో బాధితురాలి విద్యార్హతలు, పనిచేస్తున్న ప్రదేశం సహా వ్యక్తిగత వివరాలను పోలీసులు బహిరంగ పర్చడాన్ని తప్పుపట్టింది. అదృశ్యమైన నాలుగు నెలల తరువాత, అది కూడా ఒక ఘోర ఘటన తరువాత బాధిత మహిళ ఉనికిని గుర్తించడం విచారకరమని పేర్కొంది. దేశంలో వికలాంగులతో సహా మహిళలపై తీవ్రంగా పెరుగుతున్న అత్యాచార ఘటనలపై దృష్టి పెట్టాల్సిన అవసరాన్ని ఈ ఘటన మరోసారి గుర్తు చేస్తోందని ఎన్‌పిఆర్‌డి తెలిపింది.

'యూదు వ్యతిరేక' అల్లర్ల నేపథ్యంలో మోహరించిన పోలీసులు

ఆమ్‌స్టర్‌డామ్‌లో 'యూదు వ్యతిరేక' అల్లర్లు

ఆమ్‌స్టర్‌డామ్ : గాజాలో ఇజ్రాయిల్ దాష్టీకాల నేపథ్యంలో నెదర్లాండ్స్ రాజధాని ఆమ్‌స్టర్‌డామ్‌లో గురువారం రాత్రి ఒక ఫుట్‌బాల్ మ్యాచ్ తరువాత 'యూదు వ్యతిరేక' అల్లర్లు చెలరేగాయి. ఈ అల్లర్లను నెదర్లాండ్, ఇజ్రాయిల్ ప్రభుత్వాలు ఖండించాయి. అల్లర్లకు పాల్పడిన 57 మందిని అరెస్టు చేసినట్లు నెదర్లాండ్స్ పోలీసులు తెలిపారు. గురువారం రాత్రి యూరప్ లీగ్‌లో భాగంగా ఇజ్రాయిల్ ఫుట్‌బాల్ క్లబ్ జట్టు మక్కాబి టెల్-అవీవ్, స్థానిక జట్టు అజాక్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో అజాక్స్ 5-0తో విజయం సాధించింది. మ్యాచ్ తరువాత ఫుట్‌బాల్ స్టేడియం నుంచి బయటకు వస్తున్న మక్కాబి అభిమానులపై ఒక్కసారిగా కొందరు వ్యక్తులు మెరుపుదాడికి పాల్పడ్డారు. తరువాత ఈ దాడులు నగరంలోని మరికొన్ని ప్రాంతాలకు విస్తరించాయి. దాడులను ఖండిస్తున్నామని, విచారణ చేస్తామని నెదర్లాండ్స్ ప్రధానమంత్రి డిక్ షూఫ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నల్ల జాతీయులంతా బానిసలే

- పలు రాష్ట్రాల్లో జాత్యహంకార' బెదిరింపులు

వాషింగ్టన్ : ట్రంప్ విజయం సాధించిన రెండు రోజులకే అమెరికా అంతటా నల్ల జాతీయులకు బెదిరింపు సందేశాలు మొదలయ్యాయి. కాలిఫోర్నియా, పెన్సిల్వేనియా, న్యూజెర్సీ, మిచిగాన్, నార్త్ కరోలినా, వర్జీనియా, అల్బామాలతో సహా పలు రాష్ట్రాల్లో నల్లజాతీయులంతా బానిసలే అనే ఈ సందేశాలు ట్రంప్ మద్దతుదారు హ్యాష్‌ట్యాగ్‌తో వస్తున్నట్లు గుర్తించారు. వీటిపై విచారణ చేపడుతున్నట్లు అమెరికా అధికారులు పేర్కొన్నారు. ఈ బెదిరింపులు భయంకరమైనవి, ఆమోదయోగ్యం కానివి, సహించరానివి అని మేరీల్యాండ్ అటార్నీ జనరల్ ఆంథోనీ బ్రౌన్ వ్యాఖ్యానించారు.

ప్రపంచంలో ఏ శక్తీ ఆర్టికల్ 370ను పునరుద్ధరించలేదు

- మహా ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ

ధులే : ప్రపంచంలో ఏ శక్తీ జమ్ముకాశ్మీర్‌కు ఆర్టికల్ 370ను పునరుద్ధరించలేదని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పష్టం చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా శుక్రవారం తొలిసారిగా మోడీ రాష్ట్రంలో ప్రచారంలో పాల్గొన్నారు. నాసిక్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ జమ్ముకాశ్మీర్‌ను భారత రాజ్యాంగం నుంచి దూరంగా తీసుకెళ్లాలని కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా వేదిక కోరుకుంటోందని ఆరోపించారు. గతంలో కాంగ్రెస్ మత రాజకీయాలకు పాల్పడిందని, ఇప్పుడు కుల రాజకీయాలకు పాల్పడుతోందని అన్నారు. కాంగ్రెస్, శివసేన (యుబిటి), ఎన్‌సిపి (ఎస్‌పి)లతో కూడిన మహా వికాస్ అఘాడి (ఎంవిఎ) చక్రాలు, బ్రేకులు లేని వాహనం అని, డ్రైవింగ్ సీటులో కూర్చోవడానికి అక్కడ గొడవ జరుగుతోందని మోడీ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఇప్పుడు పరాన్నజీవి అని, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, బీహార్, జార్ఖండ్ సహా అనేక రాష్ట్రాల్లో ఇతర పార్టీల మద్దతుతో మాత్రమే ఎన్నికల్లో పోటీ చేసే స్థితిలో ఉందని అన్నారు.

గిరిజనుల వనరులను దోచుకునేందుకు బిజెపి కుట్ర

- రాహుల్‌గాంధీ

రాంచీ : గిరిజనుల నుండి జల్, జంగిల్, జమీన్ (నీరు, అడవి, భూమి) దోచుకునేందుకు బిజెపి కుట్ర పన్నుతోందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. జార్ఖండ్ ఎన్నికలు ఇండియా వేదిక, బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌ల మధ్య సైద్ధాంతిక పోరుగా అభివర్ణించారు. సిమ్‌దేగా నియోజకవర్గంలో శుక్రవారం నిర్వహించిన ర్యాలీలో ఆయన మాట్లాడారు. భూమి, అడవి, నీరు కమలం పార్టీ, ఆర్‌ఎస్‌ఎస్, పెట్టుబడిదారులకు చెందినవని బిజెపి భావిస్తున్నందున.. ప్రధాని మోడీ మిమ్మల్ని వనవాసీ అని పిలుస్తున్నారని విమర్శించారు. అభివృద్ధి పేరుతో గిరిజనుల భూములను లాక్కోవాలని బిజెపి చూస్తోందని అన్నారు. రాజ్యాంగంపై నిరంతరం దాడి జరుగుతోందని, ఇండియా వేదిక రాజ్యాంగాన్ని రక్షించేందుకు యత్నిస్తోందని తెలిపారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే.. కులగణణ చేపడతామని, రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగిస్తామని అన్నారు.

మణిపూర్ సిఎం బీరేన్ సింగ్ ఆడియో క్లిప్‌పై సుప్రీంకోర్టు విచారణ

న్యూఢిల్లీ : మణిపూర్ హింసాకాండలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.బీరేన్ సింగ్ పాత్ర ఉందని చెబుతున్న ఆడియా రికార్డింగ్‌ను పరిశీలిస్తామని సుప్రీంకోర్టు తెలిపింది. 2023లో ముఖ్యమంత్రి అధికారిక నివాసంలో జరిగిన సమావేశానికి సంబంధించిన ఈ ఆడియో క్లిప్ ప్రస్తుతం విచారణ కమిషన్ వద్ద ఉంది. ఈ ఆడియోలో బీరేన్ సింగ్ మాటలు రికార్డయి ఉన్నాయి. రెండు నిషేధించిన మెయితీ సంస్థలు భద్రతా సిబ్బంది యూనిఫాంతో సంచరించడాన్ని, వారు ప్రాణాంతక ఆయుధాలను ఉపయోగించడాన్ని ముఖ్యమంత్రి సమర్థిస్తున్నట్లుగా ఈ క్లిప్‌లో ఉంది. ఇద్దరు కుకీ మహిళలను నగ్నంగా ఊరేగించినట్లు ఎలాంటి ఆధారాలు లేవని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ క్లిప్ విషయాన్ని న్యాయవాది ప్రశాంత్ భూషణ్ సుప్రీంకోర్టు ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. 'ముఖ్యమంత్రి బిరేన్ సింగ్ హింసాకాండకు ఆజ్యం పోశారు. ఆయుధాలను దోచుకున్న వారిని రక్షించారు' అని విన్నవించారు. ఈ ఆడియో క్లిప్‌ను పరిశీలిస్తామని, ఈ క్లిప్ ప్రామాణికతను సూచించే ఆధారాలను కూడా సమర్పించాలని సిజెఐ డివై చంద్రచూడ్, జస్టిస్ పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం ప్రశాంత్ భూషణ్‌ను ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఈ ఆడియో క్లిప్‌పై తీవ్ర అభ్యంతరం తెలిపినప్పటికీ ఈ టేపులపై దర్యాప్తు చేయాలని ధర్మాసనం నిర్ణయించింది. 'మణిపూర్‌లో ఏం జరిగిందో మనందరకు తెలుసు. కాబట్టే ఈ ఆడియో క్లిప్‌ను కొట్టిపారేయలేం. దీనిని పరిశీలిస్తాం' అని సిజెఐ చంద్రచూడ్ ఈ సందర్భంగా తెలిపారు.

అల్జీమర్స్, కేన్సర్ల నిర్ధారణకు నానో సెన్సార్ !

మాస్కో : శరీరంలో రాగి స్థాయిలు లెక్కించేందుకు విశిష్టమైన నానో సెన్సార్‌ను శాస్త్రవేత్తలు అభివృద్ధిపరిచారు. అల్జీమర్స్, కేన్సర్ వంటి వ్యాధులను నిర్ధారించి, చికిత్సనందించేందుకై కొత్త అవకాశాలకు ఇది మార్గం సుగమం చేస్తుందని ఎంఐఎస్ఐఎస్‌లోని నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఎన్‌యుఎస్‌టి) పరిశోధకులు పేర్కొన్నారు. శరీరంలోని రాగి స్థాయిని లెక్కించడమనేది రాగి మెటబాలిజం లోపాలకు సంబంధించిన వ్యాధులైన అల్జీమర్స్, వివిధ రకాల కేన్సర్లు, మెంకెస్ సింద్రోమ్‌లను నిర్ధారించడంలో, వాటికి చికిత్సనందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. దీనికి తోడు, రాగి వున్న కొత్త ఔషధాల సామర్ధ్యాన్ని అంచనా వేయడానికి, అలాగే శరీర కణాల్లో రాగి పేరుకుపోవడం పై అధ్యయనం చేయడానికి కచ్చితంగా రాగి స్థాయిని నిర్ధారించడం చాలా కీలకమని పరిశోధకులు పేర్కొన్నారు. సార్వజనీనమైన, అత్యధిక కచ్చితత్వంతో అభివృద్ధిపరిచిన ఈ సెన్సార్‌తో శరీరంలో రాగి సాంద్రతలను లెక్కించవచ్చు. విడివిడిగా కణాల నుండి మొత్తంగా అవయవాల్లో పేరుకున్న రాగి మొత్తాన్ని నిర్ధారించవచ్చునని పరిశోధకులు పేర్కొన్నారు. అనలిటికల్ కెమిస్ట్రీలో ఈ పరిశోధనా అంశాలు ప్రచురితమయ్యాయి.

జమ్ముకాశ్మీర్ అసెంబ్లీలో ఆగని బిజెపి రచ్చ

శ్రీనగర్ : ఆర్టికల్ 370 పునరుద్ధరణ కోరుతూ చేసిన తీర్మానానికి వ్యతిరేకంగా జమ్ముకాశ్మీర్ అసెంబ్లీలో శుక్రవారం కూడా బిజెపి ఎమ్మెల్యేలు తమ ఆందోళన కొనసాగించారు. 12 మంది బిజెపి ఎమ్మెల్యేలు నినాదాలు చేస్తూ వెల్‌లోకి దూసుకురావడంతో స్పీకర్ అబ్దుల్ రహీమ్ రాథర్ ఆదేశాల మేరకు వారిని మార్షల్స్ బయటకు పంపారు. దీనికి నిరసనగా సభలో ఉన్న మరో 11 మంది బిజెపి ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు. ఆర్టికల్ 370పై తీర్మానాన్ని ఉపసంహరించుకునే వరకూ అసెంబ్లీని సాగనివ్వబోమని చెప్పారు.

సరస్వతీ పవర్ వ్యవహారంలో ఎన్‌సిఎల్‌టిలో జగన్ పిటిషన్

- విచారణ డిసెంబర్ 13కు వాయిదా

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సరస్వతీ పవర్ కంపెనీలో షేర్ల బదిలీపై ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హైదరాబాద్‌లోని నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్‌లో ఇటీవల పిటిషన్ వేశారు. దీనిపై శుక్రవారం విచారణ జరిగింది. తనకు తెలియకుండా తన తల్లి విజయమ్మ, సోదరి షర్మిల అక్రమంగా షేర్లు బదిలీ చేసుకున్నారని అందులో పేర్కొన్నారు. విజయమ్మ, షర్మిలతోపాటు జనార్ధన్‌రెడ్డిని కూడా ప్రతివాదులుగా చేర్చారు. షేర్ల బదిలీ ఫారాలు, ఇతర డాక్యుమెంట్లు ఏమీ సమర్పించకుండానే వారి పేర్లతో మార్చుకున్నారని ఈ పిటిషన్‌లో పేర్కొన్నారు. వీటిని తన పేరున, తన భార్య భారతి పేరున, క్లాసిక్ రియాల్టీ పేరున కొనసాగేలా ఆదేశించాలని కోరారు. 51.01 శాతం షేర్లను యథావిధిగా కొనసాగేలా ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కౌంటర్ దాఖలుకు విజయమ్మ, షర్మిల తరపు న్యాయవాది సమయం కోరారు. తదుపరి విచారణను ఎన్‌సిఎల్‌టి డిసెంబర్ 13వ తేదీకి వాయిదా వేసింది.

భారత్‌ను అగ్ర దేశాల జాబితాలో చేర్చాలి

- రష్యా నేత పుతిన్ వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : మరే ఇతర దేశం కన్నా భారతదేశ ఆర్థిక వ్యవస్థ చాలా వేగంగా అభివృద్ధి చెందుతున్నందున భారత్‌ను ప్రపంచ అగ్ర దేశాల జాబితాలోకి చేర్చాలని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పేర్కొన్నారు. శోచిలో వాల్దాయ్ డిస్కషన్ క్లబ్ ప్లీనరీ సమావేశంలో గురువారం పుతిన్ ప్రసంగించారు. నేటి వాస్తవిక పరిస్థితుల ఆధారంగా తాము సంబంధాలు వృద్ధి చేసుకుంటున్నామని చెప్పారు. భద్రత, రక్షణ రంగాల్లో ద్వైపాక్షిక సంబంధాలు పటిష్టవంతంగా ఉన్నాయన్నారు. రష్యా సైనిక సామాగ్రిని చాలా రకాలుగా భారత సాయుధ బలగాలు వినియోగిస్తున్నాయన్నారు. భారత్ భద్రతా ప్రయోజనాలకు సరిపోయేలా గాల్లో, నేలపై, నీటిలో ఉపయోగించేలా క్షిపణులను రూపొందించామన్నారు.

పెంచిన విద్యుత్ ఛార్జీలను వ్యతిరేకిస్తూ 19న విజయవాడలో నిరసన

(మొదటిపేజీ తరువాయి)

జరుగుతున్న సమయంలో 19వ తేదీన నిరసన తెలపనున్నట్లు పేర్కొన్నారు. 20వ తేదీ నుండి వామపక్ష నాయకులు మూడు దళాలుగా రాష్ట్ర వ్యాప్తంగా తిరిగి సదస్సులు, సమావేశాలు నిర్వహిస్తారని తెలిపారు. దీనికి ప్రజలు మద్దతు తెలిపి జయప్రదం చేయాలని కోరారు. సనాతన ధర్మం పేరుతో పవన్ చేస్తున్న వ్యాఖ్యలు లౌకికతత్వానికి నష్టమని, రాష్ట్రంలో మత సామరస్యాన్ని పెంపొందించే దిశగా చర్యలు ఉండాలని అన్నారు. జనసేన కార్యకర్తలు దీనిపై ఆలోచించి మత రాజకీయాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, సిపిఐ రాష్ట్ర నాయకులు జెల్లి విల్సన్, న్యూడెమొక్రసీ నాయకులు పోలారి తదితరులు పాల్గొన్నారు.

'ప్రజాపోరు' ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)

నిధులు కేటాయించాలని కోరారు. కర్నూలు పాతనగరంలోని ఖండేరిలో ప్రజాపోరు యాత్రను సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయ్ ప్రారంభించి మాట్లాడారు. 23, 36, 37 వార్డుల్లో సిపిఎం నాయకులు కరపత్రాలు పంపిణీ చేశారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరం, తణుకు, నరసాపురం ప్రాంతాల్లో సిపిఎం ఆధ్వర్యాన ప్రజాపోరు యాత్ర నిర్వహించారు. ఏలూరులో జిల్లా జీలుగుమిల్లి మండలం వంకావారిగూడెంలో ప్రజాపోరు యాత్రను సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి ప్రారంభించారు. ముసునూరు, నిడమర్రు మండల కేంద్రాల్లో ప్రచారపోరు యాత్ర సాగింది. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో ప్రజాపోరు యాత్ర నిర్వహించారు. డ్రెయినేజీ వ్యవస్థను ఆధునీకరించాలని, ముంపు నివారించాలని చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కేతన్ గార్గ్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్, నగర కార్యదర్శి బి.పవన్ పాల్గొన్నారు. కాకినాడలో జిజిహెచ్ ఎదురుగా ఉన్న మహాత్మా జ్యోతీరావుపూలే విగ్రహం నుంచి ప్రజాపోరు యాత్ర ప్రారంభించారు. సమస్యలపై కరపత్రాలు పంచారు. విశాఖ జిల్లా అక్కయ్యపాలెం, ఆరిలోవ, గాజువాక, భీమిలి, మధురవాడ ప్రాంతాల్లో ప్రజాపోరు ప్రచార కార్యక్రమం నిర్వహించారు. గుంటూరు జిల్లా పెదనందిపాడులో ప్రజాపోరు యాత్రను సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు ప్రారంభించారు. నాగులపాడు మార్కెట్ యార్డులో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించేందుకు నిధులు వెంటనే కేటాయించి పనులు పూర్తి చేయాలని కోరారు. తిరుపతిలోని రైల్వే కాలనీ సుందరయ్య నగర్‌లో ప్రారంభమైన ప్రజాపోరు యాత్రలో సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు ప్రసంగించారు. హామీల అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. శ్రీకాళహస్తిలో కరపత్రాలు పంపిణీ చేశారు. చిత్తూరులో ప్రజాపోరు యాత్రను సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు ప్రారంభించి మాట్లాడుతూ ఓటు చెరువులో డ్రెయినేజి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నెల్లూరు జిల్లా గుడ్లూరు, కోవూరు, కొడవలూరు, కావలి, మర్రిపాడు, ఎఎస్‌పేట, జలదంకి తదితర ప్రాంతాల్లో ప్రజాపోరు యాత్ర నిర్వహించారు. ఎమ్మెస్సార్ గిరిజన కాలనీలో ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేశారు.

ఇద్దరు రైతుల ఆత్మహత్య

ప్రజాశక్తి - యంత్రాంగం

అప్పుల బాధతో ఇద్దరు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. వారిలో ఏలూరు జిల్లాకు సంబంధించి ఒకరు, కర్నూలు జిల్లాకు సంబంధించి మరొకరు ఉన్నారు. వారి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏలూరు జిల్లా ముసునూరు మండలం చింతలవల్లి శివారు గోగులం పాడుకు చెం దిన చెన్ను రాజారావు (38) నాలుగేళ్లుగా ఏడెకరాల భూమిని కౌలుకు తీసుకుని మొక్కజొన్న, కూరగాయలు, పత్తి సాగు చేస్తున్నారు. పంటల సాగు నిమిత్తం రూ.ఐదు లక్షల వరకు అప్పు చేశారు. వర్షాభావం, చీడపీడలతో పంట చేతికందకపోవడంతో అప్పులు తీర్చడం కష్టమైంది. దీంతో, మనస్తాపం చెంది గురువారం మధ్యాహ్నం తాను సాగు చేస్తున్న పొలం వద్దకు వెళ్లి పురుగుల మందు తాగి కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి చెప్పారు. కుటుంబ సభ్యులు పొలానికి చేరుకుని అపస్మారక స్థితిలో ఉన్న రాజారావును విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందారు. రాజారావుకు భార్య, కుమార్తె ఉన్నారు. పోలీసులు శుక్రవారం ఆస్పత్రికి చేరుకుని కేసు నమోదు చేశారు.

జగన్ (ఫైల్)

రాజారావు (ఫైల్)

కర్నూలు జిల్లా కోడుమూరు మండలం కల్లపరి గ్రామానికి చెందిన యాగంటి జగన్ (39) తనకున్న ఎకరం పొలంతోపాటు మరో మూడున్నర ఎకరాలను కౌలు తీసుకొని పత్తి, మొక్కజొన్న పంటలు సాగు చేస్తున్నారు. గత నాలుగుళ్లుగా ఆశించినంత దిగిబడి రాలేదు. ఈ ఏడాది కూడా అధిక వర్షాలు, నాణ్యతలేని విత్తనాలు, పురుగు మందుల వలన సరైనది దిగుబడి రాలేదు. చేతకొచ్చిన కాస్త పంటను కూడా దళారులు అతి తక్కువ ధరకు కొనుగోలు చేశారు. పంటల సాగుకోసం దాదాపు రూ.15 లక్షల వరకు అప్పు చేశారు. అప్పు తీరే మార్గంలేకపోవడంతో గురువారం అర్ధరాత్రి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

పునరావాసానికి నోచుకునేదెప్పుడో!

- చేతులెత్తేసిన హౌసింగ్ కాంట్రాక్టర్
- పులపుత్తూరు పొలాల్లో తొలగని ఇసుక దిబ్బలు
- అన్నమయ్య నిర్వాసితుల కన్నీటిగాథ

బేస్‌మట్టాల, లింటల్, శ్లాబ్ దశల్లోనే పునరావాసం

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

అన్నమయ్య జలాశయం నిర్వాసితుల గోడు పాలకులకు పట్టడం లేదు. మూడేళ్ల క్రితం రిజర్వాయర్ మట్టికట్ట తెగడంతో చెల్లాచెదురయ్యారు. 2021 నవంబర్‌లో అన్నమయ్య రిజర్వాయర్ తెగిపోవడంతో వరద బీభత్సాన్ని సృష్టించిన సంగతి తెలిసిందే. రిజర్వాయర్ దిగువన ఉన్న పులపుత్తూరు, మందపల్లి, రామచంద్రాపురం, గుండ్లూరు, తోగూరుపేట, శేషమాంబపురం గ్రామాలను వరద ముంచెత్తింది. వరద ప్రవాహంలో 39 మంది మరణించారు. వందలాది ఇళ్లు నేలమట్టమయ్యాయి. వేలాది పశువులు కొట్టుకుపోయాయి.

సర్వం కోల్పోయిన నిర్వాసితులకు అప్పటి ముఖ్యమంత్రి జగన్ హామీ మేరకు ఐదు సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించారు. 446 ఇళ్లను నిర్మించేందుకు కాంట్రాక్టు ఇచ్చారు. పనులు ఆలస్యం అవుతుండడంతో 180 మంది సొంతంగా ఇళ్లను నిర్మించుకునేందుకు సిద్ధమయ్యారు ఒక్కొక్క ఇంటికీ రూ. ఐదు లక్షల చొప్పున వివిధ దశల్లో వీరికి ప్రభుత్వం డబ్బులు చెల్లించనుంది. అయితే సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో అప్పుల భారం అధికమై నిర్మాణ పనులను నిలిపివేశారు. 266 ఇళ్ల నిర్మాణానికి ఇప్పటికే ముగ్గురు కాంట్రాక్టర్లు మారారు. నిర్వాసిత కాలనీల్లో నాసిరకపు పనులతో కూడిన పలు బేస్ మట్టాలు, లింటల్ దశలకే పరిమితం అయ్యాయి. ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో గృహ నిర్మాణ పనులను కాంట్రాక్టర్ నిలిపేశారు. ఈ నెల 19 నాటికి మూడేళ్లు గడుస్తున్నా నిర్వాసితులకు మాత్రం గూడు దక్కలేదు.

తొలగని ఇసుక మేటలు

అన్నమయ్య నిర్వాసిత గ్రామాల్లోని సమారు 855 నుంచి 1,000 ఎకరాల్లో ఇసుక మేటలు వేసింది. పలుమార్లు కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరిగినప్పటికీ మందపల్లి తదితర గ్రామాల్లో జెసిబిల సహాయంతో అక్కడక్కడా ఇసుకను కుప్పలుగా పోశారు. మిగిలిన పులపుత్తూరు గ్రామ పొలాల్లో ఇసుకమేటల తొలగింపు ప్రక్రియ ముందుకు సాగలేదు.దీంతో మూడేళ్లుగా పంటల సాగుకు అవకాశం లేకుండా పోయింది. అన్నమయ్య వరద ప్రభావిత ప్రాంతాల్లో మాజీ సిఎం జగన్ పర్యటించిన సమయంలో అన్నమయ్య రిజర్వాయర్‌ను సకాలంలోనే పునర్నిస్తామని, పరీవాహక ప్రాంతాల్లో ప్రొటెక్షన్‌వాల్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. దీంతో, రూ.787.77 కోట్లు ప్రతిపాదనలకు టెండర్లు పిలిచారు. టెండరు దక్కించుకున్న కాంట్రాక్టర్ మరోసారి నేల స్వభావాన్ని పరిశీలించే పేరిట కాలయాపన చేస్తున్నారు. ఈ ఏడాది ఆగస్టులో డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్... అన్నమయ్య రిజర్వాయర్, నిర్వాసిత గ్రామాలో ఈ ఏడాది ఆగస్టులో డిప్యూటి సిఎం పవన్‌కల్యాణ్ పర్యటించారు. నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి ఎటువంటి హామీ ఇవ్వకపోవడంతో నిర్వాసితుల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది.

రూ.787.77 కోట్లతో టెండర్లు ఖరారు

అన్నమయ్య డ్యామ్ పునరుద్ధరణకు సంబంధించి రూ.787.77 కోట్లతో కూడిన టెండర్లు పిలిచాం. రాఘవ కన్‌స్ట్రక్షన్ సంస్థ దక్కించుకుంది. ఇన్వెస్టిగేషన్ పనులను చేపట్టింది.

- కె.శ్రీనివాసులు, సూపరింటెండెంట్, నీటిపారుదల శాఖ

ఇంటి పనులు నిలిపేశారయ్యా!

పులపుత్తూరు నిర్వాసిత కాలనీ పనులు నిలిపేశారు. ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. చాలా మంది సమీప గ్రామ, పట్టణ ప్రాంతాల్లోని బంధువుల ఇళ్లలో తలదాచుకుంటున్నాం.

- కుంభగిరి యల్లయ్య, మాదిగ కాలనీ, పులపుత్తూరు.

సత్వరమే ఇళ్ల నిర్మాణం

పునరావాసం పనుల పూర్తి చేయడంపై దృష్టి సారించాం. ఇళ్ల నిర్మాణాలు ఇప్పటికే కొన్ని బేస్‌మట్టం, లింటల్, రూఫ్ లెవల్, స్లాబ్ దశల్లో ఉన్నాయి. అన్నమయ్య నిర్వాసిత గ్రామాల్లోని 446 ఇళ్లను ఏడాది లోపు పూర్తి చేసే ప్రయత్నంలో ఉన్నాం.

- మురళీకృష్ణ, హౌసింగ్ డిఇ, అన్నమయ్య జిల్లా.

విద్యార్థినిపై లైంగిక దాడి

ప్రజాశక్తి-టంగుటూరు (ప్రకాశం జిల్లా)

ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం కారుమంచిలో విద్యార్థినిపై లైంగిక దాడి ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాల మేరకు..కారుమంచికి చెందిన బాలిక స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్నారు. గురువారం స్కూలుకు వెళ్లకుండా ఇంటివద్దే ఉండడంతో తల్లికి అనుమానం వచ్చింది. బాలికను పరిశీలించి, స్థానికంగా వైద్యం చేయించారు. లైంగిక దాడి జరిగిందనే అనుమానంతో ఒంగోలు జిజిహెచ్‌కు తీసుకెళ్లగా.. లైంగిక దాడి జరిగిందని వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు. అయితే పాఠశాలకు చెందిన ఓ ఉపాధ్యాయుడే ఈ దారుణానికి ఒడిగట్టినట్లు సమాచారం. సమగ్రంగా విచారణ చేస్తున్నట్లు డిప్యూటి డిఇఒ చంద్రమౌళి తెలిపారు. ఈ ఘటనకు ఉపాధ్యాయుడు కారణమైతే అతనిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

సిసిఎల్‌ఎ ఉత్తర్వులను అమలు చేయాలి

- విఆర్‌ఒల సంఘం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గ్రామ రెవెన్యూ అధికారులకు ఇతర డిపార్టుమెంట్ విధులు కేటాయించొద్దని సిసిఎల్‌ఎ అన్ని జిల్లాల కలెక్టర్లకూ ఆదేశాలు జారీ చేశారని విఆర్‌ఒల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సిసిఎల్‌ఎ ఉత్తర్వులను కలెక్టర్లు తక్షణమే అమలు చేసేలా చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ ఉద్యోగులు అనేక రకాల విధులు నిర్వహించాల్సి ఉండగా, అదనంగా ఇతర శాఖల పనుల్లో విఆర్‌ఒలను భాగస్వామ్యం చేయడంతో వారు విధులు నిర్వహించడం తలకు మించిన భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.

పేదల వైద్యానికి ప్రాధాన్యతనిద్దాం

- పెడికాన్ సదస్సులో అనంత కలెక్టర్ వినోద్‌కుమార్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

పేదలకు వైద్య సేవలు అందించేందుకు వైద్యులు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ అన్నారు. అనంతపురంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎపి పెడికాన్-2024 వర్క్‌షాప్‌ను ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ ఆధ్వర్యాన శుక్రవారం నిర్వహించారు. ఈ సదస్సును కలెక్టర్ ప్రారంభించి మాట్లాడుతూ.. జిల్లాలోని ఏ మారుమూల ప్రాంతంలోనైనా ప్రజలకు వైద్య సేవలు అందించేలా వైద్యులు కృషి చేయాలన్నారు. బెంగళూరు, హైదరాబాద్, విజయవాడ తదితర ప్రాంతాల్లో స్పెషలిస్ట్ డాక్టర్లు ఉంటారని తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో సైతం ఐఎంఎలో పని చేస్తున్న డాక్టర్లు ఆ సేవలు అందించేలా చొరవ చూపాలన్నారు. సీనియర్ వైద్యుల సలహాలు, అనుభవాలను జూనియర్ డాక్టర్లు తెలుసుకుంటే అవి వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. మూడు రోజులపాటు జరిగే ఈ సదస్సును డాక్టర్లు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అనంత ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కెఎస్ఎస్.వెంకటేశ్వరరావు, ఐఎంఇ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ అనిల్ కుమార్, స్టేట్ సెక్రటరీ డాక్టర్ ఎఎస్.కిరీటి, జిజిహెచ్ పీడియాట్రిక్ హెచ్ఒడి డాక్టర్ ఎం.రవి కుమార్, ఆర్గనైజింగ్ చైర్‌పర్సన్ పి.శ్రీకాంత్‌రెడ్డి, వైద్య నిపుణులు పాల్గొన్నారు.

హాజరైన విద్యార్థులతో మంత్రి రాంప్రసాద్ రెడ్డి, శాప్ చైర్మన్ రవినాయుడు

మానసికోల్లాసానికి 'యువతరంగ్'

- ఎస్‌వియులో వైభవంగా ప్రారంభించిన మంత్రి

ప్రజాశక్తి - క్యాంపస్ (తిరుపతి)

సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థి మానసిక ఉల్లాసానికి, మనోస్థైర్యానికి నాంది' అని రాష్ట్ర రవాణా, సాంస్కృతిక క్రీడల శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. తిరుపతి జిల్లా శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయంలోని శ్రీ శ్రీనివాస ఆడిటోరియంలో డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ వెల్ఫేర్ అండ్ కల్చరల్ అఫైర్స్ ఆధ్వర్యంలో 'వర్సిటీ అంతర కళాశాలల సాంస్కృతిక పోటీ' 'యువతరంగ్-24' కార్యక్రమాన్ని మంత్రి శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు, వర్సిటీ ఉప కులపతి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ భూపతినాయుడుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడలు శారీరక దారుఢ్యానికి దారితీస్తే, సాంస్కృతిక కార్యక్రమాలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. ఇవి మనోస్థైర్యాన్ని అందించి విద్యార్థులు ఉన్నతస్థానాన్ని చేరుకునేలా చేస్తాయని పేర్కొన్నారు. శాప్ చైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో జాతీయ భావం పెంపొందుతుందన్నారు. విసి ఆచార్య అప్పారావు మాట్లాడుతూ విద్యార్థుల్లో సౌభ్రాతృత్వాన్ని, స్నేహభావాన్ని ఇలాంటి కార్యక్రమాలు పెంపొందిస్తాయని పేర్కొన్నారు. రిజిస్ట్రార్ భూపతినాయుడు మాట్లాడుతూ విద్యార్థుల్లో స్వీయ ఆవిష్కరణల ద్వారా బలహీనతలు, బలాలు అర్థమై భవిష్యత్తుకు పునాదులుగా మారతాయన్నారు. సిడిసి డీన్ ఎన్ చంద్రాయుడు మాట్లాడుతూ సాంస్కృతిక పోటీల్లో విద్యార్థులు పోటీతత్వాన్ని అలవరచుకోవాలని సూచించారు. కార్యక్రమ అధ్యక్షులు డాక్టర్ వివేక్ మాట్లాడుతూ 40 కాలేజీల వారు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని, దాదాపు 300 మంది విద్యార్థులు భాగస్వామ్యం అయ్యారని తెలిపారు. తొలుత విద్యార్థినీ విద్యార్థులు వివిధ వేషధారణతో, సంగీత వాయిద్యాలు, డప్పులతో అన్నమయ్య భవనం నుంచి పరిపాలన భవనం మీదుగా నిర్వహించిన ర్యాలీ అందరినీ ఆకట్టుకుంది.

29న విశాఖ డెయిరీ కార్యాలయం ముట్టడి

- పాల రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.అజయ్ కుమార్

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న అజయ్ కుమార్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

విశాఖ డెయిరీ యాజమాన్యం రైతులకు చెల్లించాల్సిన పాల సేకరణ ధరలను తగ్గించిందని, దీనివల్ల పాడి రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారని పాల రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్ తెలిపారు. తగ్గించిన పాల సేకరణ ధరలను పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 29న విశాఖ డెయిరీ కార్యాలయాన్ని ముట్టడించనున్నట్లు వెల్లడించారు. పాల రైతులతోపాటు రాజకీయ పార్టీలూ భాగస్వామ్యమై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. శ్రీకాకుళంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో పాల రైతుల సమస్యలపై రౌండ్‌టేబుల్ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విశాఖ డెయిరీ యాజమాన్యం ఆర్థిక దోపిడీకి పాల్పడి రైతులకు చెల్లించాల్సిన బోనస్, రాయితీలు ఇవ్వకపోగా పాల సేకరణ ధరలను తగ్గించడం దారుణమన్నారు. విశాఖ డెయిరీలో అవినీతికి చైర్మన్, డైరెక్టర్లు పూర్తి బాధ్యత వహిస్తూ తక్షణమే పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో గ్రామ స్థాయిలో సభ్య రైతుల సమావేశాలు నిర్వహించి కొత్త పాలకవర్గాన్ని ఎన్నుకోవాలన్నారు. కంపెనీ యాక్టును రద్దు చేసి, సహకార రంగంలో డెయిరీని నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, లాభాల్లో నడిచే విశాఖ డెయిరీ ఎందుకు నష్టాల్లోకి వెళ్లిందో నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. సహకార రంగంలో ఉన్నంత కాలం విశాఖ డెయిరీ లాభాలను పాడి రైతులకు పంచేవారని గుర్తు చేశారు. కంపెనీ యాక్ట్ వచ్చిన తర్వాత ఆస్తులను అన్యాక్రాంతం చేస్తున్నారని విమర్శించారు. పాల రైతులతో, సొసైటీలతో చర్చించకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటూ సహకార రంగాన్ని దెబ్బతీస్తున్నారని ధ్వజమెత్తారు. డెయిరీ పరిధిలోని అన్ని జిల్లాల్లో జోన్ల కార్యాలయాల ఎదుట ధర్నాలు చేపట్టాలని సమావేశంలో తీర్మానించారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పొందూరు చంద్రరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి.రమణ, పి.ప్రసాదరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సింహాచలం, రైతు కూలీ సంఘం నాయకులు తాండ్ర ప్రకాష్, రైతు సంఘం నాయకులు ఎం.ప్రసాద్, జి.భాస్కరరావు, అల్లు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌బిఐ ఫలితాలు ఆకర్షణీయం

- క్యూ2లో నికర లాభాల్లో 28 శాతం వృద్ధి
- నికర వడ్డీ ఆదాయం రూ.41,620 కోట్లు
- తగ్గిన మొండి బాకీలు

ముంబయి : దేశంలోనే అతిపెద్ద విత్త సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జులై నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో 28 శాతం వృద్ధితో రూ.18,331 కోట్ల నికర లాభాలు సాధించింది. రూ.15,500 కోట్ల లాభాలు ప్రకటించే అవకాశం ఉందని వచ్చిన అంచనాలకు.. మించి మెరుగైన ఫలితాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.14,330 కోట్ల లాభాలు నమోదు చేసింది. కాగా.. క్రితం క్యూ2లో బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం 5 శాతం పెరిగి రూ.41,620 కోట్లకు చేరింది. 2023-24 ఇదే క్యూ2లో రూ.39,500 కోట్ల ఎన్ఐఐ ప్రకటించింది. గడిచిన సెప్టెంబర్ త్రైమాసికంలో ఎస్‌బిఐ స్థూల రుణాలు 15 శాతం పెరిగి రూ.39.2 లక్షల కోట్లకు చేరాయి. డిపాజిట్లు 9 శాతం వృద్ధితో రూ.51.17 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. క్రితం క్యూ2లో వ్యక్తిగత రుణాలు 13.66 శాతం పెరిగి రూ.7,64,141 కోట్లుగా నమోదయ్యాయి. కరెంట్ ఎకౌంట్, సేవింగ్ ఎకౌంట్ డిపాజిట్లు 4.24 శాతం వృద్ధితో రూ.19,65,899 కోట్లుగా ఉన్నాయి. బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 2.13 శాతానికి తగ్గాయి. గతేడాది ఇదే త్రైమాసికం ముగింపు నాటికి 2.55 శాతం ఎన్‌పిఎలు నమోదయ్యాయి. ఇదే సమయంలో 0.57 శాతంగా ఉన్న నికర నిరర్థక ఆస్తులు 0.53 శాతానికి తగ్గాయి. పారు బకాయిల కోసం రూ.4,506 కోట్ల కేటాయింపులు చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రుణాల్లో 14-16 శాతం వృద్ధి ఉండొచ్చని ఎస్‌బిఐ ఛైర్మన్ సిఎస్ శెట్టి పేర్కొన్నారు. అయితే డిపాజిట్లలో మాత్రం 10-11 శాతం పెరుగుదల ఉండొచ్చని.. ఇంతక్రితం ఈ అంచనా 12-13 శాతంగా ఉందన్నారు. కార్పొరేట్ల రుణాల్లో తగ్గుదల ఉండొచ్చని శెట్టి ఆందోళన వ్యక్తం చేశారు. అన్‌సెక్యూర్డ్ రుణాల్లోనూ మందగింపు చోటు చేసుకోవచ్చన్నారు.

ఎల్ఐసికి రూ.7,621 కోట్ల లాభాలు

- రూ.55.39 లక్షల కోట్లకు ఆస్తులు

న్యూఢిల్లీ : దిగ్గజ జీవిత బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి) 2024-25 సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో రూ.7,621 కోట్ల నికర లాభాలు ప్రకటించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.7,925 కోట్ల లాభాలు నమోదు చేసింది. దీంతో పోల్చితే గడిచిన క్యూ2 లాభాల్లో 4 శాతం తగ్గుదల చోటు చేసుకుంది. ఇదే సమయంలో నికర ప్రీమియం ఆదాయం మాత్రం 11 శాతం పెరిగి రూ.1.19 లక్షల కోట్లకు ఎగిసింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.1.07 లక్షల కోట్ల ప్రీమియం ఆదాయం చోటు చేసుకుంది.

గడిచిన క్యూ2లో పెట్టుబడులపై ఆదాయం 16 శాతం పెరిగి రూ.1.08 లక్షల కోట్లుగా ఉంది. ఇది గతేడాది క్యూ2లో రూ.93,942 కోట్లుగా నమోదయ్యింది. క్రితం సెప్టెంబర్ త్రైమాసికంలో సంస్థ తొలి ఏడాది ప్రీమియం ఆదాయం 12 శాతం పెరిగి రూ.11,201 కోట్లకు చేరగా.. గతేడాది ఇదే కాలంలో రూ.9,988 కోట్లుగా ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రథమార్థంలో మొత్తంగా 91.70 లక్షల వ్యక్తిగత పాలసీలను విక్రయించింది. 2024 సెప్టెంబర్ ముగింపు నాటికి ఎల్ఐసి అసెట్స్ అండర్ మేనేజ్‌మెంట్ (ఎయుఎం) ఆస్తులు 17 శాతం వృద్ధితో రూ.55.39 లక్షల కోట్లకు చేరింది.

హల్దీరామ్ భుజియావాలాలో పాంటోమత్ పెట్టుబడులు

హైదరాబాద్ : కోల్‌కతాకు చెందిన హల్దీరామ్ భుజివాలా లిమిటెడ్ రూ.235 కోట్ల నిధులు సమీకరించినట్లు వెల్లడించింది. పాంటోమత్ భారత్ వాల్యూ ఫండ్ (బివిఎఫ్) మైనారిటీ వాటా కోసం కంపెనీలో పెట్టుబడి పెట్టినట్లు పేర్కొంది. హల్దీరామ్ భుజివాలా లిమిటెడ్ తన ఉత్పత్తులను ప్రభుజీ బ్రాండ్ క్రింద విక్రయిస్తోంది.

తగ్గిన టాటా మోటార్స్ లాభాలు

ముంబయి : దిగ్గజ ఆటోమొబైల్ కంపెనీ టాటా మోటార్స్ 2024-25 సెప్టెంబర్‌తో ముగిసిన రెండో త్రైమాసికం (క్యూ2)లో 11.18 శాతం తగ్గుదలతో రూ.3,343 కోట్ల లాభాలు ప్రకటించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.3,764 కోట్ల నికర లాభాలు సాధించింది. గడిచిన క్యూ2లో కంపెనీ రెవెన్యూ 3.5 శాతం తగ్గి రూ.1,01,450 కోట్లుగా చోటు చేసుకుంది. వాణిజ్య వాహన అమ్మకాల రెవెన్యూలో 13.9 శాతం తగ్గుదల చోటు చేసుకుంది.

MSME TECHNOLOGY CENTRE (Visakhapatnam)
(A Govt of India Society - Ministry of MSME)
SPONSERED TRAINING PROGRAMME - CAPACITY BUILDING TO ENHANCE EMPLOYABILITY AMONG THE YOUTH OF INDIA"
MSME Technology Centre (Visakhapatnam) has organized Training Programme under IDEMI - Ministry of Electronics and Information Technology (MeitY).

S. No.	Name of the Course	Course Duration In Hrs.	No. of Trainees	Min. Qualification Age Limit
1.	Sr. Technician (Mechatronics) NSQF Level: 4.5	600	25 - 30 (Per Batch)	10+ 3 Years Diploma in (Mech /EEE/ECE/ EIE/Production or Equivalent) candidates with higher qualification may be preferred. However admission will be confirmed subjected to fulfillment of Criteria.

For Admissions Contact: 9550292419(Nodal Officer)//08924-282600
Email: hodmechatronics@msmetcvizag.org/ mkkasi71@gmail.com
Note: Lodging & Boarding to be arranged by the candidates at his own cost.
FREE For SC, ST, OBC, EWS & WOMEN
Plot No.6, Industrial Corridor-Pudi, Atchutapuram, Visakhaptnam, Andhra Pradesh - 531011
Visit us at :
Website: http://msmetcvizag.org/
SCAN QR CODE FOR REGISTRATIONS

నేడు, రేపు అంగన్‌వాడీల రాష్ట్ర సదస్సు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అంగన్‌వాడీల సమస్యలకు పరిష్కారం కోరుతూ ఈ నెల 9, 10 తేదీల్లో విజయవాడ బందరు రోడ్డులోని ఎంబివికెలో రాష్ట్ర సదస్సు నిర్వహించనున్నట్లు ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) పేర్కొంది. అంగన్‌వాడీ ఏ 50-సవాళ్లు-పురోభివృద్ధికి మార్గాలు, ప్రీ స్కూల్ బలోపేతం చేయాలని, 42 రోజుల సమ్మె మినిట్స్ కాపీ అమలు చేయాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలనే డిమాండ్‌తో ఈ సదస్సును నిర్వహిస్తున్నట్లు యూనియన్ పేర్కొంది. ఈ మేరకు యూనియన్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది.

ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, స్త్రీ శిశుసంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎ సూర్యకుమారి, డైరెక్టర్ ఎం వేణుగోపాల్‌రెడ్డి హాజరుకానున్నారు. ఉపన్యాసకులుగా ఎఐడబ్ల్యుఎఫ్ అఖిలభారత ప్రధాన కార్యదర్శి ఎఆర్ సింధు, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు, రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు, ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి రమాదేవి, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ కన్వీనరు కె ధనలక్ష్మి, మధ్యాహ్న భోజన పథకం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి రమాదేవి వ్యవహరించనున్నారు.

పోర్టు ఆస్పత్రి ప్రయివేటీకరణ టెండర్ల రద్దుకు ధర్నా

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

పోర్టు గేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న నాయకులు, పోర్టు కార్మికులు

విశాఖపట్నం పోర్టు ఆస్పత్రిని ప్రయివేటు వారికి ఇచ్చేందుకు పిలిచిన టెండర్లను రద్దు చేయాలని పోర్టు అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యాన పోర్టు గేట్ వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విఎస్.పద్మనాభరాజు, బి.లక్ష్మణరావు, బి.జగన్ (సిఐటియు), బిసిహెచ్.మసేన్ (ఎఐటియుసి), డికె.శర్మ, కె.మంగయ్య నాయుడు (హెచ్ఎంఎస్), ఎన్.కనకారావు (సిఎఫ్‌టియుఐ), జి.చందరరావు (ఐఎన్‌టియుసి), బి.రవిశంకర్ (బిఎంఎస్) మాట్లాడారు. పోర్టు ఆస్పత్రిని ప్రయివేటుపరం చేయొద్దని 39 రోజులుగా అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆస్పత్రి వద్ద రిలే నిరాహార దీక్షలు జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా పోర్టు సొంత నిధులతో ఆస్పత్రిని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. 1984లో పోర్టు గోల్డెన్ జూబ్లీ హాస్పిటల్‌ను సాలిగ్రాంపురంలో 150 పడకల సామర్థ్యంతో నిర్మించారని, అది దశాబ్దాలుగా 40 వేల మందికి సేవలందిస్తోందని గుర్తు చేశారు. అటువంటి పోర్టు ఆస్పత్రిని పిపిపి పద్ధతిలో 300 పడకల మల్టీ డిసిప్లైనరీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిగా మార్చేందుకు ప్రయివేటుకు అప్పగించడం దారుణమన్నారు. ప్రయివేటీకరణ నిర్ణయాన్ని పోర్టులో ఉన్న యూనియన్లన్నీ వ్యతిరేకించినా కేంద్ర ప్రభుత్వం, పోర్టు యాజమాన్యం ఏకపక్షంగా టెండర్లను ఓపెన్ చేసేందుకు ప్రయత్నించడం దుర్మార్గమన్నారు. పోర్టుల్లో పిపిపి, బిఒటి విధానాలు విఫలమయ్యాయని గతంలో స్వయంగా కాగ్ మొట్టికాయలు వేసిన విషయాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు కె.సత్యనారాయణ, రామలింగేశ్వరరావు, సిహెచ్.త్రినాథరావు, జె.సత్యనారాయణ పాల్గొన్నారు.

అల్లు అర్జున్‌తో థమ్స్ అప్ భాగస్వామ్యం

న్యూఢిల్లీ : శీతల పానియాల బ్రాండ్ థమ్స్‌అప్ హీరో అల్లు అర్జున్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు ప్రకటించింది. ఆయనతో కలిసి ప్రత్యేక టీజర్‌ను విడుదల చేసినట్లు పేర్కొంది. అల్లు అర్జున్ అపారమైన అభిమానుల ఫాలోయింగ్‌ను ఆకర్షించడంతో పాటు, సాహసం వినియోగదారులతో థమ్స్ అప్ కనెక్ట్ అవ్వడానికి టీజర్ సహాయపడుతుందని కోకా కోలా ఇండియా ప్రతినిధి సుమేలీ ఛటర్జీ పేర్కొన్నారు.

HDFC BANK
We understand your world
రిజిస్టర్డ్ ఆఫీసు: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపత్ మార్గ్, లోయర్ ప్యారెల్(వెస్ట్), ముంబయి-400013 మరియు దీని మరొక ఆఫీసు: రిటైల్ పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్: హెడ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, 1వ అంతస్తు, ఐ-థింక్ టెక్నో క్యాంపస్, కంజురమార్గ్ (ఈస్ట్), ముంబయి-400042.

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌కు తాకట్టుపెట్టిన సెక్యూరిటీల విక్రయానికి సంబంధించిన విక్రయాపు సమాచారం మరియు బహిరంగ ప్రకటన

దిగువ పేర్కొన్న హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ ("ది బ్యాంక్") యొక్క రుణగ్రహీతలకు తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వద్ద తనఖాపెట్టి రుణ స్వభావం/సెక్యూరిటీలపై ఓవర్‌డ్రాఫ్టుల రూపంలో రుణ సౌకర్యం పొందిన సెక్యూరిటీల గురించి దిగువ విధంగా చూపబడినవి.
లోన్ అగ్రిమెంట్ ప్రకారం బకాయి ఉన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో రుణగ్రహీత విఫలమైన కారణంగా, దిగువ పేర్కొన్న రుణ ఖాతా నెంబర్లు డెలింక్వెంట్ స్థితిలో ఉన్నాయి. దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు బ్యాంక్ నుంచి అనేక నోటీసులు పంపడం జరిగింది, చివరిగా దిగువ చూపబడిన తేదీల్లో సేల్ నోటీసు పంపబడింది. దిగువ పేర్కొన్న రుణ ఖాతాలకు సంబంధించి బకాయి ఉన్న మొత్తాన్ని 7రోజుల్లోపు తిరిగి చెల్లించాలి, ఒకవేళ నిర్దిష్ట గడువులోపు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించకపోయినట్టయితే బ్యాంక్ వారు ఇకపై ఎలాంటి నోటీసు జారీ చేయకుండా తనఖాపెట్టిన సెక్యూరిటీలను విక్రయించనున్నారు.
ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్‌కు బకాయి ఉన్న మొత్తాలను తిరిగిచెల్లించడంలో రుణగ్రహీతలు అశ్రద్ధచేసి విఫలమయ్యారు కాబట్టి లోన్ అగ్రిమెంట్ ప్రకారం రుణగ్రహీత బ్యాంక్ వద్ద తనఖాపెట్టిన సెక్యూరిటీలను తమకు ఉన్నహక్కులను సద్వినియోగం చేసుకొని **16 నవంబర్, 2024** తేదీన లేదా ఆ తరువాత బకాయిలను రాబట్టుకునే క్రమంలో విక్రయించనున్నారు. రుణగ్రహీతలకు తెలియజేయునది ఏమనగా ఏ క్షణంలోనైనా బ్యాంక్ వారు తనఖాపెట్టిన సెక్యూరిటీల విలువ స్టాక్ మార్కెట్ అనుగుణంగా తగ్గినట్టయితే ఒక క్యాలెండర్ ఒకరోజు (1)లోపు సదరు సెక్యూరిటీలను ఎలాంటి నోటీసు ఇవ్వకుండా విక్రయించే అధికారం బ్యాంక్ వారికి ఉంటుందని తెలియజేయనైనది.
తనఖాపెట్టిన సెక్యూరిటీలను విక్రయించిన తర్వాత కూడా బ్యాంక్‌కు రావాల్సిన బకాయి మొత్తం సరిపోక పోయినట్టయితే మిగతా మొత్తాన్ని రుణగ్రహీత/లు బ్యాంక్‌కు చెల్లించాల్సి ఉంటుంది.

క్ర సం.	రుణ ఖాతా నెంబర్	రుణగ్రహీతల పేరు	6 నవంబర్, 2024 నాటికి బకాయి మొత్తం	అమ్మకపు నోటీసు తేది
1	XXXX4039	వెంకట రాజేంద్ర ప్రసాద్ ఎం	64,965.21	06-Nov-24
2	XXXX2664	భూరాజు జడల	1,98,327.70	28-Oct-24

తేది: 09-11-2024
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్
సం/-
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్

సైబర్ సెక్యూరిటీపై శ్రీసిటీలో సదస్సు

ప్రజాశక్తి - వరదయ్యపాలెం

సైబర్‌క్రైం, సైబర్ సెక్యూరిటీపై శ్రీసిటీలో అవగాహనా సదస్సు శుక్రవారం జరిగింది. జిల్లా పోలీసు శాఖ, సైబర్ నేర విభాగం, శ్రీసిటీ సంయుక్త ఆధ్వర్యంలో వివిధ పరిశ్రమల ఐటి, మానవ వనరుల మేనేజర్లకు అవగాహన కల్పించారు. హైదరాబాద్‌లోని సైబర్ సెక్యూరిటీ నిపుణులు ఐఎల్ నరసింహారావు సైబర్ నేరాలు, బెదిరింపులు, నివారణా చర్యలపై వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీసిటీ సెక్యూరిటీ, విజిలెన్స్ విభాగాధికారి వై.రమేష్, డిఎస్‌పి పైడేశ్వరరావు పాల్గొన్నారు. శ్రీసిటీ సిఐ బివి శ్రీనివాసులు, శ్రీసిటీ పరిశ్రమలకు చెందిన 120 మంది హెచ్‌ఆర్ మేనేజర్లు, ఎగ్జిక్యూటివ్‌లు పాల్గొన్నారు.

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ♦ DEPOSITS Translating Dreams into Reality

40-5-19/17, 1వ అంతస్తు, సిద్ధార్థ కాలేజి బస్టాప్ దగ్గర, మొగల్‌రాజపురం, విజయవాడ - 520010. ఫోన్ : 0866-2474781, సెల్ : 7625079119

Email: vijaywada@canfinhomes.com. CIN:L8511OKA1987PLC008699

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

APPENDIX- IV-A [see proviso to rule 9 (1)]

(సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద నిబంధన 9(1) ప్రకారం, బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తి అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.)

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీత (లు) మరియు హామీదారు (లు) ఈ దిగువ తెలిపిన స్థిరాస్తులు తనఖా / చార్జ్డ్, సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి ఉంచబడినవి. సదరు ఆస్తులు అధీకృత అధికారి, **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్**, విజయవాడ బ్రాంచి వారిచే భౌతికముగా స్వాధీనత చేసుకోబడి **తేది. 26-11-2024**న "ఎక్కడ ఉన్నది అక్కడే", "అక్కడ ఏమున్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా సరే" అనే ప్రాతిపదికపై వేలం ద్వారా అమ్మకం జరుపబడును. కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారిచే **శ్రీమతి నాగ సుభాషిణి జూలూరు (అప్లికెంట్), శ్రీ మాధవరావు జూలూరు (కో అప్లికెంట్)**, చిరునామా : 12-50, రింగ్ సెంటర్, ఇబ్రహీంపట్నం, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520221 వార్లను ది. 08-11-2024 నాటికి **రూ. 27,64,697/- (అక్షరాలా ఇరవై ఏడు లక్షల అరవై నాలుగు వేల ఆరు వందల తొంభై ఏడు రూపాయలు మాత్రమే)** వసూలు కొరకు, తదుపరి వడ్డీ మరియు ఇతర అన్ని ఛార్జీలతో సహా. **రిజర్వు ధర : రూ. 18,70,000/- (అక్షరాలా పద్దెనిమిది లక్షల డెబ్భై వేల రూపాయలు మాత్రమే)** మరియు **ధరావత్తు సొమ్ము రూ. 1,87,000/- (అక్షరాలా ఒక లక్ష ఎనభై ఏడు వేల రూపాయలు మాత్రమే)** గా నిర్ణయించడమైనది.

స్థిరాస్తి వివరములు :

కృష్ణా జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్, ఇబ్రహీంపట్నం గ్రామం మరియు పంచాయితీ, ఎల్.పి. నెం. 43/82, ఆర్.ఎస్.నెం. 205/1బి, 205/3బి, 205/1సి, 205/3ఎ, 205/3బి, 205/4ఎ, 205/4బి వద్ద ప్లాట్ నెం. 6 వద్ద మొత్తం 260 చ॥గ॥లు (217.39 చ॥మీ॥లు) విస్తీర్ణంలో నిర్మించిన అపార్ట్‌మెంట్ నందు అవిభక్త వాటా 40 చ॥గ॥లు (33.44 చ॥మీ॥లు) రెసిడెన్షియల్ స్థలంతో పాటు అందలి ప్లింత్ ఏరియా 820 చ॥అ॥లు, కామన్ ఏరియా 110 చ॥అ॥లు మరియు 20 చ॥అ॥ల టు వీలర్ పార్కింగ్ ఏరియాతో సుబ్రహ్మణ్యేశ్వర రెసిడెన్సీ నందు రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం. ఎస్-1కి చెందిన రెసిడెన్షియల్ ఫ్లాట్ దానికి చెందిన అన్ని రకాల ఈజ్‌మెంట్ హక్కులతో సహా. **స్థలమునకు హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం. 7 - 65 అ॥, **దక్షిణం :** ఇతరుల ఆస్తి - 34 అ॥, **పడమర :** ప్లాట్ నెం. 5 - 65 అ॥, **ఉత్తరం :** 33 అ॥ వెడల్పు రోడ్డు - 38 అ॥. **ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు :** శూన్యాకాశము, **దక్షిణం :** శూన్యాకాశము, **పడమర :** శూన్యాకాశము, **ఉత్తరం :** కామన్ కారిడార్.

ఏవైనా ఇతర తనఖాలు : లేవు. (Google Co-ordinates :16.584202; 80.1515996)

అమ్మకం పూర్తి నియమములు మరియు నిబంధనలు కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారి అధికారిక వెబ్‌సైట్ : (https:www.canfinhomes.com/SearchAuction.aspx) నందు ఇవ్వబడినవి.

ఈ-వేలంలో పాల్గొనడానికి www.bankeauctionwizard.comలింకును చూడగలరు.

తేది : 08-11-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

ఈక్విటస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

equitas Small Finance Bank

(గతంలో ఈక్విటస్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరుగలది)

రిజిస్టర్డు ఆఫీసు : నం.769, స్పెన్సర్ ప్లాజా, 4వ అంతస్తు, ఫేజ్-2, అన్నా శాలై, చెన్నై, టిఎన్-600 002. ఫోన్ : 044-4299 5000 / 044-4299 5050.

స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్కల రూల్ 8(6) & 9తో చదువబడే సార్ఫసీ యాక్ట్, 2002 క్రింద.

ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టుపెట్టబడినది, వేటినైతే ఈక్విటస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిచేత స్వాధీనంచేసుకోబడినది, దిగువ రుణగ్రహీతల నుండి ఈక్విటస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్‌కు గల దిగువ పేర్కొన్న బకాయి మొత్తాలుగా **05.11.2024** నాటికి గా **రూ.6,55,94,772/- (రూపాయలు ఆరు కోట్ల యాభై ఐదు లక్షల తొంభై నాలుగు వేల ఏడు వందల డెబ్బై రెండు మాత్రమే)**లను **06.11.2024** నుండి తదుపరి వడ్డీతోసహా రికవరీచేయుట కొరకు **"ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే ఉంటుంది"** ప్రాతిపదికన **11.12.2024** న విక్రయించబడుతుంది.

క్రసం.	ఖాతా నం.లు	రుణగ్రహీత పేరు	బకాయి మొత్తాలు రూ.లలో
1	200001152237, 100TL31202090001	సన్‌రైస్ సిటీ	4,05,53,676/-.
2	200001152033, 200001357483	చంద్ర ఆర్కేడ్	2,50,41,096/-.
		మొత్తం	6,55,94,772/-

1) మెసర్స్ సన్‌రైస్ సిటీ : 1. మెసర్స్ సన్‌రైస్ సిటీ ప్రతినిధియైన దీని మేనేజింగ్ పార్టనర్ శ్రీ శ్రీనివాస రావు బందారు, డోర్ నం.లు 11-419, 11-418, కృష్ణా నగర్, పాత చెక్ పోస్టు సెంటర్, కానూర్, బందర్ రోడ్, విజయవాడ, ఆం.ప్ర.-520 007. **2. శ్రీ శ్రీనివాస రావు బందారు, తండ్రి భావన రుషి బందారు,** మరియు **3. శ్రీమతి బందారు శివ మల్లేశ్వరి, భర్త శ్రీ శ్రీనివాస రావు,** ఇరువురి నివాస చిరునామా: డోర్ నం.52-2-20, ఫ్లాట్ నం.207, అరుణ టవర్స్, లొయొల కాలేజి రోడ్, సాయి మెస్ దగ్గర, గునదాల, విజయవాడ, ఆం.ప్ర.-520 008. **4. శ్రీమతి బందారు కవిత, భర్త శ్రీ చంద్,** డోర్ నం.23-39-49, లక్ష్మినగర్, డ్రైనేజి పంపింగ్ స్టేషన్ ఎదురుగా, సత్యనారాయణపురం, విజయవాడ, ఆం.ప్ర.-520 011. **2) మెసర్స్ చంద్ర ఆర్కేడ్, 1. శ్రీ బందారు శ్రీనివాస రావు, యజమాని : చంద్ర ఆర్కేడ్,** డోర్ నం.27-6-79, ప్రకాశం రోడ్, గవర్నర్‌పేట్, విజయవాడ, ఆం.ప్ర-520002. **2. శ్రీ శ్రీనివాస రావు బందారు తండ్రి శ్రీ భావన రుషి బందారు,** మరియు **3. శ్రీమతి బందారు శివ మల్లేశ్వరి, భర్త శ్రీ శ్రీనివాస రావు,** ఇరువురి నివాస చిరునామా: డోర్ నం.52-2-20, ఫ్లాట్ నం.207, అరుణ టవర్స్, లొయొల కాలేజి రోడ్, సాయి మెస్ దగ్గర, గునదాల, విజయవాడ, ఆం.ప్ర.-520 008.

స్వాధీనతా స్థితి	భౌతిక స్వాధీనం
రిజర్వు ధర	**ఆస్తి నం.1 - రూ. 4,25,00,000/- (రూపాయలు నాలుగు కోట్ల ఇరువై ఐదు లక్షలు మాత్రమే) ఆస్తి నం.2 - రూ. 55,00,000/- (రూపాయలు యాభై ఐదు లక్షలు మాత్రమే)**
ధరావత్తు డిపాజిట్	**ఆస్తి నం.1 - రూ. 42,50,000/- (రూపాయలు నలభై రెండు లక్షల యాభై వేలు మాత్రమే) ఆస్తి నం.2 - రూ. 5,50,000/- (రూపాయలు ఐదు లక్షల యాభై వేలు మాత్రమే)**
గుణాంకం మొత్తాలు	**రూ.10,000/- (మీ బిడ్ ఆఫర్‌ను మెరుగుపరుచుకొనుటకు)**
పరిశీలన తేది & సమయం	11.11.2024 నుండి 09.12.2024 వరకు- ఉ॥ 10.00గం. నుండి సా॥ 04.00గం.లు. (సంప్రదించాల్సిన నం : శ్రీ ఎ. శివశంకర్- మొబైల్ నం. 98846 55547, శ్రీ సింహాద్రి వీర రాఘవేంద్ర రావు- మొబైల్ నం. 90326 12007)
కావలసిన పత్రాలతోపాటు ధరావత్తు దాఖలుచేయుట కొరకు చివరి తేది & సమయం	**10/12/2024 – 1 PM**
ఇ-వేలం అమ్మకం తేది& సమయం	ఆస్తి నం. 1 - 11.12.2024 - మ॥ 02.30గం.ల నుండి మ॥ 03.30గం.లు. ఆస్తి నం. 2 - 11.12.2024 - మ॥ 03.30గం. లనుండి సా॥ 04.30గం.లు
ఇ-వేలం పోర్టల్ పేరు	**https://www.bankeauctions.com**
సంప్రదించాల్సిన చిరునామా	**అధీకృత అధికారి (ఎంఎస్ఎంఇ-లీగల్), ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, 4వ అంతస్తు, ఫేజ్-2, నం.769, స్పెన్సర్ ప్లాజా, అన్నా శాలై, చెన్నై-600 002.**

సెక్యూరిటీ ఆస్తుల వివరణ :

ఆస్తి-1 : శ్రీ బి. శ్రీనివాస రావుకు స్వంతమైన వాణిజ్య ఆస్తి.

దానిపై ప్రస్తుత& తదుపరి నిర్మాణాలన్నింటితో కృష్ణా జిల్లా, గునదాల, జిల్లా రిజిస్ట్రార్ విజయవాడ ఈస్ట్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ, దుర్గయ్య వీధి మరియు ప్రకాశం రోడ్‌ల యొక్క గవర్నర్‌ఫేట మూల వద్దగల ఎన్.టి.ఎస్.నం.336, రెవెన్యూ వార్డు నం.9, పాత మున్సిపల్ వార్డు నం.18, ప్రస్తుత మున్సిపల్ వార్డు 23, పాత అసెస్మెంట్ నం.2232, సబ్సీక్వెంట్ అసెస్మెంట్ నం.20331, ప్రస్తుత అసెస్మెంట్ నం.181179, డోర్ నం.లు 27-19-47, 27-6-79, 27-6-80లో 263.0 చ.గ.ల విస్తీర్ణంతో ల్యాండ్ పై ఆస్తి యొక్క మొత్తం భాగం. **సదరు ఆస్తి యొక్క నలుమూలలు:** ఉత్తరం: తుల్లూరు కుటుంబ రావు (పాత) ఆస్తి, అన్నపూర్ణ కన్‌స్ట్రక్షన్స్ (కొత్త) ఆస్తి, దక్షిణం: ప్రకాశం రోడ్డు అనగా మున్సిపల్ రోడ్, తూర్పు : దుర్గయ్యవీధి అనగా మున్సిపల్ రోడ్, పడమర: యేపూరి సరోజిని దేవి ఆస్తి. **ఆస్తి-2 : శ్రీమతి బందారు శివ మల్లేశ్వరిచే స్వంత మైన నివాస ఆస్తి :** దానిపై ప్రస్తుత & తదుపరి నిర్మాణాలన్నింటితో కృష్ణా జిల్లా, గునదాల, జిల్లా రిజిస్ట్రార్ విజయవాడ ఈస్ట్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ, గునదాల వద్దగల ఆర్ఎస్ నం.312/1, 312/2, 312/3, డోర్ నం.378/3, 324/3లో 2250.6చ.గ.ల పూర్తి విస్తీర్ణంనకుగాను 41.0 చ.గ.ల విడదీయలేని ఉమ్మడి విస్తీర్ణంతోపాటు 1100.00చ.అ.ల నిర్మాణ ఏరియా, 50.0 అ.ల ఉమ్మడి ఏరియా, 60.0 అ.ల పార్కింగ్ ఏరియాతో "కొల్లిపార వారి అరుణ టవర్స్" నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నం.507గల ఆస్తి యొక్క మొత్తం భాగం. **సదరు ల్యాండ్ యొక్క నలుమూలలు :** ఉత్తరం : యలమంచిలి సుబ్బారావు & నూతనపాటి వైకుంఠం & ఇతరుల ఆస్తి, దక్షిణం: కొల్లిపార కృష్ణ వెన్నమ & ఇతరుల ఆస్తి, తూర్పు: తుల్లూరు వెంకట సుబ్బయ్య & ఇతరుల ఆస్తి, పడమర: 60.00 అ.ల వెడల్పు రోడ్డు. **ఫ్లాట్ యొక్క నలుమూలలు :** ఉత్తరం : లిఫ్టు & ఒపెన్ టు స్కై, దక్షిణం : ఒపెన్ టు స్కై, తూర్పు : ఒపెన్ టు స్కై, పడమర: ఉమ్మడి కారిడార్ & ఒపెన్ టు స్కై. దానిపై అన్ని ఈజిమెంటరీ/మూమూలు అనుబంధ హక్కులు మరియు రెండు ప్రస్తుత మరియు తదుపరి, నేలకు అటాచ్‌చేయబడిన ఏవేని వస్తువులకు పర్మినెంట్లీ ఫాస్టెనెడ్ లేదా నేలకు అటాచ్‌చేయబడిన నిర్మాణాలు & భవనాలన్నింటితోసహా.

నియమాలు & షరతులు :

ఆసక్తిగల కొనుగోలుదారులు వివరణాత్మక నియమాలు & నిబంధనల కొరకు బ్యాంకు యొక్క వెబ్‌సైట్ **www.equitasbank.com** ద్వారా ముందుకుసాగవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది. ప్రస్తుత నోటీసును కూడా బ్యాంక్ యొక్క అఫీషియల్ వెబ్‌సైట్ పై **www.equitasbank.com** వద్ద అప్‌లోడ్ చేయబడినది.

1. వేలం అమ్మకం అనునది వెబ్‌సైట్ **https://www.bankeauctions.com** ద్వారా 'ఆన్‌లైన్ ఇ-వేలం' బిడ్డింగ్ నిర్వహించబడుతుంది.

గమనిక : 1) గెలుపొందిన బిడ్డరుదారు అమ్మకపు చర్యలు ముగిసిన తరువాత అదేరోజున వెంటనే లేదా అమ్మకపు మరుసటి పనిదినమున పై నిర్ణయించిన విధానంలో కొనుగోలుచేసిన మొత్తాలు (ధరావత్తు కలిపి)లో 25%ను చెల్లించవలసి ఉంటుంది.
2) ఇప్పటికే చెల్లించిన ధరావత్తుతో కలిపి పై సదరు 25%ను చెల్లించుటలో విఫలం చెందిన పక్షంలో, బ్యాంకు బిడ్‌ఫారంతోపాటు చెల్లించిన ధరావత్తు మొత్తంలో 50%ను డిడక్ట్‌చేయు హక్కులు కలిగియుంది.

2. బిడ్డరుదారులు వారి బిడ్స్ సమర్పించుటకు ముందు వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నియమాలు & షరతుల కొరకు వెబ్‌సైట్ **https://www.bankeauctions.com** ద్వారా ముందుకు సాగవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది మరియు ఇ-వేలం, అమ్మకపు చర్యల్లో పాల్గొనగలరు.

రుణగ్రహీతలు / సహ-రుణగ్రహీతలు / హామీదారులకు అమ్మకపు ప్రకటన (ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) క్రింద)

ఇందుమూలంగా మీకు నోటీసు ఇవ్వడమేమనగా, ఆస్తుల అమ్మకం కొరకు నిర్ణయించిన తేదిన మరియు సార్ఫసీ యాక్ట్, 2002 క్రింద విక్రయించబడును. ధరావత్తు డిపాజిట్‌చేయుటతో సహా దాని నియమాలు & షరతులపై నిర్వహించుటకు అమ్మకంలో మీరు కూడా పాల్గొనవచ్చును లేదా తగిన కొనుగోలుదారులను తేవచ్చును.

తేది : 07.11.2024 అధీకృత అధికారి,
ప్రదేశం : చెన్నై ఈక్విటస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

ఎమ్మెల్సీ ఎన్నికపై సందిగ్ధం

- ధీమా వ్యక్తం చేస్తున్న సిట్టింగ్ ఎమ్మెల్సీ రఘురాజు
- పోటీకి సై అంటూ రెండో సెట్ నామినేషన్ దాఖలు చేసిన శంబంగి

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

విజయనగరం జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై తీవ్ర సందిగ్ధత నెలకొంది. కోర్టు ఆదేశాలతో తానే ఎమ్మెల్సీ పదవిలో కొనసాగుతానంటూ ఎలాంటి ఢోకా లేదంటూ ఇందుకూరి రఘురాజు ధీమా వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు వైసిపి తరపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు కూడా స్థానిక సంస్థల్లో అవకాశాలతో గెలుపు తనదేనంటూ ముందుకు సాగుతున్నారు. ఇంకోవైపు కోర్టు ఆదేశాల తరువాత కూడా ఎన్నికల సంఘం వెనక్కి తగ్గినట్టు కనిపించడం లేదు. నామినేషన్ల స్వీకరణ మొదలుకుని, ఎన్నికల ఏర్పాట్లు వరకు యథాతథంగా ముందుకు సాగుతున్నాయి. ఎన్నికల కోడ్ పక్కాగా అమలు చేయాలని ఎన్నికల అధికారి (జిల్లా కలెక్టర్) డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కూడా ఇటీవల ప్రకటించారు. దీంతో, ఈ ఎన్నికల వ్యవహారంపై తీవ్ర సందిగ్ధత, అయోమయ పరిస్థితులు నెలకున్నాయి. జిల్లాలో 549 ఎంపిటిసి, 34 జెడ్‌పిటిసి, 160 కౌన్సిలర్, కార్పొరేటర్, 9 నియోజకవర్గ స్థానాలు ఉన్నాయి. ఈ లెక్కన మొత్తం 743 మంది ఓటర్లు కాగా, ఇందులో 9మంది ఎంపిటిసి సభ్యులు రాజీనామా చేయడంతో ఆ స్థానాలు ఖాళీగా ఉన్నాయి. దీంతో, ప్రస్తుత ఓటర్లు మాత్రం 734మంది. ఇందులో అత్యధికంగా వైసిపికి చెందిన వారు 579 మంది ఉన్నారు. టిడిపికి మిగిలినవారు కేవలం 155 మంది మాత్రమే. ఈ నేపథ్యంలో టిడిపి నుంచి పోటీచేసేందుకు నాయకులెవరూ ఆసక్తి చూపడం లేదు. ఒకరిద్దరు అవకాశం ఇస్తే పోటీచేస్తామంటూ ప్రకటనలు చేస్తున్నా 'ఓడిపోయేకన్నా ఒసిలిపోతే మేలు' అన్న రీతిలో టిడిపి వ్యవహరిస్తోంది. దీంతో, తమ గెలుపు అనివార్యమంటూ వైసిపి నాయకులు, క్రియాశీలక కార్యకర్తలు చెబుతున్నారు. ఇందుకు తగ్గట్టే వైసిపి అభ్యర్థి గురు, శుక్రవారాల్లో ఒక్కొక్కటి చొప్పున రెండు సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. 11న మరో సెట్ కూడా నామినేషన్లు వేయనున్నట్టు సమాచారం. అసలు ఎన్నిక జరిగితే కదా అంటూ ఎమ్మెల్సీ రఘురాజు, ఆయన అనుచరులు, టిడిపిలోని కొందరు నాయకులు అంటున్నారు.

గత ప్రభుత్వంలో వైసిపి తరపున స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఇందుకూరి రఘురాజు ఎన్నికైన విషయం విదితమే. శాసనమండలి ప్రకారం ఆయన 2027 నవంబర్ 31వరకు కొనసాగాల్సివుంది. కానీ, గడిచిన సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు సాగించారన్న అభియోగంతో అదే పార్టీకి చెందిన పాలవలస విక్రాంత్ శాసన మండలి చైర్మన్ మోషేన్‌రాజుకు ఫిర్యాదు చేశారు. దీంతో, శాసన మండలి చైర్మన్ అనర్హత వేటు విధించి ఈ ఏడాది జూన్ 2న డిస్మిస్ చేసిన సంగతి విదితమే. దీనిపై రఘురాజు అప్పట్లోనే కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆరువారాలపాటు స్టే విధించింది. ఈ విషయమై బుధవారం (ఈనెల 6న) కోర్టు తీర్పునివ్వాల్సి ఉన్నప్పటికీ, 3వ తేదీనే ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానానికి షెడ్యూల్ విడుదల చేసింది. వెంటనే కోడ్ అమల్లోకి వచ్చింది. వాస్తవానికి కోర్టు వాయిదా మూడు రోజులు ఉండగా తెలిసి కూడా ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేయడం, 6వ తేదీన సిట్టింగ్ ఎమ్మెల్సీకి అనుగుణంగా కోర్టు తీర్పు వెలువడం వంటి కారణాలతో ఎన్నికల ప్రక్రియపై అధ్యయంతో ఉత్కంఠంగా ఎదురు చూస్తున్నారు.

శంబంగి రెండోసెట్ నామినేషన్ దాఖలు

(చిలకలూరిపేట యస్ఆర్ఓ నందు రిజిష్టర్డ్ బహుమతి దస్తావేజు నెం.3320/2005 ద్వారా శ్రీ పఠాన్ జాఫర్ ఖాన్ పేరునగల ఆస్తి). నరసరావుపేట ఆర్.డి., చిలకలూరిపేట సబ్-జిల్లా, చిలకలూరిపేట మునిసిపల్ బ్లాక్ నెం.10, పురుషోత్తపట్నం గ్రామము, సమీప డోర్ నెం. 10-105, డి.నెం.79 నందు 427.5 చ॥గ॥ సమానమైన లేదా 351.1 చ॥మీ॥ విస్తీర్ణముగల ప్లాట్ నెం.9 ఖాళీ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** యస్‌కె.మౌలాలి & సత్తార్‌కు చెందిన స్థలము లిమిట్ 52.0 అ॥; **దక్షిణం:** యస్‌కె.నాబి సాహెబ్‌కు చెందిన స్థలము లిమిట్ 74.0 అ॥; **పడమర:** 30 అ॥ వెడల్పుగల రోడ్డు లిమిట్ 52.0 అ॥; **ఉత్తరం:** సయ్యద్ గాలిబ్ బీ చేత అమ్మిన స్థలము లిమిట్ 74.0 అ॥. **ఈ పై హద్దుల మధ్యలోని 427.5 చ॥గ॥ సమానమైన లేదా 351.1 చ॥మీ॥ విస్తీర్ణముగల ఖాళీ స్థలము.**

షెడ్యూలు ఆస్తి నెం.6

(చిలకలూరిపేట యస్ఆర్ఓ నందు రిజిష్టర్డ్ బహుమతి దస్తావేజు నెం.767/2006 ద్వారా శ్రీ పఠాన్ జాఫర్ ఖాన్ పేరునగల ఆస్తి). నరసరావుపేట ఆర్.డి., చిలకలూరిపేట సబ్-జిల్లా, నాదెండ్ల మండలం, గణపవరం గ్రామము ఏరియా, సమీప డోర్ నెం.7-252/2, సర్వే నెం.514/ఎ నందు య॥ 0.15 సెంట్లు 189 చ॥లింకులలో య॥ 0.07 సెంట్లు, 594 చ॥లింకులకు సమానమైన 367.57 చ॥గ॥ ఖాళీ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** చల్లగుండ్ల సుబ్బయ్యకు చెందిన స్థలము లిమిట్ 83 లింకులు; **దక్షిణం:** మార్కెట్ యార్డ్‌కు చెందిన స్థలము లిమిట్ 183 లింకులు; **పడమర:** తోట వీరాంజనేయులు చేత అమ్మిన స్థలము లిమిట్ 83 లింకులు; **ఉత్తరం:** కొయ్యలగుంట మల్లిఖార్జునరావు చేత అమ్మిన స్థలము లిమిట్ 183 లింకులు.

షెడ్యూలు ఆస్తి నెం.7

(చిలకలూరిపేట యస్ఆర్ఓ నందు రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.2616/1994 ద్వారా వజ్రాల వీరమ్మ పేరునగల ఆస్తి). నరసరావుపేట ఆర్.డి., చిలకలూరిపేట సబ్-జిల్లా, చిలకలూరిపేట మునిసిపల్ బ్లాక్ నెం.9, పురుషోత్తపట్నం గ్రామము, సమీప డోర్ నెం.9-477, డి.నెం. 10, చిలకలూరిపేట మునిసిపల్ అప్రూవ్డ్ యల్.పి.నెం.132/82 నందు 265.78 చ॥గ॥ లేదా 223.26 చ॥మీ॥ విస్తీర్ణముగల ప్లాట్ నెం.11 ఖాళీ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** 10 మీ॥ వెడల్పుగల బజారు లిమిట్ 12-20 మీ॥; **దక్షిణం:** మెట్టు పాపిరెడ్డికి చెందిన ప్లాట్ నెం.12 స్థలము లిమిట్ 18.30 మీ॥; **పడమర:** గల్లా శ్రీనివాసరావుకు చెందిన ప్లాట్ లిమిట్ 12-20 మీ॥; **ఉత్తరం:** పెమ్మసాని ఆంజనేయులుకు చెందిన ప్లాట్ నెం.10 స్థలము 18.30 మీ॥.

షెడ్యూలు ఆస్తి నెం.8

(చిలకలూరిపేట యస్ఆర్ఓ నందు రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.2348/1993 ద్వారా యల్.రఘురామిరెడ్డి పేరునగల ఆస్తి). నరసరావుపేట ఆర్.డి., చిలకలూరిపేట సబ్-జిల్లా, చిలకలూరిపేట మునిసిపల్ బ్లాక్ నెం.9, పురుషోత్తపట్నం గ్రామము, సమీప డోర్ నెం.9-473/2, డి.నెం. 10 నందు 262 చ॥గ॥లలో పడమర దిశలో రిజిష్టర్డ్ బహుమతి దస్తావేజు నెం.313/2004 ద్వారా శ్రీ లంకా ఆదినారాయణకు 87.04 చ॥గ॥ బహుమతిగా ఇవ్వగా మిలిగిన 174.96 చ॥గ॥ విస్తీర్ణముగల స్థలము మరియు అందులోని ఆర్‌సిసి రూఫ్ భవనమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** సుబ్బారెడ్డికి చెందిన స్థలము లిమిట్; **దక్షిణం:** బి.అంజిరెడ్డికి చెందిన స్థలము లిమిట్ మొ॥; **పడమర:** లంకా ఆదినారాయణకు చెందిన స్థలము లిమిట్; **ఉత్తరం:** జాయింట్ బజారు లిమిట్.

షెడ్యూలు ఆస్తి నెం.9

(చిలకలూరిపేట యస్ఆర్ఓ నందు రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.312/2004 ద్వారా యల్.రఘురామిరెడ్డి పేరునగల ఆస్తి). గుంటూరు జిల్లా, నరసరావుపేట ఆర్.డి., చిలకలూరిపేట సబ్-జిల్లా, చిలకలూరిపేట మునిసిపాలిటీ, పురుషోత్తపట్నం బ్లాక్ నెం.9, డోర్ నెం. 9-475, డి.నెం. 10, సి.ఆర్.కాలనీ, 2వ లైనులో 174.09 చ॥గ॥ (146.23 చ॥మీ॥) విస్తీర్ణముగల స్థలము మరియు అందులోని ఆర్‌సిసి రూఫ్ ఇంటి ఆస్తికి సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** సంకటి సుబ్బారెడ్డికి చెందిన స్థలము లిమిట్ 71.94 అ॥; **దక్షిణం:** బైకా నాగిరెడ్డి ఇల్లు లిమిట్ 21.78 అ॥; **పడమర:** యల్.రఘురామిరెడ్డి స్థలము లిమిట్ 71.94 అ॥; **ఉత్తరం:** బజారు లిమిట్ 21.78 అ॥.
గమనిక:- పైన పేర్కొనబడిన 8 & 9 షెడ్యూలు స్థలములు ఒకటే స్థలముగా మొత్తము 349.05 చ॥గ॥ల స్థలము మరియు అందులో 2315 చ॥అ॥ ప్లింత్ ఏరియా కలిగిన గ్రౌండ్ ఫ్లోర్, 1146 చ॥అ॥ ఫస్ట్ ఫ్లోర్ మరియు 194 చ॥మీ॥ సెకండ్ ఫ్లోర్ కలిగిన ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్, ఫస్ట్ & సెకండ్ ఫ్లోర్ భవనము.

షెడ్యూలు ఆస్తి నెం.10

(చిలకలూరిపేట యస్ఆర్ఓ నందు రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.2344/1993 ద్వారా లంకా ఆదినారాయణ పేరునగల ఆస్తి). నరసరావుపేట ఆర్.డి., చిలకలూరిపేట సబ్-జిల్లా, చిలకలూరిపేట మునిసిపల్ బ్లాక్ నెం.9, పురుషోత్తపట్నం గ్రామము, సమీప డోర్ నెం. 9-473/1, డి.నెం. 10 నందు య॥ 13.92 సెంట్లలో 262 చ॥గ॥ లేదా 220.08 చ॥మీ॥ స్థలము మరియు అందలి ఇంటికి సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** మిగిలి స్థలము లిమిట్ 109 లింకులు; **దక్షిణం:** కె.పుల్లారెడ్డికి చెందిన స్థలము లిమిట్ 49½ లింకులు; **పడమర:** బజారు లిమిట్ 109 లింకులు; **ఉత్తరం:** జాయింట్ బజారు లిమిట్ 49½ లింకులు.

షెడ్యూలు ఆస్తి నెం.11

(చిలకలూరిపేట యస్ఆర్ఓ నందు రిజిష్టర్డ్ బహుమతి దస్తావేజు నెం.313/2004 ద్వారా లంకా ఆదినారాయణ రెడ్డి, తండ్రి: లక్ష్మారెడ్డి పేరునగల ఆస్తి). గుంటూరు జిల్లా, నరసరావుపేట ఆర్.డి., చిలకలూరిపేట సబ్-జిల్లా, చిలకలూరిపేట మునిసిపాలిటీ, పురుషోత్తపట్నం, బ్లాక్ నెం.9, డి.నెం. 10, డోర్ నెం.9-475, సి.ఆర్.కాలనీ, 2వ లైనులో 87.04 చ॥గ॥ (74.11 చ॥మీ॥) విస్తీర్ణముగల స్థలము మరియు అందులోని ఆర్‌సిసి రూఫ్ ఇంటి ఆస్తికి సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** యల్.రఘురామిరెడ్డికి చెందిన స్థలము లిమిట్ 71.94 అ॥; **దక్షిణం:** బైకా అంజిరెడ్డి మొ॥ స్థలము లిమిట్ 10.89 అ॥; **పడమర:** యల్.ఆదినారాయణరెడ్డి స్థలము లిమిట్ 71.94 అ॥; **ఉత్తరం:** బజారు లిమిట్ 10.89 అ॥.
గమనిక:- పైన పేర్కొనబడిన 10 & 11 షెడ్యూలు స్థలములు ఒకటే స్థలముగా మొత్తము 349.05 చ॥గ॥ల స్థలము మరియు అందులో 2315 చ॥అ॥ ప్లింత్ ఏరియా కలిగిన గ్రౌండ్ ఫ్లోర్, 1146 చ॥అ॥ ఫస్ట్ ఫ్లోర్ మరియు 194 చ॥మీ॥ సెకండ్ ఫ్లోర్ కలిగిన ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్, ఫస్ట్ & సెకండ్ ఫ్లోర్ భవనము.

షెడ్యూలు ఆస్తి నెం.12

షెడ్యూలు-ఎ: (చిలకలూరిపేట యస్ఆర్ఓ నందు రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.2346/1993 & 311/2004 ద్వారా సంకటి సుబ్బారెడ్డి పేరునగల ఆస్తి). గుంటూరు జిల్లా, నరసరావుపేట ఆర్.డి., చిలకలూరిపేట సబ్-జిల్లా, చిలకలూరిపేట మునిసిపాలిటీ, పురుషోత్తపట్నం, బ్లాక్ నెం.9, డి.నెం. 10, డోర్ నెం.9-475, సి.ఆర్.కాలనీ, 2వ లైనులో 87.91 చ॥గ॥ విస్తీర్ణముగల స్థలము మరియు అందులోని ఇంటికి సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** ఎగ్జిక్యూటెంట్ యొక్క మిగిలిన స్థలము 71.94 అ॥; **దక్షిణం:** బైకా నాగిరెడ్డి మొ॥ స్థలము లిమిట్ 49½ అ॥; **పడమర:** క్లయిమెంట్ స్థలము లిమిట్ 71.94 అ॥; **ఉత్తరం:** బజారు లిమిట్ 21.78 అ॥.
షెడ్యూలు-బి: గుంటూరు జిల్లా, నరసరావుపేట ఆర్.డి., చిలకలూరిపేట సబ్-జిల్లా, చిలకలూరిపేట మునిసిపాలిటీ, పురుషోత్తపట్నం, బ్లాక్ నెం.9, డి.నెం.10, డోర్ నెం.9-475, సి.ఆర్.కాలనీ, 2వ లైనులో 261.14 చ॥గ॥ విస్తీర్ణముగల స్థలము మరియు అందులోని ఆర్‌సిసి రూఫ్ ఇంటి ఆస్తికి సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** పిన్నిటి శ్రీనాథరావు యొక్క ఆస్తి మరియు ఈ ఆస్తికి మధ్యలోని ఉమ్మడి గోడ లిమిట్ 71.94 అ॥; **దక్షిణం:** బైకా నాగిరెడ్డి మొ॥ స్థలము లిమిట్ 32.67 అ॥; **పడమర:** క్లయిమెంట్ స్థలము లిమిట్ 71.94 అ॥; **ఉత్తరం:** బజారు లిమిట్ 32.67 అ॥.
గమనిక:- పైన పేర్కొనబడిన 12 & 13 షెడ్యూలు స్థలములు ఒకటే స్థలముగా మొత్తము 348.18 చ॥గ॥ల స్థలము మరియు అందులో 175.14 చ॥మీ॥ ప్లింత్ ఏరియా కలిగిన గ్రౌండ్ ఫ్లోర్, 114.93 చ॥మీ॥ ఫస్ట్ ఫ్లోర్ మరియు 170.44 చ॥మీ॥ సెకండ్ ఫ్లోర్ కలిగిన ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్, ఫస్ట్ & సెకండ్ ఫ్లోర్ భవనము.

షెడ్యూలు ఆస్తి నెం.13

(చిలకలూరిపేట యస్ఆర్ఓ నందు రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.1369/2014 ద్వారా సంకటి దినేష్‌రెడ్డి పేరునగల ఆస్తి). నరసరావుపేట ఆర్.డి., చిలకలూరిపేట సబ్-జిల్లా, చిలకలూరిపేట మునిసిపల్ బ్లాక్ నెం.10, పురుషోత్తపట్నం గ్రామము, డి.నెం. 15/1 & 15/2, సమీప డోర్ నెం.10-365 నందు 968 చ॥గ॥ లేదా 809.24 చ॥మీ॥ విస్తీర్ణముగల ప్లాట్ నెం.7 ఖాళీస్థలమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** వేముల కోటేశ్వరరావుకు చెందిన ప్లాట్ నెం.6 స్థలము లిమిట్ 93 అ॥; **దక్షిణం:** 33 అ॥ వెడల్పుగల రోడ్డు లిమిట్ 99 అ॥; **పడమర:** వేముల కోటేశ్వరరావుకు చెందిన ప్లాట్ నెం.8 స్థలము లిమిట్ 90 అ॥; **ఉత్తరం:** తియ్యగూర వెంకటేశ్వరరెడ్డికి చెందిన స్థలము లిమిట్ 99.09 అ॥.

షెడ్యూలు ఆస్తి నెం.14

(చిలకలూరిపేట యస్ఆర్ఓ నందు రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.2914/2014 ద్వారా సంకటి అమర్‌నాథ్‌రెడ్డి పేరునగల ఆస్తి). నరసరావుపేట ఆర్.డి., చిలకలూరిపేట సబ్-జిల్లా, చిలకలూరిపేట మునిసిపల్ బ్లాక్ నెం.10, పురుషోత్తపట్నం గ్రామము, డి.నెం. 15/1 & 15/2, సమీప డోర్ నెం.10-365 నందు 968 చ॥గ॥ లేదా 809.24 చ॥మీ॥ విస్తీర్ణముగల ప్లాట్ నెం.9 ఖాళీస్థలమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** వేముల కోటేశ్వరరావుకు చెందిన ప్లాట్ నెం.8 స్థలము లిమిట్ 87.00 అ॥; **దక్షిణం:** 33 అ॥ వెడల్పుగల రోడ్డు లిమిట్ 106.00 అ॥; **పడమర:** వేముల కోటేశ్వరరావుకు చెందిన ప్లాట్ నెం.10 స్థలము మరియు చుండి తిరుపతయ్యకు చెందిన ప్లాట్ నెం.11 స్థలము లిమిట్ 84.00 అ॥; **ఉత్తరం:** తియ్యగూర వెంకటేశ్వరరెడ్డికి చెందిన స్థలము లిమిట్ 107.00 అ॥.

హైపోథికేటెడ్ ఆస్తులు

సెక్యూరిటీ యొక్క స్వభావం	వివరణ	ఛార్జ్ యొక్క స్వభావం	విలువ
ప్రాథమికం	**మెస్సర్స్ కల్పతరువు స్పిన్నింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన** తనఖావుంచిన కాటన్ లింట్ యొక్క స్టాక్, WIP, కాటన్ యార్న్ యొక్క FG, స్టోర్స్ మరియు స్పేర్స్ మరియు బుక్ డెట్స్ మొ, రవాణాలోని గూడ్స్. **ఫ్యాక్టరీ యొక్క చిరునామా:** యస్.నెం. 210-211A, యన్‌హెచ్-5, తిమ్మాపురం, ఎడ్లపాడు మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522233.	**మా బ్యాంక్‌కి ప్రత్యేక ఛార్జీ**	రూ.61.08 కోట్లు (తేది.15-04-2024 నాటి స్టాక్ స్టేట్‌మెంట్ ప్రకారం విలువ)
ప్లాంట్ మరియు మెషినరీ	**మెస్సర్స్ కల్పతరువు స్పిన్నింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన** తనఖావుంచిన ప్లాంట్ మరియు మెషినరీ, స్పేర్స్ మరియు ఇతర ఆస్తులు (ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంట్ కలుపుకొని), ఎక్విర్డ్ (ఇప్పటికేవున్న & భవిష్యత్తులో). **ఫ్యాక్టరీ యొక్క చిరునామా:** యస్.నెం. 210-211A, యన్‌హెచ్-5, తిమ్మాపురం, ఎడ్లపాడు మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522233.	**మా బ్యాంక్‌కి ప్రత్యేక ఛార్జీ**	రూ.47.89 కోట్లు (తేది.31-03-2023 నాటి WDV ప్రకారం విలువ)

తేది: **04.11.2024,** ప్రదేశం: గుంటూరు — సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

ఎరువుల నిర్వహణలో వైఫల్యం

కేంద్రప్రభుత్వ తీరుపై ఎఐకెఎస్ ఆగ్రహం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఎరువుల కొరత సమస్య పరిష్కారంలో బిజెపి ప్రభుత్వ వైఫల్యాన్ని ఆలిండియా కిసాన్ సభ (ఎఐకెఎస్) ఖండించింది. బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఎరువుల కొరత, సంక్షోభాన్ని ఆపాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం ఎఐకెఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అశోక్ ధావలే, విజూ కృష్ణన్ ప్రకటన విడుదల చేశారు. రబీ పంటల విత్తనం గరిష్ట స్థాయికి చేరుకున్నప్పుడు దేశంలోని అనేక ప్రాంతాల్లో తగినంత డి-అమ్మోనియం ఫాస్ఫేట్ (డిఎపి), ఇతర ఎరువులు అందుబాటులో లేకపోవడంపై ఎఐకెఎస్ తన తీవ్ర నిరసనను కేంద్రప్రభుత్వానికి తెలిపిందని పేర్కొన్నారు. డిఎపి పంపిణీ శాంతిభద్రతల సమస్యగా మారి హర్యానాలోని చాలాచోట్ల పోలీస్ స్టేషన్ల నుంచి విక్రయిస్తున్నారంటే ఎరువుల కొరత సంక్షోభం ఏమేరకు ఉందో అర్థం చేసుకోవచ్చునని తెలిపారు. మహిళలు, పిల్లలతో సహా రైతులు పెద్దయెత్తున క్యూలో గంటల తరబడి నిలబడుతున్నారని, వారిలో చాలా మంది ఖాళీ చేతులతో తిరిగి రావాల్సి వస్తోందని పేర్కొన్నారు. రబీ సీజన్‌కు ప్రణాళిక చేయడంలో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, 2023లో ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు 34.5 లక్షల టన్నులు దిగుమతి కాగా, ఈ ఏడాది అదే కాలంలో 19.7 లక్షల టన్నులు మాత్రమే దిగుమతి అయ్యాయని తెలిపారు. దేశీయంగా ఉత్పత్తి కూడా పడిపోయిందని, 2024 అక్టోబర్ ఒకటిన సిఫార్సు చేసిన 27-30 లక్షల టన్నులకు గాను కేవలం 15-16 లక్షల టన్నులు స్టాక్‌లో ఉన్నాయని, ఇది అక్టోబర్ మధ్య నుండి డిసెంబర్ మధ్యకాలంలో సుమారు 60 లక్షల టన్నుల డిమాండ్ అంచనా వేశారని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన డిఎపి ఎంఆర్‌పి కంటే దాదాపు రూ.300-రూ.400 అదనంగా చెల్లించవలసి ఉంటుందని, అంటే 50 కిలోల బ్యాగ్‌కు రూ.1,350 అవుతోందని పేర్కొన్నారు.

పంటల సేకరణలో ప్రభుత్వ వైఫల్యంతో రైతులకు కష్టాలు

ముఖ్యంగా హర్యానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్, ఇతర రాష్ట్రాల్లో వరి, పెసలు ఇతర పంటల సేకరణలో కేంద్ర ప్రభుత్వం దుర్వినియోగం చేయడాన్ని ఎఐకెఎస్ ఖండిస్తుందని పేర్కొన్నారు. వరిని నిదానంగా ఎత్తివేయడం, ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా సేకరణ ప్రక్రియ నిర్వహణ లోపం వల్ల రైతులు కనీస మద్దతు ధరల (ఎంఎస్‌పి) కంటే కూడా చాలా తక్కువ ధరలకు విక్రయించాల్సి వస్తోందని తెలిపారు. పెసలు క్వింటా రూ.8,682 ఎంఎస్‌పి వద్ద కొనుగోలు చేయడం లేదని, రైతులు దానిని క్వింటాల్‌కు రూ.2 వేల నష్టానికి విక్రయించాల్సి వస్తోందని పేర్కొన్నారు. డిఎపి, ఇతర ఎరువులు తగినంతగా సరఫరా చేయాలని, ఖరీఫ్ పంటలను సి2ప్లస్50 శాతం ఎంఎస్‌పికి కొనుగోలు చేయాలని ఎఐకెఎస్ డిమాండ్ చేసింది. రైతులందరికీ అందించే బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలని కోరింది.

ట్రంప్‌ను అభినందించిన పుతిన్

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన ట్రంప్‌ను గురువారం రష్యా అధక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అభినందించారు. రష్యాతో సంబంధాలు పునరుద్ధరించుకోవాలని, ఉక్రెయిన్ సంక్షోభానికి స్వస్తి పలకాలని భావిస్తున్నామంటూ ఎన్నికల ప్రచారం సందర్భంగా తాను చేసిన వాగ్దానాలపై ట్రంప్ దృష్టి సారించాల్సి ఉందని అన్నారు. ట్రంప్‌తో చర్చలకు సిద్ధమేనని అన్నారు.

రఫ్ఫాండించిన రౌఫ్

ఆస్ట్రేలియాపై 9వికెట్ల తేడాతో పాకిస్తాన్ ఘన విజయం

అడిలైడ్: ఆస్ట్రేలియాతో జరిగిన రెండో వన్డేలో పాకిస్తాన్ పేసర్ హరీస్ రౌఫ్ అద్భుత బౌలింగ్‌తో మెరిసాడు. ఆసీస్ ఆటగాళ్ల ఐదుగురిని ఔట్ చేసి పాకిస్తాన్ గెలుపులో కీలకపాత్ర పోషించాడు. దీంతో తొలుత బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియా జట్టు 35ఓవర్లలో 163పరుగులకే ఆలౌట్ కాగా.. ఆ లక్ష్యాన్ని పాకిస్తాన్ 26.3ఓవర్లలో వికెట్ నష్టపోయి ఛేదించింది. రౌఫ్ 8 ఓవర్లలో 29 పరుగులు ఇచ్చి కీలకమైన 5 వికెట్లను తీసుకున్నాడు. తొలి వన్డేలో 3 వికెట్లు తీసుకున్న రౌఫ్... తన పేస్ బౌలింగ్‌తో ఆస్ట్రేలియా మిడిల్ ఆర్డర్ బ్యాటర్లను దెబ్బతీశాడు. టాస్ గెలిచిన పాకిస్థాన్ కెప్టెన్ రిజ్వాన్ తొలుత ఆస్ట్రేలియాను బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. అయితే ఓపెనర్ బౌలర్ షహీన్ షా అఫ్రిది.. ఆరంభం నుంచే దూకుడు ప్రదర్శించాడు. తొలుత ఇద్దరు ఓపెనర్లను అఫ్రిది తన ఖాతాలో వేసుకున్నాడు. ఆ తర్వాత రవూఫ్ తన పేస్ అటాక్‌తో అయిదు వికెట్లు తీసుకున్నాడు. ఆసీస్ జట్టులో స్టీవ్ స్మిత్ అత్యధికంగా 35పరుగులు చేశాడు. రౌఫ్‌కి తోడు షాహీన్ అఫ్రిదికి మూడు, నసీమ్ షా, హొస్సైన్‌లకు ఒక్కో వికెట్ దక్కాయి. అనంతరం పాకిస్తాన్ ఓపెనర్లు ఆయుబ్(82), అబ్దుల్లా(64) అర్ధసెంచరీలతో రాణించి తొలి వికెట్‌కు 137పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఆ తర్వాత బాబర్(15) మరో వికెట్ పడకుండా మ్యాచ్‌ను ముగించాడు. దీంతో మూడు వన్డేల సిరీస్‌లో ఇరుజట్లు 1-1తో సమంగా ఉండగా.. మూడో, చివరి వన్డే పెర్త్ వేదికగా ఆదివారం జరగనుంది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ రౌఫ్‌కు దక్కింది.

రిజ్వాన్ వరల్డ్ రికార్డు

పాకిస్థాన్ వికెట్ కీపర్ మహ్మద్ రిజ్వాన్ ప్రపంచ రికార్డును సమం చేశాడు. ఈ మ్యాచ్‌లో అతను 6 క్యాచ్‌లను పట్టాడు. అయితే 7వ క్యాచ్‌ను అతను చేజార్చాడు. నసీమ్ షా బౌలింగ్‌లో ఆడం జంపా ఇచ్చిన క్యాచ్‌ను అతను 34వ ఓవర్‌లో వదిలేశాడు. గతంలో ఈ రికార్డును 8 మంది కీపర్లు అందుకున్నారు. పాక్‌కు చెందిన సర్ఫరాజ్ అహ్మద్ కూడా గతంలో ఓసారి ఆరు క్యాచ్‌లు పట్టాడు. ఇక ఆసీస్ దిగ్గజ కీపర్ ఆడం గిల్‌క్రిస్ట్ వన్డేల్లో అత్యధికంగా నాలుగు సార్లు ఆరేసి క్యాచ్‌లు అందుకున్న కీపర్‌గా రికార్డు ఉంది.

సంజు సెంచరీ

తొలి టి20లో దక్షిణాఫ్రికాపై 61పరుగుల తేడాతో భారత్ గెలుపు

దర్బన్: దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టి20లో టీమిండియా ఘన విజయం సాధించింది. యువ క్రికెటర్లతో దక్షిణాఫ్రికా పర్యటనకు వెళ్లిన భారతజట్టును వికెట్ కీపర్ సంజు శాంసన్ శతకంతో ఆదుకున్నాడు. దీంతో టాస్ ఓడి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 202పరుగుల భారీ స్కోర్‌ను నమోదు చేసింది. ఛేదనలో దక్షిణాఫ్రికా జట్టు 17.5ఓవర్లలో 141 పరుగులకు కుప్పకూలింది. టీమిండియాకు ఓపెనర్లు సంజు-అభిషేక్ శర్మ జోడీకి శుభారంభం అందించలేకపోయారు. అభిషేక్ వ్యక్తిగత స్కోర్ 7పరుగుల వద్ద కోర్జ్టే బౌలింగ్‌లో ఔటయ్యాడు. ఆ తర్వాత సంజు అంతర్జాతీయ టీ20ల్లో వరుసగా రెండో శతకం బాది చరిత్ర సృష్టించాడు. కేవలం 47 బంతుల్లో 7 ఫోర్లు, 9 సిక్సర్లతో శతకం బాదేశాడు. ఇది సంజు కెరీర్‌లో రెండో సెంచరీ కాగా.. వరుసగా రెండో శతకం. దాంతో, భారత జట్టు నుంచి ఈ ఘనత సాధించిన తొలి ఆటగాడిగా అతడు రికార్డు సొంతం చేసుకున్నాడు. ఉప్పల్ స్టేడియంలో బంగ్లాదేశ్ బౌలర్లను వణికిస్తూ మెరుపు సెంచరీ బాదిన సంజూ శాంసన్ ఇప్పుడు దక్షిణాఫ్రికా గడ్డపై కూడా తన బ్యాట్ పవర్ చూపించాడు. పీటర్ బౌలింగ్‌లో వరుసగా రెండు సిక్సర్లు బాది 27 బంతుల్లోనే అర్ధసెంచరీ బాదిన సంజు.. ఆ తర్వాత కేవలం 20 బంతుల్లోనే మరో యాభై కొట్టేశాడు. ఈ ఫీట్‌ను సాధించిన నాలుగో క్రికెటర్‌గా సంజూ నిలిచాడు. అతడి కంటే ముందు గుస్తవ్ మెకెకియాన్, రీలే రస్సో(దక్షిణాఫ్రికా), ఫిల్ సాల్ట్(ఇంగ్లండ్)లు మాత్రమే వరుసగా రెండు టీ20ల్లో మూడంకెల స్కోర్ చేశారు. ఆ తర్వాత తిలక్ వర్మ(33), సూర్యకుమార్(21)లు రాణించడంతో భారత్ 20 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 202 పరుగులు చేసింది. దక్షిణాఫ్రికా బౌలర్లలో కోర్జ్టేకు మూడు, జాన్సెన్, మహరాజ్, పేటెర్, క్రూజెర్‌కు ఒక్కో వికెట్ దక్కాయి.

ఛేదనలో దక్షిణాఫ్రికాకు శుభారంభం దక్కలేదు. కెప్టెన్ మార్క్రమ్(8) త్వరగా ఔటయ్యాడు. ఆ తర్వాత రికెల్టన్(21), క్లాసెన్(25), కోర్జ్టే(23) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించారు. టీమిండియా స్పిన్నర్లు బిష్ణోయ్, చక్రవర్తి మూడేసి వికెట్లతో రాణించడంతో దక్షిణాఫ్రికా 17.5ఓవర్లలో 141పరుగులకే కుప్పకూలింది. దీంతో మూడు టి20ల సిరీస్‌లో టీమిండియా 1-0 ఆధిక్యతలో ఉండగా.. రెండో టి20 ఆదివారం జరగనుంది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ సంజు శాంసన్‌కు లభించింది.

స్కోర్‌బోర్డు...

ఇండియా ఇన్నింగ్స్: సంజు శాంసన్ (సి)స్టబ్స్ (బి)పేటెర్ 107, అభిషేక్ శర్మ (సి)మార్క్రమ్ (బి)కోర్జ్టే 7, సూర్యకుమార్ (సి)సిమిలెనె (బి)క్రూజెర్ 21, తిలక్ వర్మ (సి)జాన్సెన్ (బి)మహరాజ్ 33, హార్దిక్ పాండ్యా (సి)జాన్సెన్ (బి)కోర్జ్టే 2, రింకు సింగ్ (సి)క్లాసెన్ (బి) కోర్జ్టే 11, అక్షర్ పటేల్ (సి)స్టబ్స్ (బి)జాన్సెన్ 7, ఆర్ష్‌దీప్ (నాటౌట్) 5, బిష్ణోయ్ (రనౌట్)క్లాసెన్/జాన్సెన్ 1, అదనం 8. (20 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి) 202 పరుగులు.

వికెట్ల పతనం: 1/24, 2/90, 3/167, 4/175, 5/181, 6/194, 7/199, 8/202

బౌలింగ్: జాన్సెన్ 4-0-24-1, మార్క్రమ్ 1-0-10-0, మహరాజ్ 4-0-34-1, కోర్జ్టే 4-0-37-3, పేటెర్ 3-0-35-1, క్రూజెర్ 2-0-35-1, సిమెలనే 2-0-27-0.

దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్: మార్క్రమ్ (సి)సంజు (బి)ఆర్ష్‌దీప్ 8, రికెల్టన్ (సి)తిలక్ వర్మ (బి)వరుణ్ చక్రవర్తి 21, స్టబ్స్ (సి)సూర్యకుమార్ (బి)ఆవేశ్ ఖాన్ 11, క్లాసెన్ (సి)అక్షర్ (బి)వరణ్ చక్రవర్తి 25, డేవిడ్ మిల్లర్ (సి)ఆవేశ్ ఖాన్ (బి)వరుణ్ చక్రవర్తి 18, క్రూజెర్ (సి)హార్దిక్ పాండ్యా (బి)బిష్ణోయ్ 1, జాన్సెన్ (సి)హార్దిక్ పాండ్యా (బి)బిష్ణోయ్ 12, సిమెలెనె (ఎల్‌బి)బిష్ణోయ్ 6, కోర్జ్టే (రనౌట్) సూర్యకుమార్ 23, మహరాజ్ (బి)ఆవేశ్ ఖాన్ 5, పేటెర్ (నాటౌట్) 5, అదనం 6. (17.5ఓవర్లలో ఆలౌట్) 141పరుగులు.

వికెట్ల పతనం: 1/8, 2/32, 3/44, 4/86, 5/87, 6/87, 7/93, 8/114, 9/135, 10/141

బౌలింగ్: ఆర్ష్‌దీప్ 3-0-25-1, ఆవేశ్ ఖాన్ 2.5-0-28-2, హార్దిక్ పాండ్యా 3-0-27-0, వరుణ్ చక్రవర్తి 4-0-25-3, బిష్ణోయ్ 4-0-28-3, అక్షర్ 1-0-8-0

పట్నా, ఢిల్లీ గెలుపు

ప్రొ కబడ్డీ సీజన్-11

హైదరాబాద్: ప్రొ కబడ్డీ సీజన్-11లో భాగంగా శుక్రవారం జరిగిన మ్యాచుల్లో పట్నా పైరెట్స్, దబాంగ్ ఢిల్లీ గెలిచాయి. తొలి మ్యాచ్‌లో పట్నా పైరెట్స్ 43-41పాయింట్ల తేడాతో జైపూర్ పింక్ ప్యాంథర్స్‌ను చిత్తుచేయగా.. రెండో మ్యాచ్‌లో దబాంగ్ ఢిల్లీ 39-26పాయింట్లతో తమిళ్ తలైవాస్‌ను ఓడించింది. పట్నా జట్టులో అయాన్(14), దేవాంక్(11) రైడ్‌లో రాణించగా.. ట్యాకిల్స్‌లో దీపక్, నవ్‌దీప్ మెరిసారు. ఇక జైపూర్ జట్టులో అర్జున్(20) ఒంటరి పోరాటం చేశారు. ట్యాకిల్స్‌లో అంకుశ్, రేజా మాత్రమే రాణించారు. ఇక పట్నా జట్టు రైడ్‌ల ద్వారా 27పాయింట్లు సాధించగా.. జైపూర్ 26పాయింట్లు చేజిక్కించుకుంది. ట్యాకిల్స్‌లో పట్నా 12, జైపూర్ 9పాయింట్లు మాత్రమే సాధించింది. పట్నా 2సార్లు, జైపూర్ 4సార్లు ప్రత్యర్థి జట్లను ఆలౌట్ చేశాయి. ఇక తమిళ్ తలైవాస్‌పై దబాంగ్ ఢిల్లీ తొలి అర్ధభాగం ముగిసేసరికి 23-13పాయింట్ల ఆధిక్యతలో నిలిచింది. ఆ తర్వాత ఆ ఆధిక్యతను చివరి వరకు కొనసాగించి విజయం సాధించింది.

ప్రొ కబడ్డీలో నేడు...

తెలుగు టైటాన్స్ × పుణేరి పల్టన్స్(రాత్రి 8.00గం॥లకు)

బెంగళూరు బుల్స్ × బెంగాల్ వారియర్స్(రాత్రి 9.00గం॥లకు)

కుప్పకూలిన ఇండియా-ఎ టాపార్డర్

మళ్లీ నిరాశపరిచిన కేఎల్ రాహుల్

మెల్‌బోర్న్: ఆస్ట్రేలియా-ఏతో జరుగుతున్న అనధికారక టెస్ట్‌లో ఇండియా-ఎ బ్యాటర్లు రెండో ఇన్నింగ్స్‌లోనూ నిరాశపరిచారు. ఆసీస్ బౌలర్ల ముందు నిలువలేక రెండో ఇన్నింగ్స్‌లో 60 పరుగులకే ఇండియా-ఎ 5 వికెట్లు కోల్పోయింది. మరోసారి కేఎల్ రాహుల్ విఫలం అయ్యాడు. తొలి ఇన్నింగ్స్‌లో కేవలం నాలుగు పరుగులు చేసిన అతను.. రెండో ఇన్నింగ్స్‌లో 10 పరుగులకే ఔట్ అయ్యాడు. మరో ఓపెనర్ ఈశ్వరన్ కూడా నిరాశపరిచాడు. అతను 17పరుగులు చేశాడు. రాహుల్, ఈశ్వరన్‌లు ఇద్దరూ .. ఆస్ట్రేలియాతో జరిగే టెస్టు సిరీస్‌కు ఇండియా సీనియర్ జట్టుకు ఎంపికైన విషయం తెలిసిందే. స్పిన్నర్ రొచిసియోలి బౌలింగ్‌లో కేఎల్ రాహుల్ నిష్క్రమించిన తీరు ఆశ్చర్యకరంగా ఉంది. రొచిసియోలి వేసిన తొలి బంతి రాహుల్ ప్యాడ్స్ మీదకు వచ్చింది. అయితే లెగ్ సైడ్ వెళ్తున్నట్లుగా భావించిన రాహుల్ ఆ బంతిని ఆడలేదు. ప్యాడ్స్‌కు తగిలిన ఆ బాల్.. ఆ తర్వాత కాళ్ల మధ్య నుంచి వెళ్లి ఆఫ్ వికెట్‌ను పడేసింది. దీంతో అనూహ్య రీతిలో రాహుల్ ఔటయ్యాడు. ఓవర్‌నైట్ స్కోర్ 5వికెట్ల నష్టానికి 111 పరుగులతో శుక్రవారం రెండోరోజు ఆటను కొనసాగించిన ఆస్ట్రేలియా-ఏ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 223 పరుగులకు ఆలౌటైంది. భారత బౌలర్లలో ప్రసిద్ధి కృష్ణకు నాలుగు, ముకేశ్ కుమార్‌కు మూడు, ఖలీల్ అహ్మద్‌కు రెండు వికెట్లు దక్కాయి. దీంతో ఆసీస్ జట్టుకు తొలి ఇన్నింగ్స్‌లో 62పరుగుల ఆధిక్యతలో లభించింది.

మహారాజశ్రీ విజయవాడ నాల్గవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెంబరు 1044/ 2023

బిట్వీన్:
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, విజయవాడ,
రిప్రజెంటెడ్ బై జిపిఏ హోల్డర్, విజయవాడ ....వాది
మరియు
రాఘవేంద్ర గుప్త తండ్రి మునగాల సాంబశివ రావు, నివాసం: డోర్ నెం.29-12-24/2, మహేశ్వరి రెసిడెన్సీ, మెయిన్ రోడ్ దగ్గర, సూర్యారావుపేట్, విజయవాడ-520012, ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్. ....ప్రతివాది

పై నెంబరు దావా నందు పైన తెలిసిన ప్రతివాదికి దావా సమన్లు అందజేయు నిమిత్తం తేది.12.12.2024న తేదీకి వాయిదావేసినారు. కావున పైన తెలిసిన ప్రతివాది వాయిదా రోజు ఉదయం గం.10.60 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, అడ్వకేట్ ద్వారా గాని హాజరు అయి వారికిగల ఆక్షేపణలు తెలునుకొన వలయును. లేని యెడల వారి పరోక్షమందు సదరు పై దావా తీర్మానము కాబడునది ఇందు మూలముగా తెలియచేయటమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 12.12.2024

ఇట్లు
కునుకు రాజశేఖర్,
వాది తరుపు అడ్వకేట్,
గాంధీ నగర్, విజయవాడ-520003

మూడు ప్రాజెక్టుల్లో ప్రభాస్



హీరో ప్రభాస్ మరో మూడు కొత్త సినిమాల్లో నటించబోతున్నారు. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వచ్చిన బాక్సాఫీస్ చిత్రం 'కల్కి' భారీ వసూళ్లను రాబట్టింది. గతేడాది డిసెంబర్‌లో 'సలార్' మూవీ కూడా హిట్‌గానే నిలిచింది. ప్రశాంత్‌నీల్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా ఏకంగా రూ.700 కోట్లను రాబట్టింది. హోంబల్ ఫిల్మ్స్ సంస్థ ప్రభాస్‌తో 'సలార్ 2'ను త్వరలోనే పట్టాలెక్కించనుంది. మరో రెండు ప్రాజెక్టులు చేయనున్నట్లుగా కూడా ప్రకటించింది. 2026, 2027, 2028లో మూడు చిత్రాలు విడుదల చేస్తామని ప్రకటించింది. ఒక్కో సినిమాకు రూ.150 కోట్ల వరకూ రెమ్యూనరేషన్ ఇచ్చేలా ప్రభాస్‌తో డీల్ కుదిరినట్లుగా తెలుస్తోంది. మారుతి దర్శకత్వంలో ఇప్పుడు 'రాజా సాబ్' తెరకెక్కుతోంది. వచ్చే ఏడాది వేసవిలో ఈ సినిమా థియేటర్లలో సందడి చేయనుంది. ఈ చిత్రంలో తొలిసారి పోలీసు పాత్రలో ప్రభాస్ కన్పించబోతున్నారు. ఆ తర్వాతే 'సలార్ 2' సెట్స్‌పైకి వెళ్లే అవకాశం ఉంది.

ఆఫీస్ బోయ్‌గా కూడా చేయను..



మోహన్ లాల్ మరోసారి 'అమ్మ' అధ్యక్షుడిగా ప్రమాణం చేయనున్నారని గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. వీటిపై తాజాగా ఆయన స్పందించారు. అధ్యక్షుడిగా ప్రమాణం చేస్తున్నానని వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు. 'అమ్మ అధ్యక్షుడిగా నేను మరోసారి ప్రమాణం చేస్తున్నానని వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదు. 'అమ్మ' ఆఫీస్ బాయ్‌గా చేయడం కూడా నాకు ఏమాత్రం ఇష్టం లేదు. హేమ కమిటీ రిపోర్ట్‌లో వెలుగులోకి వచ్చిన విషయాలతో నేను తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాను. మేం మూకుమ్మడిగా పదవులకు రాజీనామా చేయడానికి గల కారణాన్ని చెప్పమని అందరూ అడుగుతున్నారు. సమాధానం చెప్పాల్సిన బాధ్యత చిత్ర పరిశ్రమదే. హేమ కమిటీ రిపోర్ట్ ఎన్నో సమస్యలను బయటపెట్టింది. ఎన్నో విషయాలు బహిర్గతమైన తర్వాత ప్రతి ఒక్కరూ అమ్మనే ప్రశ్నించారు' అని మోహన్ లాల్ అన్నారు. ప్రస్తుతం అమ్మకు తాత్కాలిక పాలకమండలి ఉంది. త్వరలో అమ్మ కొత్త ఆఫీస్ బేరర్లను ఎన్నుకుంటామని మాజీ ఉపాధ్యక్షుడు జయన్ చేర్యాల, సురేష్ గోపి సూచనప్రాయంగా తెలిపారు. వచ్చే ఏడాది జూన్‌లో అమ్మ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది.

ఈ ప్రయాణంలో ఆస్కార్ ఓ భాగం

'**ఆ**ల్ వి ఇమాజిన్ యాజ్ లైట్' ఆస్కార్‌కు ఎంపిక కాకపోవడంపై దర్శకురాలు పాయల్ కపాడియా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. సినీ ప్రయాణంలో ఆస్కార్ ఓ భాగమేనన్నారు. ఇక భారత్ నుంచి 'లాపతా లేడీస్' ఆస్కార్‌కి ఎంపిక కావడంపై ఆనందంగా ఉన్నట్లు చెప్పారు. 'ఆల్ వి ఇమాజిన్ యాజ్ లైట్' విషయంలో నేను నిరాశ చెందడం లేదు. ఈ చిత్రం నేను ఊహించిన దానికంటే మంచి గుర్తింపు సొంతం చేసుకుంది. దీన్ని తెరకెక్కించడానికి నాకు చాలా సమయం పట్టింది. చిత్రీకరణ సమయంలో ఆర్థికంగా కూడా ఇబ్బందులు ఎదుర్కొన్నా. అందుకే దీన్ని తెరకెక్కించడానికి ఐదు సంవత్సరాలు పట్టింది. ఇది నాకు డ్రీమ్ ప్రాజెక్ట్. ఈ చిత్రం కేన్స్‌లో బహుమతి గెలుచుకోవడమే నాకు బోనస్‌తో సమానం. ఇంతకు మించి ఏమీ ఆలోచించడం లేదు. భారత్ నుంచి ఏదో ఒక చిత్రం ఎంపిక కావడం ముఖ్యం. ఆస్కార్‌కు 'లాపతా లేడీస్' సరైన ఎంపిక. నేను ఆ చిత్రానికి అభిమానిని. దానికి ఆస్కార్ రావాలని కోరుకుంటున్నా. ఆస్కార్ ప్రయాణంలో మార్కెటింగ్ కూడా చాలా ముఖ్యం. నేను ఈ విషయంలో కూడా సిద్ధంగా లేను' అని ఆమె చెప్పారు.

హార్డ్‌వర్క్‌ను నమ్ముకోండి : దిల్‌రాజు

"**సి**నిమా రంగంలో ఎవరూ ఎవరినీ సపోర్ట్ చేయరు. ఇటీవల కిరణ్ అబ్బవరం మాట్లాడిన వీడియో చూశా. ఇదంతా మీ కష్టం వల్లే సాధ్యమైంది. అంతేకానీ ఇక్కడ ఎవరి కోసమూ మీరు వెయిట్ చేయొద్దు. నీ దగ్గర టాలెంట్ ఉంది. ట్రోల్స్ గురించి మరోసారి ఎమోషనల్ కావొద్దు. హీరో రాకేష్ వర్రే కూడా చిన్న హీరోలకు సెలబ్రిటీ స్టార్స్ సపోర్టు చేయటం లేదంటూ మాట్లాడారు. మీ టాలెంట్, హార్డ్ వర్క్‌ను నమ్ముకోండి తప్ప... ఇక్కడ ఎవరిని ఎవరూ సపోర్ట్ చేయరు' అని నిర్మాత దిల్‌రాజు అన్నారు. హైదరాబాద్‌లో జరిగిన 'క' మూవీ సక్సెస్ మీట్‌లో ముఖ్య అతిథిగా హాజరైన దిల్‌రాజు పై విధంగా మాట్లాడారు. కిరణ్ అబ్బవరం హీరోగా నటించిన ఈ చిత్రంలో తన్వీరామ్, నయన్ సారిక హీరోయిన్లుగా నటించగా, సుజిత్, సందీప్ దర్శకత్వం వహించారు. తొలిరోజే హిట్ టాక్ రావడంతో బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధించింది. కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ 'క' చిత్రాన్ని ఆదరిస్తున్న ప్రేక్షకులకు అభినందనలు తెలిపారు.

టీవీ నటుడు నితిన్ చౌహాన్ ఆత్మహత్య

బాలీవుడ్ బుల్లితెర నటుడు నితిన్ చౌహాన్ (35) గురువారం ముంబైలోని తన అపార్ట్‌మెంట్‌లో ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విషయాన్ని అతని సహనటులు సుదీప్ సాహిర్, సయంతని ఘోష్, విభూతి ఠాకూర్ ధ్రువీకరించారు. నితిన్ చౌహాన్ ఉత్తరప్రదేశ్లోని అలీగఢ్ నివాసి.

సినిమాలపై ఉన్న ఇష్టంతో కొన్నేళ్లుగా ఆయన ముంబైలో ఉంటున్నాడు. నితిన్ మృతికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ముంబై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. రియాల్టీ షో 'దాదాగిరి 2' విజేతగా నిలిచిన అనంతరం నితిన్ చౌహాన్ పేరు బాలీవుడ్‌లో మార్మోగిపోయింది. 'స్ప్లిట్స్‌విల్లా 5', 'జిందగీ డాట్ కామ్', 'క్రైమ్ పెట్రోల్', 'ఫ్రెండ్స్' వంటి రియాలిటీ షోలతో నితిన్ ప్రజాదరణ పొందారు. 2022లో సాబ్ టీవీ దినపత్రిక 'తేరా యార్ హూన్ మైన్'లో నితిన్ చివరిసారిగా స్క్రీన్‌పై కనిపించారు.

यूनियन बैंक ऑफ़ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
గవర్నర్‌పేట బ్రాంచి-01451, డి.నెం. 27-18-85, హోటల్ రాజ్ టవర్స్ దగ్గర, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్డు, విజయవాడ-520002.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
(Rule 8(1) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం. 54) **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,** గవర్నర్‌పేట బ్రాంచి, డి.నెం. 27-18-85, హోటల్ రాజ్ టవర్స్ దగ్గర, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్డు, విజయవాడ-520002, యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12) కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత : మిస్ పెరికల క్రిస్టినా, తండ్రి : శ్రీ క్రిస్టోఫర్ గారు** చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 26,16,269.56/- (అక్షరాలా ఇరవై ఆరు లక్షల పదహారు వేల రెండు వందల అరవై తొమ్మిది రూపాయల యాభై ఆరు పైసలు మాత్రమే)** + ది. 13-08-2024 నుండి ఇప్పటి వరకు వడ్డీ, ఇతర ఖర్చులు కలుపుకొని నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసిందిగా **తేది. 19-08-2024న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూల్ 8 ప్రకారయు **తేది. 06-11-2024** న దిగున పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గవర్నర్‌పేట ఇఎబి బ్రాంచి వారికి చెల్లించవలసిన బకాయి **రూ. 26,16,269.56/- (అక్షరాలా ఇరవై ఆరు లక్షల పదహారు వేల రెండు వందల అరవై తొమ్మిది రూపాయల యాభై ఆరు పైసలు మాత్రమే)** + ది. 13-08-2024 నుండి ఇప్పటి వరకు వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జీకి లోబడి వుండునని ఇందు మూలమూగా ప్రత్యేకించి ఋణగ్రహీత / హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

ఆస్తి : పెరికల క్రిస్టోఫర్ గారి పేరిట కృష్ణా జిల్లా, విజయవాడ, ఎస్‌ఆర్‌ఓ గుణదల, నాగార్జున నగర్, ఆయూష్ హస్పిటల్ దగ్గర, పంటకాలువ రోడ్డు, యమ్ డబ్యూ నెం. 32, అసిస్ట్ నెం. 625507, ఆర్ ఎస్ నెం. 326/2ఎ, డి.నెం. 48-13-1ఎ వద్ద మొత్తం 119 చ॥గ॥లు విస్తీర్ణంలోని ఎసి . రూఫ్డ్ షెడ్‌కి చెందిన స్థలము. **ఆస్తికి హద్దులు : తూర్పు** : పంటకాలువ రోడ్డు 37.0 అ॥, **దక్షిణం** : ఏలేశ్వరపు సూర్య కుమారి గారి ఆస్తి, **పడమర** : జంధ్యాల నాగలక్ష్మమ్మ మరియు ఇతరులకు చెందిన ఆస్తి, **ఉత్తరం** : జొన్నవిత్తుల కుటుంబ సుబ్బారావు గారి ఆస్తి.

తేది : 06-11-2024
స్థలం : విజయవాడ
అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ़ इंडिया Union Bank of India A Government of India Undertaking
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్థు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎ.పి.-520001, Email: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
RULE 6 (2)/8 (6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002

ఋణగ్రహీత : శ్రీ మట్టా చైతన్య, తండ్రి : టిబెట్, డి.నెం.36-9-27, మట్టావారి వీధి, నెహ్రూ నగర్, లబ్బిపేట, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్-520010.

విషయం : బ్యాంక్ వారికి శ్రీ మట్టా చైతన్య ఋణపడిన బకాయి వసూలు చేసుకొను నిమిత్తమై సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద ఆస్తి విక్రయము గురించి.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), 4వ అంతస్థు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001 వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 **సెక్షన్ 13(2)** క్రింద **ది.07-04-2022** న **డిమాండ్ నోటీసు** ద్వారా మిమ్ములను మాకు చెల్లించవలసిన బకాయి మొత్తము నిర్దేశించిన గడువులోపు చెల్లించమని కోరినను, బకాయి మొత్తం నిర్దేశించిన గడువులోపు చెల్లించుటలో మీరు విఫలమైనారు. ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.15-10-2022** న సదరు చట్టంలోని సెక్షన్ 13(4) లోని 6 / 8వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారములతో అధీకృత అధికారి స్వాధీనం చేసుకోవడమైనది.

ఆస్తిని స్వాధీనం చేసుకున్న తరువాత కూడా మీరు బ్యాంకుకు చెల్లించవలసిన మొత్తమును చెల్లించలేదు. అందువలన ఈ నోటీసు అందిన తేది నుండి 30 రోజుల తరువాత ఆన్‌లైన్ మోడ్ ద్వారా పబ్లిక్ ఇ-వేలం నిర్వహించడం ద్వారా దిగువ పేర్కొన ఆస్తిని విక్రయించడం అనివార్యమైనది. ఆస్తి యొక్క రిజర్వుధర మరియు ఇ-వేలం తేదీ మరియు సమయం ఇ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ యొక్క వివరములు విడిగా జారీచేయబడుతుంది.

కాబట్టి, మీరు బ్యాంకుకి చెల్లించాల్సిన మొత్తాన్నా విక్రయ నోటీసును ప్రచురించే తేదీకి ముందు తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు బ్యాంక్ వెచ్చించిన ఖర్చులతో కలిపి చెల్లించినట్లయితే, ఆస్తి అమ్మకంపై తదుపరి చర్య తీసుకోబడదు మరియు మీరు చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం తనఖాఆస్తులను విడిపించుకొను హక్కు కలదు.

షెడ్యూల్ ఆస్తి

(ది.19-08-2021 నాటి రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.4577/2021 ప్రకారం) ఆంధ్రప్రదేశ్-521185, యన్‌టిఆర్ జిల్లా, నందిగామ మండలం, నందిగామ టౌన్, ఆదర్శ నగర్, రైతుపేట, గోవర్ధన గార్డెన్స్, ఆర్.యస్.నెం.624/2ఎ, 624/2బి, 624/2డి, 624/2యఫ్ & 625/1బి లోని ప్లాట్ నెం.8, సమీప డిజిటల్ డి.నెం.203 మరియు డి.నెం.3-18 నందు శ్రీ మట్టా చైతన్య, తండ్రి : టిబెట్‌కు చెందిన 165 చ॥గ॥ల విస్తీర్ణముగల రెసిడెన్షియల్ స్థలము అందులో నిర్మించిన సెమి ఫినిష్డ్ బిల్డింగ్‌కు సంబంధించిన యావదాస్తి. **దస్తావేజు ప్రకారం హద్దులు : తూర్పు** : ప్లాట్ నెం.9, **పడమర** : 40 అ॥ల వెడల్పుగల రోడ్డు; **ఉత్తరం** : పొట్లూరి లక్ష్మణరావు మరియు ఇతరుల యొక్క ఆస్తి, **దక్షిణం** : ప్లాట్ నెం.7. **స్థలము నకు హద్దులు : తూర్పు** : ప్లాట్ నెం.9, **పడమర** : 40 అ॥ల వెడల్పు గల బిటి రోడ్డు; **ఉత్తరం** : జయంతి భగవాన్ యొక్క ఆస్తి, **దక్షిణం** : ప్లాట్ నెం.7.

స్థలం : విజయవాడ
తేది :07-11-2024
సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

यूनियन बैंक ऑफ़ इंडिया Union Bank of India A Government of India Undertaking
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్థు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎ.పి.-520001, Email: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
RULE 6 (2)/8 (6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002

ఋణగ్రహీత : 1) మెస్సర్స్ శ్రీ వరలక్ష్మి కాటన్ ట్రేడర్స్, డి.నెం.2-12-102, స్థంబాలగరువు, రాజ్యలక్ష్మి నగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006, 1(ఎ) శ్రీ ఉప్పు సత్యనారాయణ (యజమాని), కేరాఫ్ : మెస్సర్స్ శ్రీ సాయి ఎంటర్ ప్రైజెస్ (టియమ్‌సి), డి.నెం.8-229, ఏటుకూరు బైపాస్, యన్‌హెచ్-5, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522017, సహ ఋణగ్రహీత/ హామీదారు : 2(ఎ) శ్రీ శవరం వెంకట సత్యనారాయణ ప్రసాద్, తండ్రి : మస్తాన్‌రావు, డి.నెం.7-18-39, 7/4, శ్రీనగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002, 2(బి) శ్రీ ఉప్పు మహేష్, తండ్రి : శంకరరావు, ఫ్లాట్ నెం.14, రామమూర్తి అపార్ట్‌మెంట్స్, 7వ లైను, బృందావన్‌గార్డెన్స్, గుంటూరు.

విషయం : బ్యాంక్ వారికి శ్రీ వరలక్ష్మి కాటన్ ట్రేడర్స్ ఋణపడిన బకాయి వసూలు చేసుకొను నిమిత్తమై సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద ఆస్తి విక్రయము గురించి.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), 4వ అంతస్థు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001 వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 **సెక్షన్ 13(2)** క్రింద **ది.01-06-2019** న **డిమాండ్ నోటీసు** ద్వారా మిమ్ములను మాకు చెల్లించవలసిన బకాయి మొత్తము నిర్దేశించిన గడువులోపు చెల్లించమని కోరినను, బకాయి మొత్తం నిర్దేశించిన గడువులోపు చెల్లించుటలో మీరు విఫలమైనారు. ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.17-09-2019** న సదరు చట్టంలోని సెక్షన్ 13(4) లోని 6 / 8వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారములతో అధీకృత అధికారి స్వాధీనం చేసుకోవడమైనది.

ఆస్తిని స్వాధీనం చేసుకున్న తరువాత కూడా మీరు బ్యాంకుకు చెల్లించవలసిన మొత్తమును చెల్లించలేదు. అందువలన ఈ నోటీసు అందిన తేది నుండి 30 రోజుల తరువాత ఆన్‌లైన్ మోడ్ ద్వారా పబ్లిక్ ఇ-వేలం నిర్వహించడం ద్వారా దిగువ పేర్కొన ఆస్తిని విక్రయించడం అనివార్యమైనది. ఆస్తి యొక్క రిజర్వుధర మరియు ఇ-వేలం తేదీ మరియు సమయం ఇ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ యొక్క వివరములు విడిగా జారీచేయబడుతుంది.

కాబట్టి, మీరు బ్యాంకుకి చెల్లించాల్సిన మొత్తాన్నా విక్రయ నోటీసును ప్రచురించే తేదీకి ముందు తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు బ్యాంక్ వెచ్చించిన ఖర్చులతో కలిపి చెల్లించినట్లయితే, ఆస్తి అమ్మకంపై తదుపరి చర్య తీసుకోబడదు మరియు మీరు చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం తనఖాఆస్తులను విడిపించుకొను హక్కు కలదు.

షెడ్యూల్ ఆస్తి

(ది.05-07-2006 నాటి రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ నెం.9281/2006 (ప్రకారం) గుంటూరు, గోరంట్ల, ట్రిబుల్ ఎక్స్ సోప్ కంపెనీ ఎంప్లాయీస్ క్వార్టర్స్ దగ్గర, గోరంట్ల లోని డి.నెం.381, ప్రక్కన డి.నెం.131-1-466 నందు **శ్రీ శవరం వెంకట సత్యనారాయణ ప్రసాద్, తండ్రి : మస్తాన్‌రావుకు చెందిన ప్లాట్ నెం.1 లోని 1263 చ॥గ॥ల విస్తీర్ణముగల ఇండస్ట్రియల్ భూమి మరియు అందులోని బిల్డింగ్‌కు** సంబంధించిన యావదాస్తి. **దస్తావేజు మరియు గ్రౌండ్ నకు హద్దులు : తూర్పు** : రావెల మత్తయ్య యొక్క ఆస్తి, **పడమర** : తాడి పెద్ద ఆదయ్య మరియు ఇతరుల యొక్క ఆస్తి; **ఉత్తరం** : ప్లాట్ నెం.2, ప్లాట్ నెం.12 మరియు 12 అ॥ల వెడల్పుగల రోడ్డు, **దక్షిణం** : యు. వెంకట సుబ్బారావు యొక్క ఆస్తి.

స్థలం : విజయవాడ
తేది : 07-11-2024
సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

यूनियन बैंक ऑफ़ इंडिया Union Bank of India A Government of India Undertaking
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్థు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎ.పి.-520001, Email: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
RULE 6 (2)/8 (6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002

ఋణగ్రహీత: 1(ఎ) మెస్సర్స్ సురేష్ కాటన్ ట్రేడర్స్, కేరాఫ్ మెస్సర్స్ శ్రీ అఖిల్ కాటన్ ట్రేడర్స్, ప్లాట్ నెం.బి-3, అమరావతి రోడ్డు, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గుంటూరు, ఎ.పి., **1(బి) శ్రీ బండ్ల సురేష్ బాబు తండ్రి: బండ్ల నరసింహారావు (యజమాని),** డి.నెం.130-5-177, రెవిన్యూ వార్డు నెం.57, హెచ్.పి పెట్రోల్ బంక్ ప్రక్కన,5వ లైను, అన్నపూర్ణనగర్, గోరంట్ల, గుంటూరు, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్, ఎ.పి.-522034, **సహ-ఋణగ్రహీత/హామీదారు: 2(ఎ) శ్రీ బండ్ల నరసింహారావు, తండ్రి : కృష్ణమూర్తి(హామీదారు),** డి.నెం.130-5-177, రెవిన్యూ వార్డు నెం.57, హెచ్.పి పెట్రోల్ బంక్ ప్రక్కన,5వ లైను, అన్నపూర్ణనగర్, గోరంట్ల, గుంటూరు, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్, ఎ.పి.-522034.

విషయం : బ్యాంక్ వారికి మెస్సర్స్ సురేష్ కాటన్ ట్రేడర్స్ ఋణపడిన బకాయి వసూలు చేసుకొను నిమిత్తమై సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద ఆస్తి విక్రయము గురించి.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), 4వ అంతస్థు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001 వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 **సెక్షన్ 13(2)** క్రింద **ది.01-09-2022** న **డిమాండ్ నోటీసు** ద్వారా మిమ్ములను మాకు చెల్లించవలసిన బకాయి మొత్తము నిర్దేశించిన గడువులోపు చెల్లించమని కోరినను, బకాయి మొత్తం నిర్దేశించిన గడువులోపు చెల్లించుటలో మీరు విఫలమైనారు. ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.19-11-2022** న సదరు చట్టంలోని సెక్షన్ 13(4) లోని 6 / 8వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారములతో అధీకృత అధికారి స్వాధీనం చేసుకోవడమైనది.

ఆస్తిని స్వాధీనం చేసుకున్న తరువాత కూడా మీరు బ్యాంకుకు చెల్లించవలసిన మొత్తమును చెల్లించలేదు. అందువలన ఈ నోటీసు అందిన తేది నుండి 30 రోజుల తరువాత ఆన్‌లైన్ మోడ్ ద్వారా పబ్లిక్ ఇ-వేలం నిర్వహించడం ద్వారా దిగువ పేర్కొన ఆస్తిని విక్రయించడం అనివార్యమైనది. ఆస్తి యొక్క రిజర్వుధర మరియు ఇ-వేలం తేదీ మరియు సమయం ఇ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ యొక్క వివరములు విడిగా జారీచేయబడుతుంది.

కాబట్టి, మీరు బ్యాంకుకి చెల్లించాల్సిన మొత్తాన్నా విక్రయ నోటీసును ప్రచురించే తేదీకి ముందు తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు బ్యాంక్ వెచ్చించిన ఖర్చులతో కలిపి చెల్లించినట్లయితే, ఆస్తి అమ్మకంపై తదుపరి చర్య తీసుకోబడదు మరియు మీరు చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం తనఖాఆస్తులను విడిపించుకొను హక్కు కలదు.

షెడ్యూల్ ఆస్తి

తనఖావుంచబడిన స్థిరాస్తి వివరములు: (ది.15-07-2014 నాటి రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ దస్తావేజు నెం.5805/2014 (ప్రకారం) గుంటూరు జిల్లా, కొరిటిపాడు సబ్ జిల్లా, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధిలోని, గోరంట్ల గ్రామ పంచాయితీ, గోరంట్ల గ్రామ ఆర్.ఎస్ నెం.31, గుంటూరు తహశీల్దారు వారి ఆర్.సి నెం.1080/2016, ది.05-11-2016 ఎండార్స్‌మెంట్ ప్రకారం భూమి ఎఫ్.ఎం.బితో కొలవబడినది మరియు ఈ ఆస్తి ఎ.పి., గుంటూరు జిల్లా, గుంటూరు, సరస్వతీ విద్యాలయం రోడ్డు, రాజ్ కమల్ అపార్ట్‌మెంట్ ఎదురు, సమీప డి.నెం.6-202/3, గోరంట్ల గ్రామ ఆర్.సి నెం.31-సి నందు గల 879.66 చ॥గ॥ల ఖాళీ స్థలం **శ్రీ బండ్ల సురేష్ బాబు** పేరుతో కలదు. **దీనికి హద్దులు: తూర్పు** : సరస్వతి విద్యాలయం యొక్క ప్రహరీ; **పడమర** : 33అ॥ల వెడల్పు గల రోడ్డు; **ఉత్తరం** : శ్రీ బండ్ల వెంకటేష్‌కు చెందిన ఆస్తి, **దక్షిణం** : శ్రీ బండ్ల గోపికి చెందిన ఆస్తి.

స్థలం : విజయవాడ
తేది : 07-11-2024
సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

మీకోసం

మిక్సీలో ఇడ్లీ, అట్లు పిండి రుబ్బేటప్పుడు బాగా చల్లగా ఉన్న నీళ్లను పోస్తూ ఉంటే పిండి ఒదుగు అవుతుంది.

జీవన సౌరభం

గుర్తింపు లేదని బాధపడకు.. ఆ గుర్తింపునకు కావాల్సిన అర్హత కోసం పాటుపడు.

ఆ నలుగురూ.. లక్షలమందికి ప్రతినిధులు...

ఇటీవల కేరళ ఐఐఎం కోజీకోడ్ 2024 ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ పోటీలు నిర్వహించారు. అక్కడ ఎన్నో సంస్థలు పోటీపడ్డాయి. పోటీదారులంతా తమ ప్రతిభని చూపారు. ఫలితాలు వెల్లడించే రోజున అక్కడే హాలులో ఓ మూల కూర్చొన్నారు ఓ నలుగురు యువతులు. ఇదంతా వారికి కొత్త. దీంతో బిక్కుబిక్కుమంటూ ఫలితాల కోసం ఎదురుచూస్తున్నారు. విజేతల వివరాలు ప్రకటిస్తారని తెలియగానే అందరిలోనూ ఒకటే ఉత్కంఠ. ఈ నలుగురికీ అయితే అది వెయ్యి రెట్లు పైమాటే. ఈలోపే మొదటి బహుమతి అంటూ పోటీలో పాల్గొన్న తమిళనాడుకు చెందిన దివ్య, లీలారాణి, సంగీత, మోహన సుందరి వంటి అనేకమంది మహిళా ఆటో డ్రైవర్లు భాగస్వామ్యమైన 'వీర పెంగల మున్నేత్ర సంఘం (విపిఎంఎస్)కి దక్కిందని ప్రకటించారు. అంతే! ఆ నలుగురి ఆనందానికి అవధులు లేవు. హాలంతా ఒక్కసారిగా వెనక్కి తిరిగి చూసింది. అక్కడ కేరింతలు కొడుతూ, ఒకరినొకరు అభినందించుకుంటూ కనిపించిన ఈ యువతుల గురించి ప్రతి ఒక్కరూ మాట్లాడుకున్నారు అనేకంటే ఆశ్చర్యపోయారని చెప్పాలి. ఎందుకంటే పోటీలో పాల్గొన్నవారిలా వారేమీ అనర్గళమైన ఇంగ్లీషు మాట్లాడలేదు. అసలు ఏం మాట్లాడారో చాలామందికి అర్థం కాలేదు. కానీ వారంతా.. వారి గుండెల్లో గూడుకట్టుకున్న భయాన్ని వ్యక్తపరిచారు. ఎన్నో ప్రతి కూలతల మధ్యే, తమ జీవన ప్రమాణాలను పెంచుకునేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. భవిష్యత్తు ప్రణాళికల గురించి వివరించారు.

పోటీకి హాజరైన మహిళా ఆటోడ్రైవర్లు ఒంటరి తల్లులు. చిన్న వయసులోనే పెళ్లి, పిల్లలు. వ్యసనాలకు బానిసైన భర్త అర్థంతరంగా మరణిస్తే కుటుంబభారమంతా నెత్తిన వేసుకున్నారు. పెద్దగా చదువుకోని వారికి పనులు ఎవరు ఇస్తారు? వారిలో చాలామందికి ఆడపిల్లలు ఉన్నారు. వారి సంరక్షణ ఎలా? పస్తులు పెట్టకుండా పిల్లలను పెంచాలన్నదే వారి ఆశ. అయితే ఏదో ఒక్క రోజు దొరికే పనితో ఆ కోరిక నెరవేరదు. ఆటో డ్రైవరుగా ఒంటరిగా జీవిస్తే, ప్రభుత్వం, ప్రైవేటు సంస్థల నుండి వచ్చే ప్రోత్సాహం అంతంతమాత్రమే. అందుకే విపిఎంఎస్‌లో భాగస్వామ్యమయ్యారు.

2024 ఏప్రిల్ నుండి విపిఎంఎస్ ప్రారంభమైంది. ప్రస్తుతం ఇందులో 400 మంది మహిళా ఆటోడ్రైవర్లు ఉన్నారు. సంఘం ఏర్పాటు గురించి మోహన సుందరి ఇలా చెబుతోంది. 'ఇది ఒక ట్రాన్స్‌పోర్టు కంపెనీలా పనిచేస్తుంది. ఇలా ఉంటేనే మా అవసరాలు, అత్యవసరాలకు రుణసదుపాయం, ప్రభుత్వం నుండి గ్రాంట్లు వస్తాయి. ఒక్కరిగా ఉండేకంటే ఇలా ఉంటేనే మాకు గుర్తింపు, గౌరవం కలుగుతున్నాయి' అని చెబుతోంది.

ఎవరిపై ఆధారపడకుండా..

పిల్లలని రోజూ స్కూలుకి ఆటోలో దింపడం, మళ్లీ సాయంత్రం స్కూలు ముగిసిన తరువాత పిల్లలను ఇంటి దగ్గర దిగబెట్టడం వీరి దినచర్యలో భాగం. దీనిపై లీలారాణి తన అనుభవాన్ని ఇలా చెబుతోంది. 'నాకు ఆడపిల్ల ఉంది. తన సంరక్షణ నాకు పెద్ద సవాల్.

అయితే ఇదంతా ఒకప్పుడు. ఇప్పుడు ఎవరిమీద ఆధారపడకుండా నా పిల్లని నేనే రక్షించుకోగలను అన్న ధీమా వచ్చింది. పిల్లని స్కూల్లో దిగబెట్టాక రైడ్స్‌కి వెళతాను. స్కూలు అయిపోయే సమయానికి తిరిగి వచ్చి ఇంటిదగ్గర దింపుతాను. ఇలా చేస్తుంటే మనసుకు చాలా హాయిగా ఉంటోంది. మాలో కొంతమంది చదువుకున్న వారు కూడా ఉన్నారు. వేరే జీవనోపాధి అవకాశాలు ఉన్నా, వారు ఈ పని నుండి బయటికి వెళ్లడం లేదు. ఇబ్బందులు పడకుండా ఇళ్లు, పిల్లలని సాకాలంటే ఈ పని ఒక్కటే మాకు నయం అనిపిస్తోంది. అందుకే దీన్నే కొనసాగిస్తున్నాం' అంటోంది.

ఏం అర్థం కాలేదు..

బహుమతి ప్రకటన రోజు తాము ఎదుర్కొన్న అనుభవాన్ని దివ్య ఇలా చెబు తోంది. 'మొదటి రోజంతా మాకు ఏం అర్థం కాలేదు. అందరూ ఇంగ్లీషులో మాట్లాడుతున్నారు. కొంతమంది ల్యాప్‌టాప్‌ల సహాయంతో చెబుతు న్నారు. కానీ అందరూ ఏదో ముఖ్యమైన విషయాలు చెబుతున్నా రని మాత్రం మాకు అర్థమైంది. ఆ తరువాత రెండు రోజులకు మాకు అవకాశం వచ్చింది. మాకు సంబంధించినంత వరకు మా ముఖ్యమైన విషయం.. మా జీవితాలు. అవే అక్కడ చెప్పాం. ఇంకా మా జీవన ప్రమాణాలు మెరుగుపరుచుకోవడానికి మేం తీసుకున్న నిర్ణయాల గురించి మాట్లాడాం. మాకు వచ్చిన తమిళ భాషలో, అక్కడక్కడా రెండు ఇంగ్లీషు ముక్కలు జోడించాం అంతే. ఆ కాస్త మాట్లాడడానికే మా కాళ్లు, చేతులు విపరీతంగా వణికాయి. ప్రదర్శన ఇచ్చి వచ్చాక కూడా భయంతో చాలాసేపు ఒళ్లంతా వేడిగా కాలిపోతూనే ఉంది' అని చెప్పిన దివ్య, మొదటి బహుమతి ద్వారా రూ. 50 వేల నగదు, తమ సంస్థ కార్యకలాపాలను ప్రోత్సహించేదుకు ఏడాదిపాటు లాంగ్ మెంటార్‌షిప్ అవకాశం దక్కిందని చెప్పారు.

ఆటోస్టాండ్ అన్నిచోట్లా అలానే ఉంది..

ఇప్పుడు చాలా ప్రాంతాల్లో ఆటోస్టాండ్లు కనిపిస్తాయి. అయితే మహిళా ఆటో డ్రైవర్లు మాత్రం అక్కడ కనిపించరు. ఈ మహిళలు కూడా ఇదే అను భవాన్ని ఎదుర్కొంటున్నారు. దీని గురించి మోహన ఇలా చెబుతు న్నారు. 'పురుషాధిక్యత ఇక్కడ కూడా ఉంది. మమ్మల్ని స్టాండులోకి రాని వ్వరు. ఆస్పత్రులు, హోటళ్లు, మాల్స్ లాంటిచోట్ల కార్లు, స్కూటర్లు పెట్టేందుకు అనుమతి ఇస్తారు కానీ, ఆటోలకు అనుమతి ఉండదు. ఆటో ఆపినందుకు మాకు చాలాసార్లు అవమానం జరిగింది. ఈ పరిస్థితి పోవాలంటే మేం మరిన్ని విజయాలు సాధించాలి' అంటూ ఉద్వేగంగా చెబుతోంది.

'చెన్నైలో మహిళా ఆటోడ్రైవర్లా? అన్నారు..

విపిఎంఎస్‌కి ఐటి ఉద్యోగి విజయ్ జ్ఞానప్రసాద్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. విద్య ఆధారంగా సాధికారత కల్పించేందుకు సంస్థ ప్రోత్సహిస్తుందని ఆయన చెబుతున్నారు. 'ఈ సమయంలోనే మహిళా ఆటోడ్రైవర్ల సమస్యలను వెలుగులోకి తేవాలనుకున్నాం. ఒంటరిగా కంటే ఐక్యంగా పనిచేస్తే ఎక్కువ లాభాలు ఉంటాయని వారికి చెప్పాం. ఇదొక వ్యాపారంలా ఎలా చేసుకోవచ్చో వారికి వివరించాం. మా ప్రతిపాదన నచ్చి వందలమంది మహిళా డ్రైవర్లు మాతో భాగస్వామ్యమయ్యారు. అయితే చెన్నైలో చాలా తక్కువ మందికే ఈ గ్రూపు గురించి తెలుసు. ఎవరైనా వారిని గుర్తిస్తే మొదట వచ్చే మాట 'హో చెన్నైలో మహిళా ఆటోడ్రైవర్లా?' అని ప్రశ్నిస్తున్నారు. ఈ ధోరణినే మేము మార్చాలనుకుంటున్నాం. ఎక్కువమందికి ఈ మహిళలు కనిపించాలి. వీరి జీవితాలు, ఆకాంక్షలు వెలుగులోకి రావాలి. అదే మా ప్రయత్నం' అంటున్నారు.

రైతు కష్టం వృథా పోదు

ఓ రోజు సీతాపతి మాస్టారి ఇంటికి సాయంత్రం పూట ఒక వ్యక్తి వచ్చాడు. ఆ సమయంలో మాస్టారు కొంతమంది విద్యార్థు లకు ప్రయివేటు చెబుతున్నారు. ఆ వ్యక్తి సైకిల్ దిగి 'పంతులు గారూ, నా పేరు రామయ్య. ఇక్కడకు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న పల్లెలో కూరగాయలు పండిస్తూ, ప్రతి ఆదివారం మీ ఊరి సంతలో అమ్ముతుంటాను. ఈ సంవత్సరం టమాటా పంట అత్యధికంగా పండడం వల్ల నేను తెచ్చిన టమాటాల్లో ఇవి మిగిలిపోయాయి. వీటిని మీరు ఎవరికైనా పంచి పెట్టండి' అని చెప్పి మంచినీళ్లు తాగి వెళ్లిపోయాడు.

మాస్టారు భార్య అనసూయ అతనిచ్చిన టమాటాలను విద్యార్థులకు ఇచ్చారు. పాడైపోతున్న పళ్ళను పెరట్లో గోడవార పోశారు. వారం రోజుల్లో వాటి నుంచి బోలెడు మొక్కలు మొలిచాయి. అవి కొంచెం ఎదిగాక ఇంటి ముందు ఉన్న ఖాళీస్థలంలో ఒకవైపుగా పాతించి, విద్యార్థులతో వంతుల వారీగా వాటికి నీళ్లు పోయించారు. సారవంతమైన భూమి కావడంవల్ల టమాటాలు విపరీతంగా కాసాయి! వాటినన్నింటినీ కోసి ఒక బస్తానిండా నింపి, ఆ ఆదివారం ఉదయమే సంతలో రామయ్య కొట్టు వెతుక్కుంటూ వెళ్లి టమాటా బస్తాను అందజేశారు సీతాపతి మాస్టారు. ఆ వారం టమాటాలకు విపరీతమైన డిమాండ్ ఉండడంతో పూర్తిగా అమ్ముడుపోయాయి. రామయ్య ఆ సాయంత్రం ఆ డబ్బును మాస్టారింటికి వచ్చి ఇవ్వబోయాడు. 'ఆ డబ్బు నీదే రామయ్య. కష్టపడి పంట పండించి ప్రజలకు అన్నం పెట్టే రైతులు మీరు. ఆనాడు ఆ టమాటాలను పారబోయకుండా పదిమందికి పంచమని నాకు అందజేసిన ఫలితమే ఈరోజు నీకు పెట్టుబడిగా మారింది. ఆ డబ్బుతో మరిన్ని మంచి కూరగాయలు పండించుకో' అన్న మాస్టారికి నమస్కరించి రామయ్య సంతోషంగా వెళ్లిపోయాడు.

- కొత్తపల్లి ఉదయబాబు,
94418 60161.



తేడాలు గుర్తించండి

పిల్లలూ, ఈ చిత్రంలో ఆరు తేడాలు ఉన్నాయి. అవి ఏంటో గుర్తించండి.

నేను గీసిన బొమ్మ

ఎ.భవ్యశ్రీ,
8వ తరగతి,
సీతంపేట,
శ్రీకాకుళం జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి.
ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

ఆంధ్రా లక్ష్యం 321 పరుగులు

ప్రజాశక్తి- విజయనగరం టౌన్

ఆంధ్రా, ఉత్తరాఖండ్ జట్ల మధ్య జరుగుఉన్న రంజీ ట్రోఫీ గ్రూప్-డి మ్యాచ్ రసవత్తరంగా జరుగుతోంది. ఆంధ్రా జట్టుకు ముందు ఉత్తరాఖండ్ జట్టు 321 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. ఛేదనలో ఆంధ్రా జట్టు మూడోరోజు ఆట ముగిసే సమయానికి 8పరుగులకే వికెట్ కోల్పోయి కష్టాల్లో పడింది. ఇప్పటికే పిచ్ బౌలర్లకు సహకరిస్తున్న నేపథ్యంలో ఆట మరో రోజు మిగిలి ఉండగా చేతిలో 9 వికెట్లు ఉన్న ఆంధ్రా ఉత్తరాఖండ్ జట్టు బౌలర్లను ఎదురొడ్డి నిలుచి ఓటమిని తప్పించుకోవడం అంత సులభం కాదు. విజయనగరం సమీపం చింతలవలసలోని డాక్టర్ పివిజి రాజు ఎసిఎ స్పోర్ట్స్ కాంప్లెక్స్ క్రికెట్ మైదానంలో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆతిధ్యం ఇస్తున్న ఆంధ్రా-ఉత్తరాఖండ్ రంజీ క్రికెట్ మ్యాచ్ మూడు రోజులుగా రసవత్తరంగా సాగుతోంది. తొలి ఇన్నింగ్స్‌లో 338 పరుగులు చేసిన ఉత్తరాఖండ్ జట్టు ఆంధ్రా జట్టును తొలి ఇన్నింగ్స్‌లో 146 స్వల్ప స్కోరుకే పరిమితం చేసి 192 భారీ ఆధిక్యాన్ని సాధించింది. తొలి ఇ స్సింగ్స్ ఆదిక్యం భారీగా ఉండటంతో జట్టు కెప్టెన్ 128/9 పరుగుల వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్ చేసి ఆంధ్రా ముందు 321 పరుగుల లక్ష్యాన్ని ఉంచారు. ఆంధ్రా ఫాస్ట్ బౌలర్లు సిఫెన్, కె.వి.శశికాంత్ మూడేసి వికెట్లు సాధించగా, అలిత్మాహన్ రెండు, పివిఎస్ఎన్ రాజు ఒక వికెట్ సాధించాడు.

బొప్పన్న-ఎబ్డెన్ జంటకు 6వ ర్యాంక్

ఎటిపి ఫైనల్స్

టూరిన్(ఇటలీ): టాప్-8 సింగిల్స్, డబుల్స్ ప్లేయర్ల మధ్య జరిగే ఎటిపి టూర్ ఫైనల్స్‌లో రోహన్ బొప్పన్న-మాథ్యూ ఎబ్డెన్ జంటకు 6వ సీడ్ దక్కింది. భారత్‌కు చెందిన రోహన్ బొప్పన్న, ఆస్ట్రేలియాకు చెందిన మాథ్యూ ఎబ్డెన్ ఈ ఏడాది జరిగిన గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్‌లలో అద్భుత ప్రదర్శనతో అదరగొట్టారు. దీంతో ఈ జంటకు తొలిసారి ఎటిపి ఫైనల్స్‌లో ఆడే అవకాశం దక్కింది. ఈ జంట ఉన్న గ్రూప్‌లోనే బాబ్ బ్రయాన్ సోదరులు, ఇటలీకి చెందిన 4వ సీడ్ బొలెల్లి, వవస్సోరీ కూడా ఉన్నారు. మొత్తం 8మంది సీడెడ్లను రెండు గ్రూపులుగా విభజించనున్నారు. నవంబర్ 11 నుంచి ఎటిపి ఫైనల్స్ టోర్నమెంట్ ప్రారంభం కానుంది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68